: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

1-9-2026
మంగళవారం
సంపుటి: 32
సంచిక: 213
పేజీలు: 16
వెల: 6.50

సోమవారం వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ప్రారంభించిన సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల, దుర్గేష్, ఆనం తదితరులు

మూడు దశాబ్దాల కల సాకారం

నల్లమల కొండలను చీల్చుకొని కృష్ణమ్మ పరుగులు

మొదటి దశలో లక్షా 19వేల ఎకరాలకు సాగునీరు

2028 నాటికి వెలిగొండ రెండవ దశ పనులు పూర్తి

కరవుసీమకు జలహారతితో సిఎం చంద్రబాబు వెలిగొండకు ప్రారంభోత్సవం

అభివృద్ధి కొండ 'వెలిగొండ'

మార్కాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త ప్రతినిధి: మూడు దశాబ్దాల సంకల్పం నెరవేరింది.. కరువు నేలపై కృష్ణమ్మను పారించాలన్న ఆకాంక్ష నెరవేరడం నా అదృష్టంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా గంటవానిపల్లె వద్ద కృష్ణమ్మకు హారతి ఇచ్చి ప్రజల హర్షధ్వానాల మధ్య వెలిగొండ ప్రాజెక్టు జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైందన్నారు కరువు కాటకాలతో పాటు ఫ్లోరైడ్ సమస్యతో సతమతమవుతున్న పశ్చిమ ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని, సరిగ్గా 30 యేళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు.ఆ రోజు చేసిన సంకల్పం. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారిందన్నారు. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకువెళ్లాం. కరవునేలకు కృష్ణమ్మను తీసుకొచ్చామన్నారు. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ మార్కాపురం చెన్నకేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోందని ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జలసిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగిందని, వెలిగొండ బంగారు కొండగా మారి ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, >>2

సోమవారం మార్కాపురంజిల్లా గంటవానిపాలెంవద్ద కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

2028లో కృష్ణా పుష్కరాలు నల్లమల సాగర్‌లో జరుపుతాం - సిఎం చంద్రబాబు

మార్కాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త ప్రతినిధి: 1996 మార్చి 5వ తేదీన వెలిగొండ ప్రాజెక్టుకు పునాది వేసిన నేను తిరిగి మూడు దశాబ్దాల తర్వాత ప్రారంభోత్సవం చేయడం అదృష్టంగా భావిస్తున్నాని సిఎం చంద్రబాబుఅన్నారు. వెలిగొండప్రాజెక్టు బంగారు కొండగా ప్రజల జీవితాలను మార్చేస్తుందన్నారు. 30 యేళ్ల కల సాకారం కావడానికి ఎన్నోసవాళ్లను సమస్యలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. డ్యాములు పూర్తి చేయడంతో పాటు సొరంగ మార్గాల పనులను పూర్తి చేసి 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. నల్లమల కొండలను చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగులు తీస్తుంటే ఆనందంగా ఉందన్నారు. తొలి దశలో 1.19లక్షల ఎకరాలకు సాగునీరు.4 లక్షల మందికి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. 2028లో రెండోదశ పూర్తి నాలుగు జిల్లాల్లోని నాలుగులక్షల 37,ఎకరాలకు సాగు నీరు 23లక్షల మందికి తాగునీరు అందిస్తామన్నారు. 2028లో జరిగే కృష్ణాపుష్కరాలుకూడా మార్కాపురం జిల్లాలో నల్లమలసాగర్‌రిజర్వాయర్‌లో ఆనందోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.

కరవుసీమ భవిష్యత్తు మార్చే చారిత్రక ఘట్టం - మంత్రి అచ్చెన్నాయుడు 3లో

రైతులకు అండగా వెలిగొండ ప్రాజెక్టు - డి.సిఎం పవన్ కల్యాణ్ 3లో

లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సజీవ దహనం 6లో

నేపాల్ విషాదం: 900 దాటిన వరద మృతులు

ఇంకా ఆచూకీ దొరకని 4,200 మంది

కాఠ్మాండు, ఆగస్టు 31: నేపాల్ జల ప్రళయంలో మృతుల సంఖ్య 900 దాటింది. నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఆర్‌ఆర్‌ఎంఎ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు 903 మృతదేహాలను వెలికితీశారు. నదీ తీరాల్లో కొట్టుకొచ్చిన మృతదేహాలతో విపత్తు తీవ్రత స్పష్టమవుతోంది. ఈ విపత్తులో అత్యధికంగా దక్షిణ చిత్వాన్ జిల్లాలో 272 మృతదేహాలు లభ్యమయ్యాయి. పెద్ద సంఖ్యలో లభిస్తున్న మృతదేహాలను నిర్వహించడం అధికారు లకు పెను సవాలుగా మారింది. వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు, కాళీ గండకి, త్రిశూలి నదుల సంగమ స్థలమైన దేవఘాట్‌లో చాలా మృతదేహాలను సామూహికంగా ఖననం చేశారు. భవిష్యత్తులో గుర్తింపు ప్రక్రియ కోసం, ఖననం చేయడానికి >>2

సోమవారం కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో ఎస్‌సిఒ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ

ఇక చాలు, ముగించండి

● యుద్ధం మానవాళిని వెనక్కి నెడుతోంది ● ముగింపు పలకాల్సిన సమయమొచ్చింది ● రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ ● షాంఘై సహకార సదస్సు వేదికగా భేటీ ● భారత్ శాంతివైపు ఉంటుందని స్పష్టీకరణ

మరోమారు ఒకే కారులో మోడీ-పుతిన్ ప్రయాణం

బిష్కెక్ (కిర్గిజ్‌స్థాన్), ఆగస్టు 31: కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న వార్షిక 'షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సు' వేదికగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలు, ఉక్రెయిన్‌లోని సంఘర్షణపై చర్చలుజరిపారు."అంతులేని యుద్ధం నుండి యుద్ధ ముగింపు దిశగా పయనించాలని" రష్యా నాయకుడిని కోరారు. వార్షిక బ్రిక్స్ సదస్సు కోసం రష్యా అధ్యక్షుడు భారతదేశానికి రానున్న కొద్ది రోజుల ముందు ఈ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసందర్భంగా ఇరువురు నేతలు తొలుత ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం భారత్ రష్యా సంబంధాలు, ఉక్రెయిన్ సంక్షోభం సహా పలు అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ నేపథ్యంలోనే పుతిన్‌తో భేటీలో ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి భారత్ వైఖరిని వివరించారు మోడీ. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి శాంతి వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. "యుద్ధంలో గడిపే ప్రతి రోజూ మానవాళిని వెనక్కి నెడుతోంది. అదే శాంతి దిశగా వేసే ప్రతి అడుగు మానవాళిలో కొత్త ఆశ, ఉత్సాహాన్ని నింపుతుంది. అంతులేని యుద్ధం నుంచి బయటపడి, యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయంవచ్చింది. మానవాళి సంక్షేమానికి ఇదెంతో అవసరం. అన్ని సమస్యలకు వీలైనంత త్వరగా శాంతియుత పరిష్కారంకనుగొనాలన్నది మానవాళి పిలుపు, ఇదే భారతదేశ సందేశ్శం అని ఆయన అన్నారు. "గాంధీ గడ్డ, బుద్ధుని గడ్డ ఒకే సందేశాన్ని పంచుకుంటున్నాయి. అదే శాంతి మార్గ్గం అని పుతిన్‌కు ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అనంతరం బ్రిక్స్ సదస్సు కోసం పుతిన్ త్వరలో జరగనున్న భారత పర్యటన గురించి కూడా ఇద్దరు నేతలు చర్చించారు. "కొన్ని రోజుల్లో భారతదేశం బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వబోతోంది. మీకు, మీ ప్రతినిధి బృందానికి స్వాగతం పలకడానికి భారతీయులందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీ పర్యటన మన ద్వైపాక్షిక సంబం ధాలను బలోపేతం చేయడంతో పాటు, బ్రిక్స్ చట్రంలో చర్చలు, సహకారాన్ని మరింత పటిష్టం చేస్తుంద్ది అని మోడీ అన్నారు. భారత్- రష్యా >>2

ఎపి లిక్కర్ కేసు

రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డికి 'సుప్రీం' నోటీసులు

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: ఎపి మద్యం రవాణా కేసులో రాజ్ కసిరెడ్డి, డి. వాసుదేవరెడ్డిల అరెస్టుల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ కేసులో సిట్ దర్యాప్తు తీరుపై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. రాజ్ కసరెడ్డి, డి. వాసుదేవరెడ్డిల అరెస్టులకు సంబంధించిన అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా ఇద్దరికీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ ప్రక్రియలో నిబంధనలను సరిగ్గా పాటించలేదన్న కారణంతో గతంలో ఎపి హైకోర్టు కీలకఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఎపి ప్రభుత్వం.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సిజెఐ ధర్మాసనం.. రాజ్ కసిరెడ్డి, డి.వాసుదేవరెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుపై ప్రభుత్వ అభ్యంతరాలను పరిశీలించిన ధర్మాసనం.. తదుపరి విచారణను వాయిదా వేసింది. తదుపరి విచారణలో ఈ కేసుకు సంబంధించిన అంశాలపై సుప్రీంకోర్టు మరింతగా పరిశీ >>2

ఢిల్లీలో మరో 'నిర్భయ' ఘోరం

కదులుతున్న బస్సులో బాలికపై గ్యాంగ్ రేప్

లిఫ్ట్ అడిగితే బస్సులోకి ఎక్కించుకుని అఘాయిత్యం

ఆలస్యంగా వెలుగుచూసిన దుర్ఘటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2012 నిర్భయ ఘటనను గుర్తు చేసేలా మరో దారుణం గ్రేటర్‌నోయిడాలో చోటు చేసుకుంది. కదులుతున్న బస్సులో 16యేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో బస్సు డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 4న జరిగిన ఈ అమానవీయ ఘటనకు సంబంధించిన వివరాలు తాజాగా వెలుగుచూశాయి. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి ప్రాంతానికి చెందిన 16యేళ్ల బాలిక, చదువు విషయంలో తల్లి మందలించడంతో ఇంట్లో చెప్పకుండా నోయిడాలోని తన బంధు >>2

మచిలీపట్నంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

బందరు అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

విద్య, ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా మచిలీపట్టణాన్ని మారుస్తాం

చంద్రబాబు చిత్తశుద్ధికి వెలిగొండ ప్రాజెక్టు ప్రత్యక్ష నిదర్శనం: మంత్రి కొల్లు

విజయవాడ,ఆగస్టు31, ప్రభాతవార్తప్రతినిధి: మచిలీపట్నం నియోజకవర్గ 30 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విజన్ డాక్యుమెంట్ సిద్ధంచేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. రెండున్నర సంవత్సరాలుగా సమస్యలన్నీ పరిష్కరించాం. ఈ రోజు 29 రాగా 21 పరిష్కరించాం. ఇప్పటి వరకు 505 గ్రీవెన్సులు రాగా 413 పరిష్కరించాం. మిగిలిన వాటినికూడా త్వరలోనే పరిష్కరిస్తాం. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీటవేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేశాం అన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం

1996లో నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన >>2

అద్వితీయ నేత రోశయ్య

ఆయన విగ్రహం 'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్'గా నిలవాలి

రోశయ్య జీవిత చరిత్ర తెలిసేలా మ్యూజియం

విశాఖలో మాజీ సిఎం కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

సోమవారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాతవార్త: రాజకీయ విలువలకు మానవ రూపం, నిజాయతీకి నిలువెత్తు ప్రతిరూపం మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కొనియాడారు. విశాఖపట్నంలోని సిరిపురం సర్కిల్‌వద్ద ఏర్పాటుచేసిన రోశయ్య కాంస్య విగ్రహాన్ని సోమవారం మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లోకేష్ మాట్లాడుతూ రోశయ్యవిగ్రహాన్ని ..'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్ మన్'.. గా పిలవాలని ప్రతిపాదించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్'గా నామకరణం చేసిన విధంగానే రోశయ్య విగ్రహం ఆయన రాజకీయ ఔన్నత్యానికి ప్రతీకగా నిలవాలని అన్నారు.క్రమశిక్షణ, నిజాయతీ, విషయ పరిజ్ఞానం, మాటల్లో మంచితనం, విమర్శల్లో పదును రోశయ్య ప్రత్యేకతలని లోకేష్ పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన >>2

విశాఖలో ఎఐజి హాస్పిటల్స్‌కు శంకుస్థాపన 2లో

1-9pg2exHMNWJQE.qxd:1-9pg2exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక మహిళలకు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి హాజరైన అసంఖ్యాక అభిమానులు

రైతు చేత బటన్ నొక్కించి నీరు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు

అన్నా హజారే ఆరోగ్యం విషమం

ముంబైలోని బాంబే ఆస్పత్రికి తరలింపు

ఐసియులో ప్రత్యేక వైద్య చికిత్స

పరిస్థితి విషమంగానే ఉందన్న వైద్యులు

ముంబై, ఆగస్టు 31: ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే ఆరోగ్యం క్షీణించింది. స్వస్థలం రాలేగావ్ సిద్ధి గ్రామానికి సమీపంలో ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో అన్నా హజారే ఆరోగ్యం విషమించ దంతో, ఆయనను హుటాహుటిన ముంబైకి తరలించి, బాంబే ఆసుపత్రిలోని ఐసియులో చేర్చారు. తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్, తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురైన సీనియర్ గాంధేయ కార్యకర్తను తదుపరి వైద్య సంరక్షణ కోసం ముంబైకి తరలించారు. ఆయన ప్రస్తుతం డాక్టర్ గౌతమ్ భన్సాలీ పర్యవేక్షణలో ఉన్నారు. తదుపరి చికిత్సను నిర్ణయించడానికి బాంబే ఆసుపత్రి వైద్యులు హజారే పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అన్నాహజారే ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు.

'సుప్రీం' నోటీసులు

>> లించే అవకాశం ఉంది. వ్యక్తం చేసింది. రెండేళ్లుగా కేసు నడుస్తున్నా ఏమీ కనుగొనలేకపోయారని ధర్మాసనం ప్రశ్నించింది. ఒకవైపు కస్టడీ కావాలంటూనే, మరోవైపు పోలీసులు ప్రిపేర్ కాలేదనడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నిందితులు రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. సిట్ ప్రవర్తనను పరిశీలిస్తామని పేర్కొంటూ తదుపరి విచారణను సిజెఐ ధర్మాసనం వాయిదా వేసింది.

కారుమూరి సునీల్ రిమాండ్ పొడిగింపు

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం రవాణా టెండర్ల కేసులో నిందితుడైన కారుమూరి సునీల్ రిమాండ్‌ను న్యాయస్థానం పొడిగించింది. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న ఆయనను అధికారులు వర్చువల్ విధానంలో విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సునీల్ రిమాండ్‌ను సెప్టెంబర్ 11 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే పౌర సేవలు: సిఎం చంద్రబాబు

విజయవాడ ఆగస్టు 31, ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలు వ్యక్తం చేసే అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు మరింత మెరుగుపరచాలని, మార్పులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్‌పై సిఎం సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమం, అభివృద్ధి ప్రజా భాగస్వామ్యం కచ్చితంగా ఉండాలన్నారు.అది సంక్షేమ పథకమైన.ప్రాజెక్టు అయినా ప్రజల సహకారం అవసరమన్నారు. వెలిగొండ, అల్లూరి విమానాశ్రయ ప్రారంభోత్సవం లాంటి కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం పెద్దఎత్తున వచ్చిందన్నారు.,దీనిని ఇతర అంశాలకూ వర్తింప చేయాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి మహిళలపై నేరాలు, గంజాయి నియంత్రణ సహా వివిధ అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం సూచించారు. మహిళలపై నేరాలు చేసేవారికి అదే చివరి రోజు అవుతుందన్నారు,.ఈ విషయాన్ని చాలా స్పష్టంగా పలు మార్లు చెప్పామన్నారు. నేరం చేసిన వారు తప్పించుకుని తిరగలేరన్నారు.ఈ విషయంలో ప్రజావగాహన అవసరమన్నారు.ఇటువంటి నేరాల విషయంలో పోలీసు చురుగ్గా వ్యవహరించాలన్నారు.ఆయా యాప్‌లు అందించే సమాచారంపై వెంటనే స్పందించాలన్నారు.ఇక ప్రజారోగ్యం విషయంలో ప్రజలంతా బాధ్యతాయుతం పాల్గొనే విషయంలో వారిని అప్రమత్తం చేయాలన్నారు.ఇప్పటివరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తాను 20 సార్లు పాల్గొన్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పరిశుభ్రత అంశాలపై ప్రజల్లో మరింత లోతైన అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో శానిటేషన్ నిర్వహించే విషయంలో ఎలాంటి రాజీ లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.

సంక్షేమ హాస్టళ్లలో మెరుగ్గా శానిటేషన్ నిర్వహించాలని నిర్దేశించారు. ప్రతీ నెలా మొదటి ఆదివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల్ని ఆహ్వానించి హాస్టళ్లలో పరిస్థితులు, ఆహారం, తాగునీరు తదితర అంశాలపై వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్నా క్యాంటీన్ల ద్వారా దాతలు అన్నార్తులకు సాయం అందించే అంశాన్ని కూడా గుర్తించాలని పేర్కొన్నారు. జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని లోటు పాట్లను సవరించుకోవాలని సీఎం నిర్దేశించారు. బాధ్యులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు ఇవ్వాలని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యి కృష్ణా నది జలాలు రావటంతో ప్రజల్లో ఎంతో ఆనందం వ్యక్తమైందని.. ప్రతీ కార్యక్రమంలోనూ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తే సానుకూల ఫలితాలు వస్తాయన్నారు.

ఆన్ లైన్ సేవలు మరింత విస్తృతం..

అన్ని ప్రభుత్వ శాఖలూ ఆన్ లైన్ లో సేవలు అందించాలని సమీకృత సేవల విధానం ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సహా వివిధ విభాగాలు అన్ని ధృవపత్రాలనూ ఆన్ లైన్ లో జారీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అవేర్ ద్వారా రాష్ట్రంలో సాగు స్థితిపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి రైతులకు సూచనలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రకృతి సేద్యం పెంచేందుకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని స్పష్టం చేశారు. ఉద్యాన పంటలు కాపాడుకోడానికి ప్రస్తుతం ఉన్న నీటి వనరుల్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. భూమిని నిరుపయోగంగా ఉంచకుండా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. 5.70 లక్షల ఎకరాల్లో ప్రతీ ఎకరాను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ సమీక్షకు సిఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరు అయ్యారు.

అభివృద్ధి కొండ 'వెలిగొండ'

>> ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సిఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. "ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలని కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించామని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లించామన్నారు. కటాఫ్ తేదీని పెంచి 18 యేళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందిస్తున్నామన్నారు. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టుకు ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి చేయడం ద్వారా తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టిఎంసిల నీటిని తరలిస్తున్నామన్నారు. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుందనీ, వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుందన్నారు. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. "2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందనీ. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారని విమర్శించారు.

ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలనీ ప్రశ్నించారు. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఎందుకు ఇవ్వలేదని, పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలన్నారు. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పి కొట్టాలని చెడును ఖండించి మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి."అని సిఎం పిలుపునిచ్చారు. మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలు నిర్వహిస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్ 2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టికల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి ,కావేరి, తుంగభద్ర, కృష్ణా , యమునా నదుల అనుసంధానం జరగాలని, మహానది గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు.

వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నామని.. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం స్పష్టం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమానికి ఇరిగేషన్ శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిరీక్షన్ బాబుతో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముగించండి

>> డటాన్ని కూడా ఆయన ప్రశంసించారు. "గత సంవత్సరం మీ భారత పర్యటన అత్యంత విజయవంతమైంది. నిజంగా చిరస్మరణీయమైనది... మన సహకారం కొత్త శిఖరాలను అధిరోహిస్తూ ఉండటం, ఇరు దేశాల ప్రజల సంక్షేమం కోసం మనం కలిసి పనిచేయడం మాకు ఎంతో సంతృప్తినిస్తోంది"అని మోడీ అన్నారు. "ప్రత్యేక, విశేషాధికార భాగస్వామ్యం ఆధారంగా ఇరు దేశాల సంబంధాలు బలపడుతూనే ఉన్నాయని పుతిన్ అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, ఇరు దేశాల మధ్య బంధాలపై మోడీ చూపిస్తున్న శ్రద్ధ దీనికి తోడ్పడిందని ఆయన అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో రష్యాలో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఏడు రెట్లు పెరిగి 40,000కు చేరిందని ఆయన తెలిపారు. ఐక్యరాజ్యసమితి, బ్రిక్స్, జి20, ఎస్‌సిఓ వేదికలపైనా ఇరు దేశాలు సన్నిహితంగా సమన్వయం చేసుకున్నాయని ఆయన అన్నారు.

మరోసారి ఒకే కారులో మోడీ, పుతిన్ ప్రయాణం

కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ద్వైపాక్షిక చర్చలు ముగించుకున్న వెంటనే, ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బిష్కెక్ అరేనాలో జరిగే 'వరల్డ్ నోమాడ్ గేమ్స్' ప్రారంభోత్సవానికి ఒకే కారులో ప్రయాణించి తమ మధ్య ఉన్న గాఢమైన సాన్నిహిత్యాన్ని మరోసారి చాటిచెప్పారు.

బాలికపై గ్యాంగ్ రేప్

>> వుల ఇంటికి బయలుదేరింది. అయితే, చీకటి పడటం, భారీ వర్షం కురుస్తుండటంతో నోయిడాలోని ప్యారి చౌక్ వద్ద బస్సు దిగింది. అప్పటికే రాత్రి 9 గంటలు కావొచ్చింది. తాను చేరాల్సిన గమ్యం ఇంకా 25 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలుసుకుని, వర్షంలో తడుస్తూ ఒంటరిగా నిల్చుంది.

ఆ సమయంలో అటుగా వస్తున్న ఓ ప్రైవేట్ బస్సు ఆమె దగ్గర ఆగింది. అది లాంగ్ డిస్టెన్స్ ప్రయాణాల కోసం ఉపయోగించే స్లీపర్ బస్సు కావడం, అందులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడం గమనార్హం. తాము కూడా నోయిడా సెక్టార్ 63 వైపే వెళుతున్నామని కండక్టర్ చెప్పడంతో బాలిక బస్సు ఎక్కింది. వాస్తవానికి ఆ బస్సు గ్రేటర్ నోయిడాలోని సూరజ్‌పూర్‌లోని ఓ వర్క్‌షాప్ నుంచి తిరిగి వస్తోంది. బస్సు కదలడం ప్రారంభించిన కొద్దిసేపటికే కండక్టర్ అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే చంపేస్తామని డ్రైవర్, కండక్టర్ ఆమెను బెదిరించారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణం తర్వాత, బాధితురాలిని ఢిల్లీలోని కశ్మీరి గేట్ వద్ద రింగ్ రోడ్ సమీపంలో వదిలేసి పరారయ్యారు.

ధైర్యం కూడగట్టుకున్న బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తక్షణమే దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్ కుల్దీప్ (39), కండక్టర్ సందీప్ (26)లను ఉత్తర ఢిల్లీలోని తిమార్‌పూర్‌లోని ఓ పార్కింగ్ స్థలంలో అరెస్ట్ చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ బృందం బస్సులో బాధితురాలి వెంట్రుకలను గుర్తించింది. స్లీపర్ బస్సు కావడంతో బెర్తులకు కర్టెన్లు ఉండటాన్ని నిందితులు తమకు అనుకూలంగా మార్చుకున్నారని పోలీసులు తెలిపారు. బస్సు ప్రయాణించిన మార్గంలోని సిసిటివి ఫుటేజీని సేకరించి దర్యాప్తును వేగవంతం చేశారు.

వారం - వర్జ్యం

01-09-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె
తి.చవితి ఉ.7.41 న.అశ్వని రా.2.41
వ.రా.10.48-రా.12.21
దు.ఉ.8.22-ఉ.9.12
2)రా.11.19-రా.12.09
రాహు. మ.3.00-సా.4.30
శుభ ఉ.9.30-ఉ.10.00

వారఫలం

మేషం : ఆర్థిక వ్యవహారాలలో ఆటుపోట్లు, వివాదాలకు దూరంగా ఉండండి. దూరపు బంధువులతో మాట పట్టింపులు తప్పవు.

వృషభం : స్థిరాస్తి విషయాలలో చికాకులు తప్పవు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు.

మిథునం : పనులు నిదానంగా పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు, స్వల్ప ధన లాభం.

కర్కాటకం : బంధువులు, మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

సింహం : ముఖ్యమైన పనులు అనుకున్న ప్రకారంగా పూర్తిచేస్తారు. ప్రేమ విషయాలలో పురోగతి సాధిస్తారు.

కన్య : ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

తుల : వాహనాలు స్థలాల కొనుగోలు యత్నాలు కలిసి వస్తాయి. పెట్టుబడులకు అనుకూల సమయము. నూతన వస్తు లాభం.

వృశ్చికం : చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక వ్యవహారాలు లాభసాటిగా కొనసాగుతాయి.

ధనుస్సు : మిత్రుల ద్వారా ఆసక్తికరమైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పమార్పులు.

మకరం : షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు. ఉద్యోగులకు స్థానమార్పులు వుంటాయి.

కుంభం : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. గృహం కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

మీనం : సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఒక ముఖ్య వ్యవహారంలో అనుకూల ఫలితాలు ఉంటాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

అద్వితీయ నేత రోశయ్య

>> సేవ మాత్రమే శాశ్వతమని నమ్మిన నాయకుడని అన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత గౌరవాన్ని కాపాడిన గొప్ప స్టేట్స్‌మన్‌గా రోశయ్య నిలిచారని తెలిపారు. సాధారణ కుటుంబంలో పుట్టి, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా ఆచార్య ఎన్.జి.రంగా శిష్యుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన రోశయ్య పల్లెటూరు నుంచి ఢిల్లీ వరకు ఎదిగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రులు మారినా పలు కేబినెట్లలో కొనసాగుతూ తన రాజకీయ విలువలు, క్రమశిక్షణతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కష్టం, క్రమశిక్షణ, విలువలు ఉంటే రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆయన జీవితం నిరూపించిందన్నారు.రోశయ్య జీవిత చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఆయన ఎదుర్కొన్న కష్టాలు, నష్టాలు, విజయాలను యువతకు తెలియజేసేలా పుస్తకాలు, ప్రత్యేక వీడియోలు రూపొందించాలని సూచించారు. రోశయ్య జీవిత విశేషాలను తెలియజేసే మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య పెద్దలను కోరారు. 18 నెలల్లో మ్యూజియం పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దేశానికి అంకితం చేద్దామని పిలుపునిచ్చారు.పాఠ్యాంశాల్లో రోశయ్య జీవిత చరిత్ర, రాజకీయ విలువలు, సమాజ సేవపై ప్రత్యేక అధ్యాయం చేర్చే బాధ్యత తనదేనని లోకేష్ ప్రకటించారు. టిడిపి క్యాడర్ శిక్షణలోనూ రోశయ్య అవలంబించిన రాజకీయ విలువలపై ప్రత్యేక అధ్యాయం ఏర్పాటు చేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీసుకోవాలని సూచించారు. విగ్రహావిష్కరణకు ముందు రోశయ్య కుటుంబసభ్యులు పైడా కృష్ణ ప్రసాద్, పైడా రమాదేవి, పైడా మోర్య, కొణిజేటి శివసుబ్బారావు, కేఎస్ఎన్ మూర్తిలతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రోశయ్య చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయడంలో ప్రభుత్వంతరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టిజి భరత్, విశాఖ ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎపి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖలో ఎఐజి హాస్పిటల్స్‌కు శంకుస్థాపన

విశాఖపట్నం ఆగస్టు 31 ప్రభాతవార్త: విశాఖలో ప్రతిష్టాత్మక ఎఐజి హాస్పిటల్స్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. ఆనందపురం మండలం ఎండాడలో నిర్మించనున్న ఆసుపత్రికి మంత్రి నారా లోకేశ్, ఎఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి కలిసి భూమిపూజ, శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ఎవిని వీక్షించారు. ఎఐజి హాస్పిటల్స్ ప్రాజెక్టు కోసం ఐదేళ్లలో దశలవారీగా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో సుమారు 9 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు.తొలి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురానున్నారు. రెండోదశలో మరో 350 పడకలను ఏర్పాటు చేసి మొత్తం సామర్థ్యాన్ని వెయ్యి పడకలకు పెంచనున్నారు. వైద్య సేవలతో పాటు శిక్షణ, పరిశోధన, రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఆసుపత్రిలో 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు విశాఖలోనే అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, ఎఐజి హాస్పిటల్స్ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

>>వెలిగొండ ప్రాజెక్టు మళ్లీ ఈ రోజు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు చిత్తశుద్ధికి ఈ ప్రాజెక్టు పనులు నిదర్శనం. గత ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో వెలిగొండ ప్రాజెక్టు సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్ని గాలికి వదిలేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి.. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లా వరకు తాగు, సాగునీటి కష్టాలు తీర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ నెల 2న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలో భాగంగా పోలవరం ఎడమ కాలువను పాయకరావుపేట నియోజకవర్గంలో ఉత్తరాంధ్రలో ప్రవేశిస్తున్నాయి. గత ఐదు సంవత్సరాలు సాగునీటి ప్రాజెక్టుల్ని గాలికి వదిలేశారు. నేడు అన్నీ పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నాం. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు పునరుద్ధరించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34 శాతం సీట్లు కేటాయించాలని నిర్ణయించా మన్నారు.

మచిలీపట్నంలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశాం..

మచిలీపట్నం నియోజకవర్గంలో 60 డివిజన్లు, 34 పంచాయతీలున్నాయి. కొన్ని పంచాయతీలను అర్బన్లో కలపాలనే ప్రతిపాదన కారణంగా ఎన్నికలు నిలిచిపోయాయి. అదే సమయంలో ప్రస్తుతం ఒకే మండలంగా ఉన్న గ్రామీణ ప్రాంతాన్ని రెండు మండలాలుగా విభజించాలని ప్రతిపాదనలు పంపించాం. మచిలీపట్నం మేయర్ ఎన్నికలు కూడా పూర్తి చేయాలని నిర్ణయించాం. మచిలీపట్నం మున్సిపాలిటీలో రోడ్ల నిర్మాణానికి హామ్ పథకం ద్వారా రూ.74 కోట్లు మంజూరు చేశారు. అమృత్ పథకం ద్వారా రూ.75 కోట్లు, డ్రైనేజీలకు రూ.13 కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఎస్టీపీల నిర్మాణానికి మరో రూ.75 కోట్లు చొప్పున మొత్తంగా రూ.250 కోట్లు ప్రతిపాదించాం. మచిలీపట్నంలోని ప్రతి ప్రాంతానికి సిమెంటు రోడ్లు, తాగునీటి కుళాయిలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు.

మచిలీపట్నంలోని అన్ని వార్డులు, గ్రామాల్లో కూటమి జెండా ఎగరాలి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నం నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, అన్ని గ్రామ పంచాయతీల్లో కూటమి జెండా ఎగిరేలా కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలి. ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణాభివృద్ధిని గాలికి వదిలేశారు. మచిలీపట్నంలో కనీసం ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా నాశనం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చాం. బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ త్వరలోనే పూర్తి చేయబోతున్నాం. 5000 ఎకరాలతో మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. డేటా సెంటర్ కేబుల్స్ విశాఖపట్నం చెన్నై-హైదరాబాద్ కనెక్టివిటీ మచిలీపట్నం మీదుగా జరగబోతోంది. బందరును ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు.

బందరు చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖిస్తాం

మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూపొందించాం. విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసి ప్రణాళికతో రాబోయే 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్తున్నాం. బందరులో క్రిటికల్ మినరల్ పార్కు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపించాం. కడప సమీపంలో లిథియం నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని తవ్వి తీసేందుకు భారీ పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేసి అందుబాటులో ఉన్న ఖనిజాలను వెలికి తీయడమే కాకుండా.. వేల్యూ యాడెడ్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

900 దాటిన వరద మృతులు

>> ముందు మృతదేహాల నుంచి డిఎన్ఏ నమూనాలను సేకరించినట్లు చిత్వాన్ జిల్లా యంత్రాంగం తెలిపింది. మరో 21 గుర్తుతెలియని మృతదేహాలను వివిధ ఆసుపత్రుల్లో ఉంచామని, బంధువులు వచ్చి గుర్తించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ వరద విపత్తులో సుమారు 4,247 మంది ఆచూకీ గల్లంతైందని ఎన్‌డిఆర్ఆర్ఎంఎ వెల్లడించింది.

వీరిలో 592 మంది విదేశీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. భోటేకోశి, త్రిశూలి నదీ తీరాల్లోని జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 933 మంది కార్మికుల ఆచూకీ కూడా తెలియరాలేదు. నేపాల్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నేపాల్ ఆర్మీ, పోలీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 252 మంది విదేశీయులు సహా మొత్తం 10,451 మందిని సురక్షి తంగా కాపాడారు. నేపాల్ ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 3,344 మందిని సురక్షి త ప్రాంతాలకు తరలించింది.

జలవిద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షి ంచేందుకు భారత, చైనా సాంకేతిక బృందాల సహాయం తీసుకుంటున్నారు. మొత్తం 20,819 మంది సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఈ విపత్తులో 267 మంది గాయపడగా, వారిలో 156 మంది చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు.

1-9Pg3exHMNWJQE.qxd:1-9Pg3exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1

తిరుమల సమాచారం

ధర్మగిరిలో శాస్త్రోక్తంగా కారీరిష్టి యాగం, వరుణ జపం

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో కారీరిష్టి యాగం, వరుణజపం, పర్జన్యశాంతి హోమాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో 32 మంది వేద, శ్రౌత, స్మార్తపండితులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో యాగాలు, జపాలు, పారాయణాలు నిర్వహిస్తున్నారు. ఆరుగురు ఋత్విక్కులు కారీరిష్టి యాగం చేపడుతున్నారు. 12 మంది ఋత్విక్కులు గోగర్భం తీర్థంలో నడుము లోతు నీళ్లలో నిల్చుని వరుణ, పర్జన్య మంత్రాలను పఠించారు. అదేవిధంగా ఏడు వేద శాఖలకు చెందిన 14 మంది ఋత్విక్కులు రామాయణం, భాగవతం, మహాభారతంలోని విరాటపర్వం పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తుల ఆహార భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

హోటళ్ల నిర్వాహకులతో అదనపు ఇఓ చౌదరి

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల్లో త్వరలో ప్రారంభంకానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని తయారు చేసి భక్తుల ఆహార భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టిటిడి అదనపు ఇఓ చిరుమా మిళ్ళ వెంకయ్య చౌదరి సూచించారు.హోటళ్ళలో, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలలో పరిశుభ్రత, ఫుడ్ ప్రాసెసింగ్ పై గత రెండేళ్లలో తిరుమలలోని వివిధ హోటల్ యాజమాన్యాలకు, నిర్వాహకులకు అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. భక్తుల ఆహార భద్రతే మనందరి ప్రధమ బాధ్యత అన్నారు. బ్రహ్మోత్సవాలు రానున్న నేపథ్యంలో తిరుమలలోని ఆస్థాన మండపంలో సోమవారం హోటల్ నిర్వాహకులతో టిటిడి అదనపు ఇఓ సోమవారం సమావేశం నిర్వహించారు. ఇకపై ప్రతినెలా తప్పనిసరిగా కనీసం 10 నుండి 15 శాంపిల్స్ తో నూతన ఆధునిక ఆహార పదార్థాల పరీక్షల్యాబ్లో టెస్టులు నిర్విహిస్తామని చెప్పారు. ల్యాబ్ టెస్టుల్లో నిబంధనలకు అతీతంగా ఫలితాలు వస్తే ఐదు లక్షల రూపాయలు జరిమాన, కేటాయించిన దుకాణాన్ని సీజ్ చేసేటటువంటి చర్యలు కూడా ఉంటా యన్నారు. అదేవిధంగా హోటల్ నిర్వాహకులు తమకు కేటాయించిన స్థలాన్ని దాటి ఆక్రమణలకు పాల్పడరాదన్నారు. త్వరలో తిరుమలలోని హోటళ్లలోని వంట గదులను ఆడిటింగ్ చేసి భద్రతా ప్రమాణాలపై సర్టిఫికేట్ జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్టేట్ అధికారి వేంకటేశ్వర్లు, ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఓ సోమన్నారాయణ, విఎస్ఓ అల్లం సురేంద్ర, సిపిఆర్ఓ డాక్టర్ తలారిరవి, పిఆర్ఓ నీలిమ,అధికారులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పునరుద్ధరణకు

రూ.5 లక్షలు డిమాండ్

ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

మాచర్లలో కలకలం రేపిన వ్యవహారం

ఉన్నతాధికారుల విచారణలో కీలక విషయాలు

మాచర్ల టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: విదేశీయుడి పాస్‌పోర్ట్ పునరుద్ధరణకు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసు శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఈ వ్యవహారంలో మాచర్లలో ప్రత్యేక విభాగంలో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్‌తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్‌ను అధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన మాచర్ల పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మాచర్లలో నివాస ముంటున్న బంగ్లాదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి తన పాస్‌పోర్ట్ గడువు ముగియడంతో పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఈ ప్రక్రియలో భాగంగా తనను సంప్రదించిన కానిస్టేబుళ్లు పాస్‌పోర్ట్ పునరుద్ధరణకు రూ.5 లక్షలు డిమాండ్ చేసినట్లు బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా, కానిస్టేబుళ్లకు డబ్బులు అందించినట్లు బాధితుడు విచారణ సందర్భంగా వెల్లడించినట్లు తెలుస్తోంది. దీంతో ప్రాథమిక విచారణ ఆధారంగా మాచర్లలోని ప్రత్యేక విభాగానికి చెందిన కానిస్టేబుల్‌తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

గత ఆరోపణలపైనా విచారణ: సస్పెన్షన్‌కు గురైన మాచర్ల కానిస్టేబుల్‌పై గతంలో వచ్చిన అవినీతి ఆరోపణలపైనా ఉన్నతాధికారులు విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా పోలీసు శాఖకు సంబంధించిన సమాచారాన్ని వైకాపా నాయకులకు చేరవేశారన్న ఆరోపణలపై కూడా అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఒకవైపు విదేశీయుడి పాస్‌పోర్ట్ వ్యవహారంలో భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడం, మరోవైపు గత ఆరోపణలపై విచారణ కొనసాగుతుండటంతో ఈ వ్యవ హారం పోలీసు శాఖలో తీవ్ర చర్చకు దారితీసింది.పూర్తి స్థాయి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

బిసి డెడికేటెడ్ కమిషన్ గడువు పొడిగింపు

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో బీసీ డెడికేటెడ్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వంపొడిగించింది. కమిషన్ కాలపరిమితిని సెప్టెంబర్ 30వ తేదీ వరకు పెంచుతూ బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 11ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో బీసీ డెడికేటెడ్ కమిషన్ తన అధ్యయనాన్ని కొనసాగించేందుకు మరింత సమయం లభించనుంది. సమాచారం, అధ్యయనం ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక, సిఫార్సులు అందించే అవకాశం ఉంది.బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం కీలకంగా మారనుంది. రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కొనసాగుతున్న బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రధానంగా స్థానిక సంస్థల్లో బీసీల వెనుకబాటుతనంపై అధ్యయనం చేస్తోంది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను కమిషన్ పరిశీలిస్తోంది.స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు అవసరమైన అంశాలపై కమిషన్ అధ్యయనం చేస్తోంది.

తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు

8న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 14న అంకురార్పణ

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి ఏడాది పొడవునా నిర్వహించే ఉత్సవాలలో బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రధానమైనవి. అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను అలరించనున్నాయి. సెప్టెంబర్ 8వతేదీ మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 14వతేదీ సోమవారం సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవ ఘట్టాలు మొదలవుతాయి. శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలిసిన తొలినాళ్లలోనే బ్రహ్మదేవున్ని పిలిచి లోకకల్యాణం కోసం తనకు ఉత్సవాలు నిర్వహించాలని ఆజ్ఞాపించారట. స్వామివారి ఆజ్ఞప్రకారమే శ్రీవేంకటేశ్వరుడు ఆనందనిలయం మధ్యలో ఆవిర్భవించిన కన్యామాసం(ఆశ్వయుజం) లోని శ్రవణ నక్షత్రం నాటికి పూర్తయ్యేలా బ్రహ్మదేవుడు తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. అందువల్లే ఇవి బ్రహ్మోత్సవాలుగా ప్రసిద్ధిచెంది అప్పటినుండి నిరాటంకంగా కొనసాగుతున్నాయి.

అధికమాసం ప్రాధాన్యత :చాంద్రమానం ప్రకారం ప్రతి మూడో ఏటా అధికమాసం వస్తూ ఉంటుంది. ఇలా వచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిపిస్తారు. అధిక మాసం కారణంగా సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఉదయం వాహనసేవ 8 నుండి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుండి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడవాహనసేవ సాయంత్రం 6.30 నుండి 12 గంటల వరకు జరుగుతుంది.

8నకోయిల్ ఆళ్వార్ తిరుమంజనం: శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, ఉప ఆలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణంలోని గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేస్తారు.ఇక వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం ముఖ్యమైనది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు.స్వామివారి సేనాధిపతి విష్వక్సేనులవారు ఆలయానికి నైరుతి మూలలో ఉన్న వసంతమండపానికి ఊరేగింపుగా వెళతారు. అక్కడ భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ మన్నులో 9 రకాల వివిధ ధాన్యాలను నాటుతారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణం అయింది.

వాహనసేవలు:సెప్టెంబర్ 15వ తేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం. 16వ తేదీ ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకుహంస వాహనం నిర్వహించనున్నారు.అలాగే సెప్టెంబర్ 17న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహన సేవ ఉండనుంది. 18న ఉదయం 8 గంటలకు కల్ప వృక్షం వాహనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహన సేవ ఉంటుందని అధికారులు వెల్లడించారు. 19న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6.30 గంటలనుండి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహనం, 20న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహన సేవ ఉంటుంది. 21వ తేదీన ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం నిర్వహించనున్నారు.

22న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ ఉంటుంది. 23న ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావ రోహణం నిర్వహిస్తారు.

వెలిగొండ కరవు సీమ భవిష్యత్తును మార్చే ఘట్టం: మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: వెలిగొండ ప్రాజెక్టుతో కరువు ప్రాంత రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నా యుడు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం రాజధాని మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మూడు దశాబ్దాల వెలిగొండ ప్రాజెక్ట కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాకారం చేశారని తెలిపారు. 1996లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన చేతుల మీదుగానే ఈ ప్రాజెక్ట జాతికి అంకితం కావడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేయడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొంటున్నారనేందుకు వెలిగొండ నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే మహత్తర ప్రాజెక్ట ఇది అని

మంత్రి అచ్చెన్నాయుడు

తెలిపారు. ప్రకాశం, మార్కా పురం, నెల్లూరు, కడప జిల్లాల రైతులకు వెలి గొండ వరప్రదాయిని అని వివరించారు. నిర్వాసిత కుటుంబాల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. 48 రోజుల్లోనే నిర్వాసిత కుటుంబాలకు రూ.762 కోట్ల పరిహారం అందించడం సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.

వెలిగొండ రైతులకు అండ: డి.సిఎం పవన్

వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభమైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి, కూటమి పనితీరుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు.ఎక్స్ వేదికగా ఆయన తన శుభాకాంక్షలను తెలియజేశారు. నాలుగు జిల్లాల ప్రజల దశాబ్దాల కల నేటితో నెరవేరిందన్నారు.119 వేల ఎకరాలకు సాగునీరు, 4 లక్షలమందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.

నకిలీ ప్రారంభోత్సవాలు వైఎస్సార్సీకే సాధ్యం

శంకుస్థాపన చేసి, ప్రారంభించింది సిఎం చంద్రబాబే: 'ఎక్స్'లో మంత్రి లోకేష్

విజయవాడ, ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి: వెలిగొండ ప్రాజెక్ట్ కర్త,కర్మ,క్రియ అన్ని సీఎం చంద్రబాబుదేనని మంత్రి లోకేష్ స్పష్టం చేసారు. ఆయనే శంకుస్థాపన చేసారు.ఆయనే పూర్తి చేసి, ప్రారంభించారు. తన ఘనతంటూ జగన్ చేసిన పోస్టుకు మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో బదులు ఇచ్చారు. 2024లో నీళ్ల లేకుండానే వెలిగొండ ప్రాజెక్టును జగన్ ప్రారం భించారని ఎద్దేవా చేశారు. జగన్ పోస్టులోని విజువల్స్‌ను నిశితంగా పరిశీలిస్తే అసలు విషయం అర్థమవుతుందని, నీరు లేని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేసి చరిత్ర సృష్టించారని విమర్శించారు. ఇది నకిలీ ప్రారంభోత్సవమని, ఇలాంటి ఘనత వైఎస్సార్సీపీకి మాత్రమే దక్కుతుందని లోకేశ్ సోషల్ మీడియా వేదికగా దుయ్యబట్టారు. 2024లో జగన్ చరిత్ర సృష్టించారు. ఒక నకిలీ ప్రారంభోత్సవం ఇది కేవలం వైఎస్సార్సీపీకే సాధ్యమంటూ తన స్పందనతో పాటు కొన్ని హ్యాష్‌ట్యాగ్‌లను కూడా పోస్టు కింద జత చేశారు. అందులో ఫేక్ జగన్ డ్రీమ్ వెలిగొండ ప్రాజెక్ట్ వంటివి ఉన్నాయి. ఇవి ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో ట్రెండింగ్‌గా మారాయి. దశాబ్దాల నిరీక్షణ తర్వాత టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హయాంలో వెలిగొండ సొరంగం గుండా కృష్ణా జలాలు మొదటిసారిగా ప్రవహించాయని లోకేశ్ నొక్కి చెప్పారు. కరువు పీడిత ప్రాంతానికి ఇది చరిత్రాత్మక జీవనాడి అని ఆయన అభివర్ణించారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. 'ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి అభిమానాన్ని పొందడమే మేం కోరుకునే అసలైన క్రెడిట్. #వెలిగొండ జలసిరులుఅభివృద్ధికి రెక్కలు# అనేది కేవలం నినాదం కాదు, అది కూటమి ప్రభుత్వ విధానం' అంటూ ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. వెలిగొండ జలాలతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పరిశ్రమలన్నీ 33% పచ్చదనాన్ని పాటించాలి

రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తును అందించేందుకు సహకరించాలి: డి.సిఎం పవన్

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమల పరిసరాల్లో మొక్కలు నాటడం వల్ల వాయు కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన, పచ్చని భవిష్యత్తును అందించడం అందరి బాధ్యతన్నారు. అభివృద్ధి, ప్రకృతి పరిరక్షణలను సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లినప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవు తుందని అన్నారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్,వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వ ర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పరిశ్రమల యాజమాన్యాలను పవన్ కళ్యాణ్ అభినందించారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని పవన్ పిలుపునిచ్చారు.

చిలకలూరిపేట మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం: సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: ఆగస్టు 27న విజయవాడ నుంచి తిరుపతి వెళుతున్న ఒక ప్రైవేటు ట్రా వెల్స్ బస్సు, ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొ ట్టింది. ఈప్రమాద తీవ్రతకు ఆటో నుజ్జునుజ్జయి, అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణా లు కోల్పోయారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలిచారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్ష ల చొప్పున ఆర్థికసాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించి తక్షణ మే చర్యలు తీసుకోవాలని సూచించారు. మృతులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందినవారని అధికారులు గుర్తించారు.

స్థానిక ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి: వైఎస్ షర్మిల

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంసిద్ధత వ్యక్తం చేసింది. మెజారిటీ స్థానాలు దక్కించుకునేలా రాష్ట్ర స్థాయి నాయకత్వానికి వైఎస్ షర్మిలా రెడ్డి సోమవారం దిశ, నిర్దేశం చేశారు. పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా కీలక సూచనలు చేశారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన మీటింగ్ లో ఆమె పలు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్ మరియు స్థానిక సంస్థ లకు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు జేడీ శీలం, మస్తాన్ వలి నేతృ త్వంలో రాష్ట్ర స్థాయి కమి టీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు ఇతర పార్టీల నుంచి వచ్చే వారికి పెద్దపీట వేయాలని షర్మిలా రెడ్డి నాయకత్వానికి సూచించారు. ముఖ్యంగా మహిళలకు, యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్నికలు సవ్యంగా జరిగేలా చూడాలని, అధికార పార్టీ ఎన్నికలు లేకుండా బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకొనేలా సిద్ధంగా ఉండాలని కేడర్‌కి సూచించారు. రాష్ట్రంలో అధికారపార్టీకి ప్రత్యా మ్నాయం ఇప్పు డు కాంగ్రెస్ మాత్రమే కనిపిస్తుం దని, ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని ప్రజలకు అండగా ఉం డాలని ఆమె కేడర్‌ను అప్రమత్తం చేశారు. మూడు దశాబ్దాలకు వెలిగొండ మొదటి దశ పూర్తి కావడం శుభసూచకమేనన్నారు. అయితే ఈ సమయంలో స్మరించుకోవాల్సిన వైఎస్ రాజ శేఖర్ రెడ్డిని గురించి పట్టించుకోకపో వడంపై ఆమె మండిపడ్డారు. వెలిగొండకు వెలుగు వైఎస్ అయితే, చీకటి చంద్రబాబు అని ఎద్దేవా చేశా రు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో స్మరించుకోవలసింది మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయం, కృషిని అని ఆమె అన్నారు.

కొవ్వూరులో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

రాకపోకలకు అంతరాయం, ప్రయాణికుల ఇబ్బందులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు31, ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైల్వే రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు చెందిన బోగీలు స్టేషన్ పరిధిలోని నాలుగో లైన్‌లో పట్టాలు తప్పినట్లు సమాచారం. ఈ విషయం తెలియగానే రైల్వే అధికారులు, సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. పట్టాలు తప్పిన బోగీలను పరిశీలించి, రైల్వే ట్రాక్ పరిస్థితిని అంచనా వేశారు. అనంతరం గూడ్స్ రైలును తిరిగి పట్టాలపైకి తీసుకురావడంతో పాటు దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించేందుకు మరమ్మతు పనులను ప్రారంభించారు.ఘటన కారణంగా సంబంధిత లైన్‌లో రైళ్ల రాకపోకలను తాత్కాలికంగా నియంత్రించినట్లు సమాచారం. కొన్ని రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించడం లేదా కొంత సమయం పాటు నిలిపివేయడం వంటి చర్యలు చేపట్టినట్లు సమాచారం. దీంతో స్టేషన్‌లో రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైల్వే అధికారులు సంఘటనపై అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. పట్టాలు తప్పిన బోగీలను తొలగించి రైల్వే ట్రాక్‌ను పూర్తిస్థాయిలో అందుబాటు లోకి తీసుకురావడానికి సాంకేతిక సిబ్బంది,మరమ్మతు బృందాలు రంగంలోకి దిగాయి. రైళ్ల రాకపోకలకు వీలైనంత త్వరగా అంతరాయం తొలగించేలా చర్యలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా గూడ్స్ రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలపై రైల్వే అధికారులు విచారణ ప్రారంభించారు. ట్రాక్‌లో లోపం కారణమా? రైలు సాంకేతిక సమస్య వల్ల ఘటన చోటుచేసుకుందా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణాల్లో అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

రైలు ఢీకొని ముగ్గురు దుర్మరణం

కర్ణాటకలో దుర్ఘటన, మృతులు హిందూపురం వాసులు

హిందూపురం , ఆగస్టు 31 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్ జిల్లా దొడ్డబళ్లాపురం రైల్వే స్టేషన్ ప్రాంతంలో రైలు ఢీకొని ముగ్గురు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. మృతులు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణానికి చెందినవారు. వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురంలోని రహమత్పురం చెందిన వెల్డింగ్ పనిచేసే జాకీర్ కుటుంబీకులు మృత్యువాత పడ్డారు. అతని తల్లి ఇర్ఫాన్(46), కుమార్తెలు రుక్యా (13), రాకియా (8) ఆదివారం ఇక్కడి నుంచి దొడ్డ బళ్లాపురంలోని వారి బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి సోమవారం ఉదయం హిందూపురానికి వచ్చేందుకు అక్కడి రైల్వే స్టేషన్‌కు వస్తూ రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో ఊహించని విధంగా రైలు వేగంగా వచ్చి ముగ్గురిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మృతదేహాలు చెల్లా చదురుగా పరిసరాల్లో విసిరి వేయబడ్డాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం సాయంత్రం మృతదేహాలను హిందూపురం తీసుకువచ్చారు. తమ ఆత్మీయులు అకస్మాత్తుగా దుర్మరణం పాలు కావడంతో మృతదేహాలను చూసి కుటుంబీకులు, ఆత్మీయులు హృద య విదారకంగా రోదించారు. తదుపరి అంత్యక్రియలను రాత్రి పూర్తి చేశారు. మృతుల కుటుంబీకులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ సంయుక్త కార్యదర్శి ఫారూక్ పరామర్శించి దగ్గరుండి పర్యవేక్షించారు.

ఇర్ఫాన్, రుక్యా, రాకియా (ఫైల్)

నేటి నుంచి పోలీసు క్రీడా సంబరం

నాలుగు రోజుల పాటు రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

బరిలో 1,900 మంది పోలీసు క్రీడాకారులు

మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో ప్రారంభించనున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

విజయవాడ, ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026'కు రంగం సిద్ధమైంది. సెప్టెంబరు 1 నుంచి 4వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ క్రీడా సంబరాల్లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీసు రేంజ్‌లు, యూనిట్లకు చెందిన సుమారు 1,900 మంది క్రీడాకారులు పోటీపడనున్నారు. ఈ పోటీల్లో తొలిసారిగా మినిస్టీరియల్ స్టాఫ్ కు చెందిన క్రీడాకారులు బరిలోకి దిగనున్నారు.మంగళగిరిలోని 6వ బెటాలియన్ ఏపీఎస్పీ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఈ క్రీడా పోటీలను ప్రారంభించనున్నారు. జ:గితిశి యూనివర్సిటీ, అమరావతి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ)లు ఈ క్రీడా పోటీలకు వేదికలు కానున్నాయి. సెప్టెంబరు 4న ముగింపు కార్యక్రమం జరగనుంది.పోలీసు సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, జట్టు భావనను పెంపొందించడం ఈ పోటీల ప్రధాన లక్ష్యం. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయి పోలీసు క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నారు.

1-9pg4.qxd:1-9pg4.qxd 1/1/02 5:54 AM Page 1

వార్త

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే, తటస్థులు కాదు.

న- సిసిరో

రహదారుల రక్తదాహం!

మానవుడి సుఖానికి, సంతోషానికి, అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసమే అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యుమార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి?దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే గ్యారంటీలేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారంగా మారి జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. మొన్న పల్నాడుజిల్లా చిలకలూరు పేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోగా మరో పది మందికి తీవ్ర గాయలయ్యాయి. పుట్టిన రోజు వేడుకలు ముగించుకొని స్వగ్రామానికి వస్తున్న వారి వాహనాన్ని ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వీరంతా కొండుమంజూరు గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన పలువురిని ఆస్పత్రిలో చేర్పించగా అందులో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరో ప్రమాదంలో ఆరుగురు అక్కడి కక్కడే మరణించగా మరో పధ్నాలుగు మంది వరకు గాయపడ్డారు. ఇనుప స్తంభాల భారీ లోడుతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి డివైడర్ పైకి ఎక్కి నిలిచిపోయింది. అక్కడ వాహనం నిలిచి ఉండటాన్ని గమనించని హైదరాబాద్ నుంచి ఏలూరుకు బయలుదేరిన ప్రైవేట్ బస్సు ఈ ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే ఆరుగురు చనిపోయారు. ట్రక్కులోని ఇనుప స్తంభాలు బస్సు అద్దాలను చీల్చుకుంటూ ప్రయాణికుల వైపు దూసుకువెళ్లాయి. స్తంభాలు తగిలి ముఖాలు గుర్తు పట్టలేనంతగా ఛిద్రమైపోయాయి. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిది ఒక్కొక్కరిది ఒక్కొక్క దీనగాథ. తమ్ముడికి రాఖీ కట్టేందుకు వెళ్తూ ఇరవై నాలుగేళ్ల యువతి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఇక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసి తిరిగివెళ్తూ మరో యువకుడు మరణించాడు. ఇక తన బాబాయ్ కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు వెళ్తూ మరొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృత్యుపాలయ్యాడు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రమాదాలు యేడాది యేడాదికి పెరిగిపోతున్నట్లు అధికార రికార్డులే చెబుతున్నాయి. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వాలు చెప్తున్నా, నిబంధనలను పటిష్టం చేస్తున్నా ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ప్రమాదాల్లో మరణించిన వారి సన్నిహితులు, బంధువులు గుండెలుబాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించేస్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా 2001నుండి 2020 వరకు తొంభైఆరు లక్షల అరవై రెండు ప్రమాదాలు చోటుచేసుకుంటే, ఇరవై మూడులక్షల ఇరవైఐదు వేల మంది మృత్యువాతపడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైన వారి సంఖ్య కోట్లల్లో ఉండవచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత ఐదేళ్లలో ముప్పైవేలకు పైగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు విడిచిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నారు. పోలీసుల రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. చనిపోయిన వారిలో అధికశాతం పద్దెనిమిదేళ్ల నుంచిముప్పై యేళ్ల వయస్సున్నవారే. సంపాదన చేస్తున్న భర్తో,కుమారుడో చేతికి అందివస్తున్న కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలుకాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. ఈప్రమాదాల గురించిపాలకులకు తెలియంది కాదు. ప్రభుత్వ విధానాలలో ప్రజాసంక్షేమం లేదనిపిస్తున్నది. ఎవరు ఎలాపోయినా, ఎంతమంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్ని లక్షల కుటుంబాలు వీధినపడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్న విమర్శలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, చట్టానికి విరుద్ధంగా కాలం చెల్లిన వాహనాలతో కాసులు దండుకుంటున్నా,జరిమానా రూపంలో డబ్బు చెల్లిస్తే చాలనే ధీమాతో వాహన చోదకులు బరితెగిస్తున్నారు. ఈ ప్రమాదాలతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బ్రతుకీడుస్తున్నవారు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్నారు. ఇప్పటికైనా పాలకులు రోడ్డు ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ఆదాయమే లక్ష్యంగా కాకుండా మానవతా దృక్పథంతో నడుం కట్టాలి. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపాలి. ప్రమాదాలకు కారులైన వాహన చోదకుల లైసెన్సులను పాశ్చాత్య దేశాల్లో లాగా శాశ్వతంగా రద్దు చేయాలి. వారు జీవితంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే విధంగా చట్టాన్ని రూపొందించాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. వేలాది మంది ప్రాణాలు అర్థాంతరంగా ముగియక తప్పదు.

యువతను మోసగించడం తేలిక, ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.

అరిస్టాటిల్

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.

స్వామి వివేకానంద

హిమాలయాల హెచ్చరికలు వినాలి..

హిమాలయాలను మనిషి స్థిరపరచలేడు. పర్వతం కూలడాన్ని ఆపలేడు. కానీ ఆ పర్వతం కింద ఏం నిర్మించాలి, ఎంతమేరకు విస్తరించాలి, ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించాలి, విపత్తు వచ్చినప్పుడు ప్రజలను ఎలా రక్షి ంచాలి అన్నది మానవ ప్రణాళికపైనే ఆధారపడి ఉంది. ప్రకృతిని అర్థం చేసుకోకుండా సాగే అభివృద్ధి దీర్ఘకాలంలో నిలవదు. అదే సమయంలో అభివృద్ధిని పూర్తిగా ఆపేయడం కూడా పరిష్కారం కాదు. హిమాలయాల్లో ఇకపై ప్రతి పెద్ద ప్రాజెక్టు ముందు ఎక్కడ నిర్మించగలం?" అనే ప్రశ్నతో పాటు ఎక్కడ నిర్మించకూడదు? అనే ప్రశ్న కూడా ఉండాలి. ప్రకృతి ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం మనిషి చేతిలో లేకపోవచ్చు. కానీ అది మానవ విషాదంగా మారే అవకాశాన్ని తగ్గించడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. ప్రశ్న పర్వతం ఎప్పుడు కదులుతుందన్నది మాత్రమే కాదు. అది కదిలినప్పుడు మనం ఎంత సంసిద్ధంగా ఉన్నామన్నదే.

డి జె మోహన రావు

హిమాలయాల్లో కొండచరియలు విరిగిపడటం,మంచు కదలడం, నదులు ఉప్పొంగడం కొత్త కాదు. భౌగోళికంగా అత్యంత చురుకైన ఈ పర్వత ప్రాంతంలో ప్రకృతి తన సహజ స్వభావాన్ని ఎప్పటికప్పుడు చూపిస్తూనే ఉంటుంది. అయితే మారుతున్నది మరొకటి. గతంలో తక్కువగా మానవ వినియోగంలో ఉన్న సున్నితమైన ప్రాంతాల్లో ఇప్పుడు రహదారులు, వంతెనలు, నివాసాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పర్యాటక సదుపాయాలు వేగంగా పెరుగుతున్నాయి. అంటే ప్రమాదం కొత్తది కాకపోయినా, దానికి గురయ్యే మనుషులు, ఆస్తుల విస్తృతి పెరుగుతోంది.ఆగస్టు 26న నేపాల్‌లోని రాసువా ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరద ఈ మారుతున్న ప్రమాద స్వభావానికి తాజా హెచ్చరిక. ప్రాథమిక శాస్త్రీయ విశ్లేషణల ప్రకారం లాంగ్‌టాంగ్ లిరుంగ్ ప్రాంతంలో హిమనదితో సంబంధం ఉన్న భారీ మంచు-రాళ్ల కూల్చివేత చోటుచేసుకుంది. దాని ప్రభావంతో మంచు, రాళ్లు, మట్టి, నీరు భారీగా భోటేకోశీ-త్రిశూలీ నదీ మార్గంలోకి దూసుకొచ్చి ఆకస్మిక ప్రవాహాన్ని సృష్టించాయి. ఈ ఆకస్మిక ప్రవాహానికి రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇది సాధారణ వర్షాకాల వరద కాదు. ప్రమాదం నదిలో మొదలుకాలేదు. పర్వతంలో మొదలై నదిలోకి వచ్చింది. ఈ తేడానే విపత్తు నిర్వహణ విధానాన్ని సమూలంగా మార్చాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తోంది. ఈతరహా విపత్తులు భారత హిమాలయ ప్రాంతానికీ కొత్తేమీ కాదు. 2021లో ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో హిమ-శిథిల ప్రవాహం కారణంగా రిషిగంగ, తపోవన్ ప్రాంతాల్లో భారీ వరద సంభవించి జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 2023లో సిక్కింలోని దక్షి ణ లొనాక్ మంచు సరస్సు ఆకస్మికంగా పొంగిపొర్లడంతో తీస్తా నదిలో భారీ వరద వచ్చి మౌలిక వసతులకు తీవ్ర నష్టం కలిగింది. జోషిమఠ్ లో చోటుచేసుకున్న నేల కుంగుబాటు వంటి ఘటనలు పర్వత ప్రాంతాల భౌగోళిక సున్నితత్వాన్ని మరోసారి గుర్తు చేశాయి. ఇవన్నీ ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పర్వతాల ఎగువ ప్రాంతాల్లో జరిగే మార్పుల ప్రభావం దిగువన నివసించే ప్రజలు, మౌలిక వసతులపై తీవ్రంగా పడవచ్చు. సాధారణంగా వరదలను అంచనా వేయడానికి వర్షపాతం, నదీ నీటిమట్టం వంటి సూచికలను ఉపయోగి స్తాం. భారీ వర్షాలు కురిసి నదులు క్రమంగా ఉప్పొంగితే ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు కొంత సమయం దొరుకుతుంది. కానీ పర్వతం నుంచే ప్రమాదం మొదలైనప్పుడు లెక్కలు తారుమారవుతాయి. ఎత్తైన ప్రదే శంలో మంచు, శిథిలాలు ఒక్కసారిగా కదిలి నదిలోకి చేరితే ప్రవాహం క్షణాల్లో మారిపోతుంది. నదిలో ప్రమాదకరమైన మార్పు కనిపించే సమయానికి దిగువ ప్రాంతాల్లోని ప్రజ లకు ప్రతిస్పందించేందుకు లభించే సమయం అత్యంత పరిమితంగా ఉండవచ్చు. రాసువా ఘటనపై మొదట భూకంపం కారణమై ఉండవచ్చనే అనుమానాలు వచ్చాయి. అమెరికా భూగర్భ సర్వేసంస్థ చేసిన విశ్లేషణ ప్రకారంనమోదైన ప్రకంపనలు భారీ కూల్చివేతతోనే సంబంధం కలిగి ఉండవచ్చని సూచనలు లభించాయి. అయితే ఆ కూల్చివేతకు ఏదైనా భూకంపం ప్రేరణగా పనిచేసిందా అన్నది వేరే ప్రశ్న. ఇలాంటి సంక్లిష్ట ప్రకృతి ఘటనలకు ఒకే కారణాన్ని తొందరపడి ఆపాదించడం సరికాదు. హిమాలయాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, హిమనదులు వెనక్కి తగ్గ

డం, కొన్ని ప్రాంతాల్లో శాశ్వతంగా గడ్డకట్టిన నేల కరగడం వంటి మార్పులు పర్వత వాలుల స్థిరత్వాన్ని ప్రభావితం చేసే అవకాశాన్ని పెంచుతున్నాయి. అయితే రాసువా ఘటనకు వాతావరణ మార్పే ప్రత్యక్ష కారణమని నిర్ధారించడానికి ప్రస్తుతం తగిన ఆధారాలు లేవు.వాతావరణ మార్పు, భౌగోళిక నిర్మాణం, స్థానిక పరిస్థితులు ఇవన్నీ కలిసి ప్రమాద స్వభావాన్ని ప్రభావితం చేయవచ్చు. అందువల్ల గత అనుభవాల ఆధారంగా మాత్రమే భవిష్యత్తు ప్రమాదాలను లెక్కగట్టడం ఇక సురక్షి తం కాదు. పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు రహదారులు, విద్యుత్తు, ఆరోగ్యం, ఉపాధి అవస రం. పర్యాటకం, జలవిద్యుత్ ఈప్రాంతాల ఆర్థిక వ్యవస్థ లకు కీలకం. కాబట్టి హిమాలయాల్లో నిర్మాణాలను పూర్తిగా ఆపేయాలని చెప్పడం ఆచరణ సాధ్యం కాదు. అసలు సమ స్య నిర్మాణాల్లో లేదు, ప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకోకుండా నిర్మించడంలో ఉంది. అభివృద్ధి ఎక్కడ చేయాలన్నదే కాదు, ఎక్కడ చేయకూడదన్నది కూడా ప్రణాళికలో భాగం కావాలి. ఒక రహదారి లేదా జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రతిపాదించేటప్పుడు కేవలం నిర్మాణ స్థలాన్ని మాత్రమే కాకుండా, దాని ఎగువన ఉన్న మొత్తం పర్వత ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. హిమనదుల్లో మార్పులు,మంచు సరస్సుల విస్తరణ, కొండచరియల ముప్పు, ఆకస్మిక శిథిల ప్రవాహాల అవకాశాలను ముందే అధ్యయనం చేయాలి. ఒకే లోయలో అనేక ప్రాజెక్టులు ఉన్నప్పుడు వాటిసంయుక్తపర్యావరణ ప్రభావం ఎంత అన్నది కూడా విశ్లేషించాలి. ఒక్కో ప్రాజెక్టు విడిగా సురక్షి తంగా కనిపించినా, మొత్తం లోయపై వాటి కలిపిన ప్రభావం భిన్నంగా ఉండవచ్చు. పర్యావరణ ప్రభావ అంచనా అనేది ప్రాజెక్టు ప్రారంభంలో ఒకసారి ఇచ్చి ముగిసిపోయే ప్రక్రియగా ఉండకూడదు. పదేళ్ల కాలం లో హిమనది వెనక్కి తగ్గవచ్చు, కొత్త మంచుసరస్సు ఏర్ప డవచ్చు, కొండ వాలు అస్థిరంగా మారవచ్చు లేదా నదీ మార్గంలో మార్పులు రావచ్చు. అందువల్ల పర్వత ప్రాంతా ల్లో ప్రమాద అంచనాలను నిరంతరం నవీకరించే వ్యవస్థ అవసరం. ఒకసారి ఇచ్చిన అనుమతిని శాశ్వత భద్రతా ధ్రువీకరణగా చూడటం ప్రమాదకరం. ముందస్తు హెచ్చరిక వ్యవస్థల్లోనూ ఆధునిక మార్పులు రావాలి. వర్షపాతంతో పాటు ఉపగ్రహ చిత్రాలు, భూకంప సంకేతాలు, హిమనదు ల పర్యవేక్షణ, మంచు సరస్సుల స్థితి, నదీ ప్రవాహాల సమాచారాన్ని ఒకే వ్యవస్థలోకి తేవాలి. ప్రమాదం నదిలో కనిపించే దశకు చేరుకునేలోపే, అది పర్వతంలో మొదలైన దశలో గుర్తించే సామర్థ్యాన్ని పెంచాలి. అయితే సాంకేతికత మాత్రమే ప్రాణాలను రక్షి ంచదు. హెచ్చరిక అందిన వెంటనే ప్రజలు ఎక్కడికి వెళ్లాలి? ఏ మార్గంలో వెళ్లాలి? అత్యవసర పరిస్థితుల్లో ఎవరు నాయకత్వం వహించాలి? వంటి ప్రశ్న లకు ముందుగానే సమాధానాలు సిద్ధంగా ఉండాలి. తరలిం పు మార్గాలు, సురక్షి త ప్రాంతాలు, స్థానిక స్పందనా బృం దాలు, అత్యవసర ఆశ్రయాలు క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉం డాలి. స్థానిక యంత్రాంగం బలంగా లేకపోతే అత్యాధునిక హెచ్చరిక వ్యవస్థలు సైతం పరిమిత ప్రయోజనమే ఇస్తా యి. హిమాలయాల్లో పుట్టే నదులకు దేశాల సరిహద్దులు తెలియవు. ఎగువ ప్రాంతంలో సంభవించే హిమనదీ మార్పులు, మంచు సరస్సుల ఆకస్మిక విసర్జనలు, కొండచరియలు దిగువ ప్రాంతాలను ప్రభావితం చేయగలవు. అందుకే భారత్, నేపాల్, చైనాల మధ్య హిమనదులు, మంచు సరస్సులు, నదీ ప్రవాహాలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులపై వేగవంతమైన సమాచార మార్పిడి అత్యవసరం. విపత్తు ముప్పును తగ్గించడంలో ఈ సహకారం దౌత్యపరమైన అంశం మాత్రమే కాదు, ప్రాణరక్షణకు సంబంధించిన కార్యాచరణ. హిమాలయాలను మనిషి స్థిరపరచలేడు. పర్వతం కూలడాన్ని ఆపలేడు.కానీ ఆ పర్వతం కింద ఏంనిర్మించాలి, ఎంతమేరకు విస్తరించాలి, ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించాలి, విపత్తు వచ్చినప్పుడు ప్రజలను ఎలా రక్షి ంచాలి అన్నది మానవ ప్రణాళికపైనె ఆధారపడి ఉంది. ప్రకృతిని అర్థం చేసుకోకుండా సాగే అభివృద్ధి దీర్ఘకాలంలో నిలవదు. అదే సమయంలో అభివృద్ధిని పూర్తిగా ఆపేయ డం కూడా పరిష్కారం కాదు. హిమాలయాల్లో ఇకపై ప్రతి పెద్ద ప్రాజెక్టు ముందు ఎక్కడ నిర్మించగలం?" అనే ప్రశ్నతో పాటు ఎక్కడ నిర్మించకూడదు? అనే ప్రశ్న కూడా ఉండాలి. ప్రకృతి

పోషకాహార జాగ్రత్తలతో ఆరోగ్య భద్రత

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి మించిన సంపద లేదు. పోషకాహారమే మన ఆరోగ్యానికి పునాది. దేహమనే దేవాలయానికి ఆరోగ్యకర వాతావరణమే పరమ పవిత్రం. మనం తినే ప్రతి ఆహారం మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మంచి ఆహారం తీసుకున్నపుడు ఆరోగ్య భాగ్యం, చెడు ఆహారం తీసుకున్నపుడు రోగం కలుగుతుంది. పోషకాహారమే ప్రజారోగ్యానికి ఆధారంగా నిలుస్తుంది. అనారోగ్యాలు కుటుంబాల ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా నిలుస్తాయి. ఆరోగ్యకర పౌర సమాజమే జాతి సమగ్రాభివృద్ధికి వెన్నెముక అని తెలుసుకోవాలి. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతానికి పోషకాహార లోపాలు శాపంగా మారుతున్నాయి. పేదరికం,నిరుద్యోగం, అవిద్య, అవగాహనలేమి లాంటివి పోషకాహారలోప సమస్యలకు కారణం అవుతున్నాయి. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఎదుగుతున్న భారతదేశంలో పోషకాహార లోపాలు బెడద అధికంగా కనిపిస్తున్నది. ప్రజలకు పోషకాహార విలువలను వివరించడానికి, పోషకాల పట్ల అవగాహన కల్పించడానికి, జీవనశైలి మార్పులను సూచించడానికి, పోషక విలువ గూర్చి తెలుపడానికి, ప్రభుత్వాలబాధ్యతను తట్టిలేపడానికి ప్రతి ఏటా 01 నుంచి 07 సెప్టెంబర్‌వరకు ప్రపంచవ్యాప్తంగా జాతీయ పోషకాహార వారోత్సవాలు (నేషనల్ న్యూట్రీషన్ వీక్) పాటించడం కొనసాగుతున్నది. 1975లో అమెరికాలో ప్రారంభమైన జాతీయ పోషకాహార వారోత్సవాలను 1982లో భారత మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ కూడా ఆచరించడానికి నిర్ణయించింది. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్యంపట్ల అవగాహన, పోషకాహార విద్య, అనువైన జీవనవిధానం, పరిసరాలపరిశుభ్రత, సురక్షి త తాగునీరు, పోషకాహారలోపం వల్ల కలిగే దుష్ప్ర భావాలు లాంటి అంశాలను ప్రచారం చేయడం జరుగు తుంది. 2026 జాతీయ పోషకాహార వారోత్సవాల ఇతివృత్తంగా డిస్కవర్ ది పవర్ ఆఫ్ న్యూట్రిషన్ (పోషకా హారం శక్తిని ఆవిష్కరిద్దాం) అనే అంశాన్ని తీసుకొని ప్రచా రం చేయడం జరుగుతోంది. అధిక జనాభా,పేదరికం,నిరు ద్యోగం, నిరక్షరాస్యత కలిగిన దేశంలో పోషకాహార సమ స్యలు ఉత్పన్నం కావడం సర్వసాధారణం.తినడానికిరెండు పూటల తిండి దొరకడమే కష్టం అయిన వేళ పోషకాహార లభ్యత కష్టమే. రెండు ముద్దల పచ్చడి మెతుకులు తినడా నికి అలవాటు పడిన జనానికి ఆరోగ్య సమస్యలు రావడం అతి సహజమే. ఎంత తిన్నాం అనే విషయం కన్న, ఏం తిన్నామన్నదే ప్రధానమని తెలుసుకోవాలి.మనం తినే ఆహారంలో స్థూల సూక్ష్మ పోషకాలు,విటమిన్లు, ప్రోటీన్లు,పిండి పదార్థాలు, ఆరోగ్యకర కొవ్వులు ఉండే విధంగా జాగ్రత్త పడితేనే కుటుంబ ఆరోగ్యం బాగుంటుంది. మనం తినే ప్లేటులో అధికంగా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలి. చక్కెరలు, ఉప్పు,హానికారక

వెయ్యి రోజుల ప్రజాపాలన విజయాలు, వైఫల్యాలు!

కొలను వెంకటేశ్వర రెడ్డి

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భం ఇది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని చెబుతోంది. మరోవైపు, హామీల అమలు,ఆర్థిక పరిస్థితి, వ్యవసాయం, ఉద్యోగాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ప్రభుత్వం తన పాలనను విజయాలుగా ప్రస్తావిస్తున్న 147అంశాలకే పరిమితం కాకుండా, ఆ పథకాల ప్రభావం ప్రజల జీవితాల్లో ఎంతవరకు కనిపించింది? ఎక్కడ ప్రభుత్వం విజయవంతమైంది?ఎక్కడ లోపాలు మిగిలాయి? అనే ప్రశ్నలను పరిశీలించాల్సిన సమయం ఇది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజల దైనందిన జీవితంపైప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. ప్రత్యేకంగా ఈ పథకాలు ప్రభు త్వం సాధించిన ముఖ్యమైన సంక్షేమ విజయాలుగా చెప్ప వచ్చు. అయితే, ఈపథకాల దీర్ఘకాలిక ఆర్థిక భారం ఎంత? వాటి వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పడుతున్న ప్రభావం ఏమి టి? అన్నది కూడా సమాంతరంగా పరిశీలించాల్సినఅంశమే. దీర్ఘకాలంగా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామకాలు కొంత ఆశ కలిగించాయి. వేలాది ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు నియామక ప్రక్రియలు, డీఎస్సీ వంటి పరీక్షలు ప్రభుత్వం చేపట్టిన ప్రధాన చర్యల్లో ఉన్నా యి. ఉద్యోగాల సంఖ్య కంటే నియామక ప్రక్రియలో పారదర్శకత, పరీక్షల నిర్వహణలో నాణ్యత, నోటిఫికేషన్‌నుంచి నియామకం వరకు నిర్దిష్ట కాలపట్టిక ఉండటం మరింత కీలకం. ఈఆఫీస్, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు, భూభారతి వంటి కార్యక్రమాలు పరిపాలనను సులభతరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరాన్ని తగ్గించి, సేవలను ప్రజల మొబైల్ ఫోన్లకు చేరువ చేయడం డిజిటల్ పాలనలో మంచి పరిణామం. అయితే డిజిటల్ సేవలు అందుబాటులో లేని గ్రామీణ, వృద్ధ, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్న ప్రజలకు ప్రత్యామ్నాయ సేవావ్యవస్థ కూడా సమర్థంగాఉండాలి. అలాగే కులగణన, ఎస్సీ ఉపవర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదనలు వంటిఅంశాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైనరాజకీయ అడుగులుగా నిలిచాయి. అయితే వీటి అమలు న్యాయపరమైన సవాళ్లను అధిగమిస్తూ, అన్ని వర్గాల ఆమోదంతో ముందుకు సాగడం ప్రభుత్వానికి కీలక పరీక్ష. సంక్షేమ పథకాలు కొనసాగించడంతో పాటు మూలధన వ్యయం,మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగాల సృష్టికోసం అవసరమైన పెట్టుబడులు పెట్టడం ప్రభుత్వానికి పెద్ద సవాలు. ప్రజలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన, తరచూ నవీకరించే సమాచారం అందించడం ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచు

తుంది. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉద్యోగ క్యాలెండర్,గృహ నిర్మాణం తదితర అంశాలు కీలకమైనవి. ప్రభుత్వం అనేక హామీలను అమలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ,ప్రతిపక్షాలు మాత్రం కొన్ని హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శిస్తున్నాయి. అలాగే ఉద్యోగ నియామకాల్లో పరీక్షల నిర్వహణ, కోర్టు వివాదాలు, నోటిఫికేషన్లలో జాప్యం వంటి అంశాలు యువతలో అసంతృప్తికి కారణం కాకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా రైతుల సమస్యలు ప్రభుత్వ పనితీరుకు కీలకమైన కొలమానం. యూరియా, విత్తనాల సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పంటల కొనుగోలు అనంతరం రైతులకు చెల్లింపుల విషయంలో అప్పుడప్పుడు ఎదురవుతున్న సమస్యలు ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అంశాలు. రైతుకు పంట పండించడం ఎంత ముఖ్యమో, అవసరమైన సమయంలో ఎరువు,విత్తనం లభించడం,పంటకు గిట్టుబాటు ధర రావడం, అమ్మిన పంటకు సమయానికి డబ్బుఅందడం అంతేముఖ్యం. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పనితీరును ప్రకటనలతో కాకుండా, రైతుపొలంలో కనిపించే మార్పులతోనే కొలవాలి. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు,ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా చేపడుతున్న చర్యలకు ఒక వర్గం నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. మరోవైపు, నిర్మాణాల కూల్చివేతలు, మధ్యతరగతి కుటుంబాల ఆస్తులపై ప్రభావం, న్యాయపరమైన అంశాలపై విమర్శలు కూడా వచ్చాయి. మూసీ పునరుజ్జీవనం కూడా హైదరాబాద్ భవిష్యత్తుకు అవసరమైన భారీ ప్రాజెక్టుగా ప్రభుత్వం చెబుతోంది. కానీ అభివృద్ధి పేరుతో నివాసితుల పునరావాసం, పరిహారం, జీవనోపాధి వంటి అంశాలను విస్మరించకూడదు. ప్రాజెక్టు ఎంత గొప్పదైనా, దానివల్ల ప్రభావితమయ్యే కుటుంబాల కన్నీళ్లపై అభివృద్ధి నిర్మించకూడదు.ముందుగా సమగ్ర పునరావాసం, పరిహారం, ప్రత్యామ్నాయ నివాసం కల్పించి, ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవడం మానవతా దృక్పథంగా ఉంటుంది. తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది.పెట్టుబడుల ఒప్పందాలు రాష్ట్ర భవిష్యత్తుకు ఆశాజనకమైన సంకేతాలే. కానీ అవగాహన ఒప్పందాలు కుదరడం ఒక దశ మాత్రమే. ఎన్ని కంపెనీలు వాస్తవంగా తెలంగాణలో పెట్టుబడి పెట్టాయి? ఎన్ని పరిశ్రమలు ప్రారంభమయ్యాయి?ఎంతమంది స్థానికులకు ఉద్యోగాలు వచ్చాయి?ఎంత పెట్టుబడివచ్చింది? ఈ ప్రశ్నలకు సమాధానాలే పెట్టుబడుల విజయాన్ని నిర్ణయిస్తాయి. అలాగేకేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు,ప్రాజెక్టులు, అనుమతులు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు విజయం సాధించింది అన్నదికూడా చర్చనీయాంశమే.ముఖ్యమంత్రి ఢిల్లీపర్యటనల సంఖ్యకంటే, వాటి ద్వారా తెలంగాణకు వచ్చిన ప్రయోజనాలే ప్రజలకు ముఖ్యం.వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనను ఒకే రంగుతో అంచనా వేయడంసరైనది కాదు. ప్రజలకు సంక్షేమం, యువతకు ఉద్యోగాలు కావాలి, రైతుకు భరోసా కావాలి.వ్యాపారికి స్థిరమైన వాతావరణం కావాలి. పెట్టుబడిదారుడికి నమ్మకం, రాష్ట్రానికి ఆర్థిక క్రమశిక్షణ కావాలి. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత సాధించగలిగితేనే వెయ్యిరోజుల పాలనకు నిజమైన అర్థం ఉంటుంది. ప్రభుత్వం చెప్పే విజయాలు ఒక వైపు, ప్రతిపక్షాలు చేసే విమర్శలు మరోవైపు కానీ అంతిమంగా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పే ప్రభుత్వ పనితీరుకు అసలు కొలమానం. వెయ్యిరోజులు పూర్తయ్యాయి ఇక మిగిలింది ఫలితాల కాలం. ప్రజలు ప్రశ్నిస్తారు, ప్రభుత్వం సమాధానం

ప్రజావాక్కు

చక్కర ధరలను నియంత్రించాలి

ప్రస్తుతం దేశంలో చక్కెర ధరలు చుక్కలను చూపిస్తున్నాయి.నెలరోజుల్లోనే దాదాపు 30శాతం ఎగిసిన రిటైల్ రేటు ప్రస్తుతం సగటున కేజీ 63 రూపాయల స్థాయికి చేరింది. చెక్కరను ఇథనాల్ తయారీకి మళ్లించడం వల్లే ప్రస్తుత కొరత ఏర్పడిందన్న విమర్శలు కూడా ఒక ప్రక్క నుండి వస్తున్నాయి. చెక్కర ఉత్పత్తిలో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న భారత్ దాదాపు పదేళ్ళ తర్వాత దిగుమతుల బాట పట్టింది. వచ్చే రెండు నెలల్లో వరుస పండుగలు వివాహాల సీజన్‌దగ్గర పడుతుండటంతో చెక్కరకు డిమాండ్ పెరగవచ్చును.అలాగేఇళ్లల్లో వినియోగంతో పాటు స్వీట్లు, బేకరీలు, పానీయాలు ఇతర ఆహార ఉత్పత్తుల తయారీలోనూ చెక్కరఅవసరం పెరుగుతోంది. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే చెక్కర ధరల నియంత్రణకు చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు పాత ధరకే చెక్కర లభించేలా చర్యలు చేపట్టాలి.

- దాసం వెంకటరెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా

బొగ్గు లారీల వేగానికి కళ్లెం వేయరా?

భూపాల్‌పల్లి, మల్హర్‌రావు మండలం తాడి చర్ల బొగ్గు గనుల నుండి ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్‌లకు వెళ్ళే బొగ్గు లారీలు కాటారం భూపాల్ పల్లి పరకాల ద్వారా రైల్‌నిలయం అయిన ఉప్పల్ వరంగల్‌కి వెళ్తాయి.అలాగే మణుగూరు,భద్రాద్రిపవర్ ప్లాంట్ ప్రధాన రహదారిపై బొగ్గులారీలు వస్తున్నాయంటే ప్రజలుహడలిపోతున్నారు.ఈ రెండుమార్గాలలో లారీల దూకుడు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఎప్పుడుఏప్రమాదం పొంచి ఉందో అనే ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మణుగూరులో అంతర్గతంగా బొగ్గును సరఫరా చేసే లారీల దూకుడుకుతోడు మణుగూరు ఓసీ, ఓసీ2 నుంచి బొగ్గునుతరలించే టిప్పర్లఅతివేగం మిగతా వాహన దారులకు ప్రాణ సంకటంగా మారుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

అందమైన బంధం

ఒకప్పుడు ఉత్తరాల కోసం వెయ్యికళ్లతో ఎదురుచూసే వారు కోకొల్లలు. దూర తీరాలను చేర్చేదారాలు ఈ ఉత్తరాలు అంటే అతిశయోక్తికాదు. పోస్ట్ అన్నకేకతో, పరుగునవచ్చి లెటర్ అందుకొని చదివితేగాని మనస్సు కుదుట పడదు. తీపి, చేదు,వార్తలు కలగూరగంపలా ఉంటాయి. మాటలకన్నా చదవడంలోనే ఎంతో హాయి ఉంటుంది.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

తీరప్రాంతంలో తాటిచెట్లు

ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువగా సుదీర్ఘ సముద్రతీర ప్రాంతముంది. ప్రకృతి విపత్తులు తుఫానులు ఎక్కువ సంభవించినపుడు ఉప్పునీరుతో, హోరుగాలులు వీచడం వలన తీరప్రాంతం ఎక్కువగా కోతకు గురై చుట్టుపక్కల భవనాలకు, వ్యవసాయ భూములకు,మత్స్యకార నివాసాలకు తీవ్ర ధన, ప్రాణ నష్టాలను కలుగుజేస్తుంది. ఈవిపత్తుల నివారణకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి తీరప్రాంతంవెంట తాటివనాలను నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం. దీనికి భూలోక కల్ప వృక్షమని పేరుంది.ఇతర చెట్లేమైనా పెంచితే ఆ పరిసరాల్లో సాగు కష్టం. కానీ తాటిచెట్లు ఎత్తుగా ఉండడం వల్ల ఏ పంటకూ నష్టం వాటిల్లదు. ఏ మొక్కను పెంచాలన్నా రోజూ నీళ్లుపోయాలి. కానీ వీటికి నీళ్లఅవసరమే లేదు. ఏ జంతువూ తినదు. అగ్ని ప్రమాదాల సమస్య లేదు. చెట్టును కొట్టేసినా ప్రతిభాగం ఉపయుక్తమే.

- డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

అప్పడే పార్లమెంటు భవనం కురుస్తుంది?

బ్రిటీష్ కాలం నాటి కట్టడాలు ఈనాటికి చెక్కుచెదరకుండా ఉన్నాయి.మరి మనవాళ్లు కట్టినకట్టడాలు ఆరునెలలకే బీటలు వారుతున్నాయి. వెయ్యి కోట్లరూపాయలతో అత్యంత ఆధునికంగానిర్మించిన మన నూతనపార్లమెంటు భవనం ప్రారంభం జరిగి సంవత్సరం అవుతుంది. బేతాళ మాంత్రికులచే ప్రారంభంచేయించారు.ఇప్పుడు వర్షానికి పైనుండి నీరు కారుతుంటే కింద బకెట్లు పెట్టి నీళ్ల పట్టుకుంటున్నారు.మోడీగారూ 150 కోట్ల దేశప్రజలకు అవమానంగా ఉంది. కోట్లాది రూపాయలతో నిర్మించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ కూడా అప్పుడే ప్లాట్‌ఫారంమీద నీళ్లు కురుస్తున్నాయి.అంతేకాదు వేలకోట్ల రూపాయలతో రైల్వే స్టేషన్లు అన్ని పునర్నిర్మాణం చేస్తున్నారు. అవి కూడా అంతేనా అనే అనుమానంగా ఉంది. టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందింది. మరి అత్యంత ముఖ్యమైన పార్లమెంటు భవననిర్మాణంలో ఆటెక్నాలజీ, ఆనాణ్యత ఏమైనది?

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

ప్రకృతిని ఆరాధించాలి

మానవ జీవితంలో ఆయురారోగ్యాలతో కూడిన జీవితం గడపాలంటే స్వచ్ఛమైనగాలి,చాలా మెరుగైన పాత్ర పోషిస్తుంది. నిరంతరం మొక్కలు నాటుతూ ప్రకృతిని కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందింపజేయాలి. మొక్కలను పెంచితే అవి అందరి జీవితాలను పెంపొందింపజేస్తాయి. విరివిగా మొక్కలు నాటుదాం.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

1-9Pg5.qxd:1-9Pg5.qxd 1/1/02 5:59 AM Page 1

నేపాల్‌లో కుప్పకూలిన భారీ హిమానీనదం

డ్రోన్ వీడియోలో రికార్డయిన ప్రళయ దృశ్యాలు



కాఠ్మాండు, ఆగస్టు 31: హిమాలయ పర్వత శ్రేణుల్లోని లాంగ్‌టాంగ్ లిరుంగ్ శిఖరం వద్ద ఓ భారీ హిమానీనదం, దాని కిందఉన్న రాతి పొరలు సహా కుప్పకూలింది. ఈ ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ ఘటన కారణంగానే గత వారం నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో భీకర వరదలు సంభవించి వందలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

చైనాకు చెందిన ఒకఫొటోగ్రాఫర్ సుమారు 7,200 మీటర్ల ఎత్తు నుంచి ఈ విపత్తును తన డ్రోన్ కెమెరాలో చిత్రీకరించారు. భారీ మంచు ఫలకం, రాళ్లతోకూడిన పర్వత భాగం ఒక్కసారిగా విరిగి పడటం, ఆ తర్వాత పర్వతాల నుంచి దట్టమైన ధూళి మేఘాలు పైకి లేవడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. విరిగిపడిన భాగం సుమారు 1,200 మీటర్ల దిగువనఉన్న లోయలో పడటంతో మంచు, రాళ్లు, బురదతో కూడిన ఉప్పెన సృష్టించింది. ఈ ప్రళయం కారణంగా ఆగస్టు 26న భోటేకోశి, త్రిశూలి నదులు ఉగ్రరూపం దాల్చి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ వరదల వల్ల నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో వందలాది మంది మరణించగా, వేలాది మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో ఎక్కువ మంది నేపాల్‌కు చెందినవారే. శాటిలైట్ చిత్రాలు, భూకంప డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు, 'లాంగ్‌టాంగ్ లిరుంగ్ ఉత్తర భాగంలో భారీ స్థాయిలో మంచు, రాళ్లు విరిగిపడటమే వరదలకు కారణంఅని తేల్చారు. హిమానీనదం కూలినప్పుడు భూకంప లేఖినిపై 5.2 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయని వెల్లడించారు. హిమాలయాల్లో ఇలాంటి విపత్తులు ఇటీవలి కాలంలో తరచుగా జరుగుతున్నాయని, ఎత్తైన ప్రదేశాల్లోని అస్థిరమైన మంచు, రాళ్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

నేపాల్ సహాయ నిధికి సద్గురు రూ.కోటి విరాళం

హిమాలయ ప్రాంతంలో విపత్తులను ఎదుర్కొనేందుకు భారత్,చైనా, పాకిస్థాన్, నేపాల్, భూటాన్‌తో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ ప్రతిపాదించారు. రాజకీయ సరిహద్దులకు అతీతంగా ఈ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నేపాల్ వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు రూ.కోటి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కాఠ్మండులో నిర్వహించిన 'ఇన్ సాలిడారిటీ విత్ నేపాల్' కార్యక్రమంలో సద్గురు జగ్గీ వాసుదేవ్ మాట్లాడారు. నేపాల్-టిబెట్ సరిహద్దులో ఇటీవల సంభవించిన భారీ వరదలతో వేలాది మంది గల్లంతయ్యారని తెలిపారు. మృతుల సంఖ్య కూడా భారీగా ఉండే అవకాశం ఉందన్నారు. విపత్తు సమయంలో చైనా వైపు గ్యిరోంగ్ ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఉన్న ఇషా సంస్థకు చెందిన కైలాశ్ యాత్రలో పాల్గొన్న 77 మంది ఆచూకీ ఇంకా లభించలేదని చెప్పారు.

నేపాల్ వైపుఉన్న ముగ్గురు ఇషా వాలంటీర్లు కూడా గల్లంతైనట్లు తెలిపారు. హిమాలయ పర్వతాలకు దేశాల సరిహద్దులు తెలియవని సద్గురు అన్నారు. పర్వత ప్రాంతాలను ఒకే పర్యావరణ వ్యవస్థగా భావించి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపాదిత హిమాలయ బోర్డును ఆలస్యం చేయకుండా ఏర్పాటు చేయాలని కోరారు. రాజకీయ పాలనలు వేర్వేరుగా ఉన్నా.. హిమాలయాల పరిరక్షణ విషయంలో దేశాల మధ్య సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో 933 మంది వర్కర్లు మిస్సింగ్

నేపాల్ వరదల్లో పలు జల విద్యుత్తు కేంద్రాలు కొట్టుకుపోయాయి. అయితే అక్కడ ఉన్న టన్నెల్స్‌లో వందల సంఖ్యలో కార్మికులు చిక్కుకున్నట్లు గుర్తించారు. బురద సునామీవల్ల ఆ టన్నెల్స్ అన్నీ మూసుకుపోయాయి. అయితే రసువా జిల్లాలోని త్రిశూలీ 3ఏ హైడ్రోపవర్ సైట్ వద్ద ఉన్న టన్నెల్‌లో సుమారు 933 మంది కార్మికులు ఇరుక్కున్నట్లుతెలుస్తోంది. వారిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఆ టన్నెల్స్‌లోకి వెళ్లేందుకు చాలా కంట్రోల్డ్ బ్లాస్టింగ్ చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు ఆ బ్లాస్టింగ్ చేపట్టారు. టన్నెల్ యాక్సెస్ కోసం ఆ బ్లాస్ట్ చేసినట్లు తెలుస్తోంది. హైడ్రోపవర్ సైట్ వద్ద ప్రధాని ఆదేశాల ప్రకారం గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొన్నది.

జెసిబిల ద్వారా సుమారు 10 మీటర్ల గొయ్యిను ఓ ప్రదేశంలో తొవ్వారు. బురద, రాళ్లతో నిండిన ప్రదేశాన్ని నేపాలీ ఆర్మీ శుభ్రం చేస్తున్నది. త్రిశూలీ 3ఏ టన్నెల్‌లోకి ప్రవేశించేందుకు క్లీనింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఓ టన్నెల్ నుంచి శుక్రవారం 191 మందిని, శనివారం మరో టెన్నెల్ నుంచి 88 మందిని రక్షించినట్లు నేపాల్ డిజాస్టర్ ఏజెన్సీ పేర్కొన్న విషయం తెలిసిందే. టన్నెల్స్ నుంచి సురక్షితంగా బయటకు వచ్చిన వారు.. టన్నెల్స్‌లో మరింత మంది సజీవంగా ఉన్నట్లు చెప్పారు.

టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ కోసం విదేశీ బృందాలు కూడా రంగంలోకి దిగాయి. హైడ్రోపవర్ ప్రాజెక్టుల వద్ద ఉన్న టన్నెల్స్‌ను లొకేట్ చేసి, వాటిల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

రసువాగాధీ హైడ్రోపవర్ ప్రాజెక్టులో ఆర్మీ సిబ్బంది వెళ్లారు. కానీ ఎవర్నీ గుర్తించలేకపోయారు. డ్రోన్ల సాయంతో టన్నెల్స్‌ను పరీక్షిస్తున్నారు. అప్పర్ త్రిశూలీ 1, త్రిశూలీ 3ఏ, త్రిశూలీ 3బీ టన్నెల్స్‌లోనూ సెర్చ్ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి. భారత్, చైనా, దక్షిణ కొరియాకు చెందిన రెస్క్యూ బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. సాంకేతిక అంశాల్లో చాలా సాయం కావాల్సి ఉంటుందని నేపాల్ ప్రభుత్వం పేర్కొన్నది. మృతదేహాల డిఎన్ఏ గుర్తింపు కూడా కష్టమైన పని అని పేర్కొంటున్నారు.

అమెరికాలో వరద బీభత్సం

20 మందికి పైగా గల్లంతు

వాషింగ్టన్, ఆగస్టు 31: అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ నేషనల్ పార్కులో ఆకస్మిక వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. బ్రైట్ ఏంజెల్ క్రీక్‌లో శనివారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో 20 మందికిపైగా గల్లంతైనట్లు సమాచారం. ఉధృత ప్రవాహం కారణంగా.. పాదచారుల వంతెనలు, పెద్ద బండరాళ్లు, లోహ నిర్మాణాలు, ఇతర శిథిలాలు కొలరాడో నదిలోకి కొట్టుకుపోయాయి. వరద ప్రవాహం కారణంగా క్రీక్ రూపమే పూర్తిగా మారిపోయిన దృశ్యాలు విడియోల్లో కనిపిస్తున్నాయి. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతం నుంచి ఫాంటమ్ రాంచ్‌లో ఉన్న 62 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలపై అధికారిక సమాచారం వెలువడలేదు. అయితే భారీ వర్షాల కారణంగా మరిన్ని ఆకస్మిక వరదలు, శిథిలాల ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు బ్రైట్ ఏంజెల్ క్యాంప్‌గ్రౌండ్, ఫాంటమ్ రాంచ్‌వ నార్త్ కైబాబ్ ట్రైల్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేయడంతోపాటు కొలరాడో నదిపై రాఫ్టింగ్ యాత్రలను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

ఇక పార్కులు, నైట్ క్లబ్స్‌లోనూ మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు!

చైనా సంచలన నిర్ణయం

బీజింగ్, ఆగస్టు 31: చైనాలో వివాహాల సంఖ్య అంతకంతకూ క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో వివాహ ప్రక్రియను సులభతరం చేసేందుకు చైనాలోని స్థానిక అధికారులు ప్రసూతి ఆస్పత్రులు, బ్యాంకులు, నైట్‌క్లబ్‌ల వంటి ప్రదేశాల్లో వివాహ రిజిస్ట్రేషన్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్టు' వెల్లడించింది. క్విక్సీ పండుగ సందర్భంగా ఈ వినూత్న ప్రయత్నాన్ని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని లింజీ జిల్లాలోని ప్రసూతి, శిశు సంక్షరణ ఆస్పత్రి ప్రాంగణంలో ప్రారంభించారు. ఇదేవిధంగా టియాంజిన్‌లోని పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ ఆఫ్ చైనా శాఖ గత నెలలో వివాహ నమోదుసేవలను అందించిన మొదటి బ్యాంకుగా నిలించింది. అలాగే గ్వాంగ్ జౌ బైయున్ అంతర్జాతీయ విమానాశ్రయం తాజాగా వివాహ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం ప్రారంభించింది. షాంఘైలోని ఒక నైట్ క్లబ్ స్థానిక పౌర అధికారులతో సర్టిఫికేషన్ వేడుకలను నిర్వహించింది. ఇక చైనాలోని జంటలు మెట్రోస్టేషన్లు, పబ్లిక్ పార్కులు, చారిత్రక దేవాలయాలలో కూడా వివాహాలు చేసుకోవచ్చు. దేశంలో జనాభా సంక్షోభం తలెత్తుతున్న దృష్ట్యా చైనా ఈ నిర్ణయం తీసుకుంది.

నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు రద్దు చేయండి

సుప్రీంకోర్టును కోరిన కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 31: నీట్ పేపర్ లీకేజీని వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలో దాడికి పాల్పడ్డ నిందితులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు కొట్టివేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించాలని కోరింది. నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద సిజెపి ఆధ్వర్యంలో ఆందోళన జరిగిన సంగతి తెలిసిందే. ఈ నిరసన ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులపై భద్రతాదళాలు దాడిచేయగా.. పోలీసులు, భద్రతా బలగాలపై ఆందోళనకారులు దాడి చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో పలువురికి గాయాలయ్యాయి. భారీ ఆస్తి నష్టం జరిగింది. దీంతో ఈ దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఢిల్లీతోపాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఆందోళనల్లో కూడా అనేక మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, సిజెపి ఆందోళన విరమించే సమయంలో కేంద్ర ప్రభుత్వం యువతపై నమోదైన కేసుల్ని తొలగిస్తామని, ఎఫ్ఐఆర్‌లో రద్దు చేస్తామని ప్రభుత్వం హామీఇచ్చింది. ఇదిజరిగి నెలరోజులు అవుతున్నా.. ఇంకా ఎఫ్ఐఆర్‌లు రద్దుకాలేదు. దీంతో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోని కారణంగా సెప్టెంబర్ 5న సిజెపి ఆధ్వర్యంలో ఢిల్లీలో మరో ర్యాలీ జరగనుంది. ఈనేపథ్యంలో ముందుగానేస్పందించిన కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తనకున్న అపరిమిత అధికారాన్ని ఉపయోగించి, నిందితులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం కోరింది. సుప్రీంచీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ముందు ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మంగళవారమే ఈ కేసు విచారణ చేపట్టాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన జస్టిస్ సూర్యకాంత్.. ఈ కేసు విచారణ అంత త్వరగా చేపట్టడం అత్యవసరమా అని ప్రశ్నించారు. దీనికి మెహతా బదులిస్తూ ఈ విషయంలో ఇరుపక్షాలు రాజీ కుదుర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, ఆందోళనకారులు కలిసి ఈ అంశంపై ఏకాభిప్రాయానికి వస్తామంటే తమకేం అభ్యంతరం లేదని కోర్టు తెలిపింది. ఈ కేసు విచారణను సెప్టెంబర్ 1, మంగళవారానికి వాయిదా వేసింది.

సింధు జలాల ఒప్పందం

మధ్యవర్తిత్వ కోర్టు తీర్పును తోసిపుచ్చిన భారత్

న్యూఢిల్లీ, ఆగస్టు 31: సింధు నదీ జలాల ఒప్పందంపై హేగ్‌లోని అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కోర్టు వెలువరించిన తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దేశ సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు చెప్పే అధికారం ఆ కోర్టుకు లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ సోమవారం ఒక ఘాటైన ప్రకటన విడుదల చేసింది. ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రపంచ బ్యాంకు ఈ మధ్యవర్తిత్వ కోర్టును చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిందని భారత్ ఆరోపించింది.

ఈ కోర్టును తాము ఎన్నడూ గుర్తించలేదని, దాని విచారణకు కూడా హాజరు కాలేదని తేల్చి చెప్పింది. "ఈ మధ్యవర్తిత్వ కోర్టుకు మా సార్వభౌమ నిర్ణయాల్లో జోక్యం చేసుకునే అధికారం ఏమాత్రం లేదు. ఇప్పుడు గానీ, భవిష్యత్తులో గానీ ఆ కోర్టు తీర్పులు మా చర్యలపై ఎలాంటి ప్రభావం చూపవ్వు అని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు కొనసాగినంత కాలం ఈ ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని భారత్ స్పష్టం చేసింది. తాజా తీర్పుతో తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, దేశీయంగా చేపడుతున్న జల ప్రాజెక్టులపై దీని ప్రభావం ఏమాత్రం ఉండదని పునరుద్ఘాటించింది.

రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

డెహ్రాడూన్, ఆగస్టు 31: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కార్యక్రమం జరిగిన ప్రదేశంలో నిర్వహించిన ఓ మతపరమైన కార్యక్రమానికి కులం రంగు పులిమారంటూ వచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. కులాల మధ్య విద్వేషాన్ని పెంచడం, మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉద్దేశ పూర్వకంగా వ్యవహరించడం వంటి అభియోగాలపై భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలోని నిబంధన లను కూడా కేసులోచేర్చారు. జవహర్‌నగర్‌కు చెందిన అమిత్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఆయన శ్రీరామ్ సేన ధర్మార్థ సేవాన్యాస్ సభ్యుడిగా ఉన్నారు.

హల్ద్వానీలో జరిగిన 'శుద్ధి కార్య క్రమం, పరిశుభ్రత కార్యక్రమ్మంలో తాను పాల్గొన్నానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 29నఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో రాహుల్‌చేసిన వ్యాఖ్యలు వాల్మీకిసామాజిక వర్గం మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపించారు. శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న వారిని అంటరానితనాన్ని పాటించే వారిగా, దళిత వ్యతిరేకులుగా రాహుల్ చిత్రీకరించారని అమిత్‌కుమార్ ఆరో పించారు. తాను ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తినని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ లతో పాటు వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. దీనికి ఖర్గే కులానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

పెట్రోల్‌లో ఇథనాల్ శాతమెంత?

సుప్రీంకోర్టులో పిల్... విచారణకు నో

న్యూఢిల్లీ, ఆగస్టు 31: పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఇథనాల్ శాతం ఎంతో తప్పనిసరిగా వెల్లడించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది. న్యాయవాది ఎన్.కె. గోస్వామి సుప్రీంకోర్టులో ఈ పిల్ దాఖలు చేశారు. పెట్రోల్ నాజిళ్లపై, జారీ చేసే రశీదులపై ఇథనాల్ శాతాన్ని స్పష్టంగా ముద్రించాలని ఆయనకోరారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్‌కు ఏయే వాహనాలు అనుకూలంగా ఉంటాయో తెలిపే అధికారిక డేటాబేస్‌ను ఏర్పాటు చేయాలనిఅభ్యర్థించారు. ముఖ్యంగా 2023 కంటే ముందు తయారైన పాత వాహనాలకు ఇ20 (20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్) వాడకం వల్ల తలెత్తే సమస్యల నుంచి రక్షణ కల్పించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ఈ పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ప్రసన్న బి.వరాళేలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి ఈ పిటిషన్‌ను వ్యతిరేకించారు. ఇది ఒక 'ప్రాక్సీ పిటిషన్' అని, ఇదే తరహా వ్యాజ్యాన్ని 2025 సెప్టెంబర్‌లోనే సుప్రీంకోర్టు కొట్టివేసిందని ఆయన గుర్తుచేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ పిటిషన్‌పై తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ, పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించవచ్చని పేర్కొంది.

'సర్' పేరుతో జనాభా తగ్గిస్తున్నారా?

ఎన్నికల సంఘం తీరుపై ఆప్ అధినేత కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ఓటర్ జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ ద్వారా దేశ జనాభాను ఎన్నికల సంఘం తగ్గిస్తున్నదని ఢిల్లీ మాజీ సిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. దీంతో జనాభా పెరుగుదల గురించి ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఢిల్లీ ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 47 లక్షలకు పైగా ఓటర్ల పేర్లను ఇసి తొలగించడంపై కేజ్రీవాల్ స్పందిస్తూ, దేశ రాజధానిలోని సుమారు 1.5 కోట్ల మంది ఓటర్లలో 47 లక్షల పేర్లు గల్లంతయ్యాయని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపైనా పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

'జనాభా పెరుగుదల గురించి ప్రభుత్వం ఆందోళన చెందకూడదు. ఎందుకంటే 'సర్' ప్రక్రియ ద్వారా దేశ జనాభాను 140 కోట్ల నుంచి 50 కోట్లకు ఎన్నికల సంఘం తగ్గించగలద్దు అని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

'నిజమైన శత్రువు ఎవరో గుర్తించండి'

ముస్లిం దేశాలకు ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా లేఖ

టెహ్రాన్, ఆగస్టు 31: పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా.. ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఇస్లామిక్ ప్రపంచానికి కీలక సందేశాన్ని ఇచ్చారు. ముస్లిం దేశాలు, ముఖ్యంగా గల్ఫ్ ప్రాంత దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పక్కనబెట్టి.. ఏకమవ్వాలని సూచించారు. నిజమైన శత్రువులు ఎవరో గుర్తించి వారికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని ఆయన తన అధికారిక టెలిగ్రామ్ ఖాతా ద్వారా ఈ లిఖితపూర్వక ప్రకటనను విడుదల చేశారు.

ముస్లిం దేశాల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే..

ఇస్లామిక్ దేశాల మధ్య సఖ్యత, సహకారం, ఐక్యత లేకపోవడం వల్లే పశ్చిమాసియా ప్రాంతంలో నిరంతరం ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని మొజ్తబా ఖమేనీ ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే పాలస్తీనా తీవ్రమైన నిస్సహాయ స్థితికి దిగజారిందని, అంతులేని వ్యథకు గురైందని పేర్కొన్నారు. 'తెలిసో తెలియకో, ఉద్దేశపూర్వకంగానో లేక అనుకోకుండానో ముస్లిం సమాజంలో ఘర్షణలకు, విభేదాలకు కారణమయ్యే ప్రతి ఒక్కరూ ఇస్లాం శత్రువుల ప్రణాళికలకే సహకరిస్తున్నారు. గల్ఫ్ దేశాలు ఇస్లాం జెండా నీడన ఐక్యంగా ఉంటే శత్రువులు వారి భూభాగాలపై కన్నేసేవారా?' అని ఆయన ప్రశ్నించారు. గల్ఫ్ పాలకులంతా తమ అసలైన శత్రువులైన అమెరికా, ఇజ్రాయెల్‌ను స్పష్టంగా గుర్తించి.. వారి కుట్రలను అర్థం చేసుకుని ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు.



ఇరాన్ పౌరులు, అధికారులకు కీలక సూచన

కేవలం పొరుగు దేశాలకే కాకుండా.. ఇరాన్‌లోని ప్రజలు, అధికారులు కూడా తమ మధ్య ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఖమేనీ సూచించారు. సామాజిక సమైక్యతను దెబ్బతీసే ఏ చర్య అయినా నిషేధించదగినదని ఆయన తేల్చి చెప్పారు. యుద్ధం, సుదీర్ఘ ఆంక్షలు, అమెరికా నౌకాదళ దిగ్బంధనం వల్ల తలెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకోవడానికి దేశంలో ఉత్పత్తిని పెంచాలని, ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో డాలర్ వాడకాన్ని విడతల వారీగా తగ్గించాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ యేడాది ఫిబ్రవరి 28న యుద్ధ ప్రారంభంలో తండ్రి అలీ ఖమేనీ మరణించిన తర్వాత మొజ్తబా ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయ కుడిగా బాధ్యతలు చేపట్టారు. అయితే బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు గడుస్తున్నా.. ఆయన ఇప్పటివరకు ఒక్కసారి కూడా బహిరంగంగా కనిపించలేదు. ఆయనకు సంబంధించిన ఎలాంటి ఆడియో లేదా విడియో దృశ్యాలను అధికారులు విడుదల చేయకపోవడం గమనార్హం.

సంక్షిప్త వార్తలు

టపాసుల పరిశ్రమలో పేలుడు: ఏడుగురు మృతి

లక్నో, ఆగస్టు 31: ఉత్తర ప్రదేశ్‌లోని ఒక టపాసుల పరిశ్రమలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. కౌశంబి జిల్లాలోని టపాసుల పరిశ్రమలో పేలుడు సంభవించి ఏడుగురు మరణించారు. 24 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా మెజిస్ట్రేట్ అమిత్‌పాల్ శర్మతోపాటు సిఐ శివాంగ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు దగ్గరుండి పరిస్థితిని సమీక్షి ంచారు.

సింగర్ హత్య.. ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు షూటర్లు మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 31: హరియాణా సింగర్, యూట్యూబర్ అంకిత్ బాల్యన్ హత్య కేసులోని ఇద్దరు ప్రధాన నిందితులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని షామ్లీ పరిధిలో కైరానా రోడ్డు వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సోనేపట్‌కు చెందిన మోహిత్(22), సుమిత్(24) తప్పించుకునేందుకు పోలీసులపై కాల్పులు జరపగా, పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. గాయపడ్డ ఇద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. వీరిపై రూ.50 వేల చొప్పున రివార్డు ఉంది. ఆగస్టు 26న జిమ్ వద్ద అంకిత్‌పై 18 రౌండ్ల కాల్పులు జరిపి హతమార్చిన విషయం తెలిసిందే.

సిజెపి ర్యాలీపై ఆంక్షలకు సుప్రీంకోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31: కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) సెప్టెంబర్ 5న ఢిల్లీలో తలపెట్టిన ర్యాలీపై ఆంక్షలు విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సెప్టెంబర్ 12-13 తేదీల్లో జరిగే బ్రిక్స్ సదస్సు ముగిసే వరకూ ఈ ర్యాలీని నిలువరించాలని దాఖలైన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. అవాంఛనీయ ఘటనలు జరుగుతాయని భావించేందుకు బలమైన కారణాలేమీ లేవని కోర్టు స్పష్టం చేసింది.

ఆర్మీకి మేజర్ రిషభ్ గుడ్‌బై

న్యూఢిల్లీ, ఆగస్టు 31: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వెంటే కనిపించే ఎడిసి మేజర్ రిషభ్ సింగ్ ఆర్మీకి గుడ్‌బై చెప్పారు. నేషనల్ క్రష్‌గా పేరొందిన ఆయన ముందస్తు రిటైర్మెంట్ తీసుకోవడం నెట్టింట వైరల్‌గా మారింది. 12 యేళ్లు సైన్యంలో చేసిన ఆయన వ్యక్తిగత కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 2014లో ఎన్‌డిఎలో చేరిన ఆయన 4 పారా స్పెషల్ ఫోర్సెస్‌లో బలిదాన్ బ్యాడ్జ్ సాధించారు. 2021 రిపబ్లిక్ పరేడ్‌లో జాట్ రెజిమెంట్‌ను నడిపించి 2023లో ఎడిసిగా ఎంపికయ్యారు. ఆయన సడెన్‌గా తప్పుకోవడం చర్చకు దారితీసింది.

వరదల్లో కోటిన్నర నగదు, బంగారం స్వాధీనం

ఖట్మాండు, ఆగస్టు 31: నేపాల్‌లోని త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న ఓ గ్రామీణ బ్యాంకు నుంచి భారీ మొత్తంలో నగలు, ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బురదతో నిండిన వరద పోటెత్తిన ఘటనలో త్రిశూలీ దుంగేలో ఉన్న అగ్రికల్చర్ డెవలప్మెంట్ బ్యాంక్ బ్రాంచ్ ధ్వంసమైంది. ఆకస్మిక వరదలతో ధ్వంసమైన ఆ ప్రాంతంలోని బ్యాంకు నుంచి లాకర్లను తీసేందుకు సుమారు 8 గంటల ఆపరేషన్ చేపట్టారు. ఆ బ్యాంకు శిథిలాల కింద ఉన్న లాకర్లను ఎట్టేకేలకు చేజిక్కించుకున్నారు. వివిధ లాకర్లలో ఉన్న సుమారు రూ.1.5 కోట్ల నగదు, సుమారు 50 కోట్ల విలువైన బంగార ఆభరణాలను బ్యాంకు ఆఫీసర్లు స్వాధీనం చేసుకున్నారు.

నేపాల్‌కు కేపాప్ స్టార్ లీ నో భారీ విరాళం

కాఠ్మాండు, ఆగస్టు 31: నేపాల్‌ను అతలాకుతలం చేస్తున్న వరద బాధితులను ఆదుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ప్రముఖ దక్షి ణ కొరియా పాప్ (కేపాప్) బ్యాండ్ 'స్ట్రే కిడ్స్' సభ్యుడు లీ నో తన ఉదారతను చాటుకున్నారు. వరద సహాయక చర్యల నిమిత్తం 100 మిలియన్ల కొరియన్ వన్ లు (భారత కరెన్సీలో సుమారు రూ.69 లక్షలు) విరాళంగా ప్రకటించారు. 'వరల్డ్ విజన్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ విరాళాన్ని అందించారు.

1-9Pg6exHMNWJQE.qxd:1-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1

పిఎం ఎఫ్ఎంఇ అమలులో విజయనగరం జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు

న్యూఢిల్లీలో డీఆర్‌పీ శ్రీనివాసరావుకు అవార్డు

అభినందించిన జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విజయనగరం, ఆగస్టు 31 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల పథకంను సమర్థవంతంగా అమలు చేస్తూ గణనీయమైన ప్రగతి సాధించినందుకు జిల్లా యంత్రాంగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఆహార శుద్ధిరంగాన్ని మరింత విస్తరించడంతో పాటు సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు ప్రోత్సాహం అందించేందుకు అమలు చేస్తున్న పీఎం ఎఫ్ఎంఈ పథకంలో విశేష కృషి చేసిన డీఆర్‌పీ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ నెయ్యిగాపుల శ్రీనివాసరావు విజయనగరం జిల్లా నుంచి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను సన్మానించి అవార్డు అందజేశారు. గత సంవత్సరం పీఎం ఎఫ్ఎంఈ పథకం అమలులో 100 శాతం ఫలితాలు సాధించడం ద్వారా విజయనగరం జిల్లా ఈ జాతీయ స్థాయి గుర్తింపును సొంతం చేసుకోవడం విశేషమని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమంలో అవార్డుకు ఎంపికైన శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి అభినందించారు. పీఎం ఎఫ్ఎంఈ పథకం ద్వారా జిల్లాలోని సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం కల్పించి, రైతులు, మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి కె. చిట్టిబాబు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం, ఉద్యానశాఖ అధికారులు, డీఆర్‌పీల సమన్వయంతో పథకం అమలులో సాధించిన ప్రగతికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచిందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించం

ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

తిరుపతి,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు, సిబ్బంది వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో నిరక్ష ్యంల వహిస్తున్నారని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో అలసత్వం వహించే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. తిరుపతిలోని సంస్థ కార్పొ రేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 74 మంది విని యోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండికి విన్నవించారు. విని యోగదారుల విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్/ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎన్. శోభా వాలెంటీనా, సిహెచ్ రామచంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు శ్రీకాంత్, చక్ర పాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, హేమలత, లత, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

నేటి అర్ధరాత్రి నుంచి శ్రీ సత్యసాయి తాగునీటి కార్మికులు నిరవధిక సమ్మె

ఐదు నెలల బకాయిలు చెల్లించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు

అనంతపురం, ఆగస్టు 31: ప్రభాతవార్త బ్యూరో: ప్రజల దాహార్తిని తీర్చే శ్రీ సత్యసాయి మంచినీటి పథకం నిర్వహణలో కీలకమైన కార్మికులు సమ్మె బాట పట్టారు. ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన కలెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేసినా, ఇప్పటివరకు కలెక్టర్ కార్యాలయం, వాటర్ సప్లై బోర్డు నుంచి ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నేటి అర్ధరాత్రి నుంచి శ్రీ సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐదు నెలల బకాయి వేతనాలను చెల్లించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి వాటర్ సప్లై యూనియన్ కార్యదర్శి వన్నూరప్ప, కోశాధికారి శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, ఇమాములు, రామకృష్ణ, నడిపి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పార్ధసారధి

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు31,ప్రభాతవార్త: అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను సోమవారంనాడు ఏపి గృహనిర్మాణశాఖ మంత్రి కె.పార్ధసారధి శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా అతిధిగృహం వద్ద నుండి ఆలయ రాజాగోపురం వద్దకు చేరుకున్నారు.అక్కడ ఆలయ అధికారులు,అర్చకస్వాములు ఘన స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చేసుకున్నారు.తదుపరి ఆలయ ప్రాకారమండపంలో వేదపండింతులు వేధాశీర్వనం వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందజేసారు. అనంతరం ఆలయ అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సజీవ దహనం

గృహప్రవేశం చేసుకున్న నాలుగు రోజులకే విషాదం

సత్రవు జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆనందపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త: కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం ప్రారంభించిన యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నాలుగు రోజులకే ఘోర రోడ్డు ప్రమాదంలో సజీవ దహనమైన విషాద సంఘటన ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సత్తరువు జంక్షన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 28 ఏళ్ల పోలాకి అమర్నాథ్ పాత్రో అనే యువ ఇంజినీర్ మృతి చెందాడు. తాను నడుపుతున్న టాటా నెక్సాన్ కారు ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో కారు క్షణాల్లో మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. కారులో చిక్కుకున్న అమర్నాథ్ బయటకు రాలేక సజీవ దహనమయ్యాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా గునుపూర్‌కు చెందిన పోలాకి అమర్నాథ్ పాత్రో (28) తండ్రి మోహన్రావు పాత్రో. అమర్నాథ్ పాత్రో గతంలో హైదరాబాద్‌లోని టీసీఎస్ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసాడు. సుమారు మూడు నెలల క్రితం పరదేశిపాలెంలోని జగన్నాథ్ స్కై గార్డెన్స్ అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడు. ఆగస్ట్ 27న కొత్త ఇంట్లో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే నివాసం ఉంటున్నాడు.

స్నేహితులను కలుస్తానని వెళ్లి: ఆగస్ట్ 30న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో స్నేహితులను కలవడానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పిన అమర్నాథ్ కారును తానే నడుపుకుంటూ ఇంటి నుంచి బయలుదేరాడు. రాత్రి 12 గంటలు దాటినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి ప్రశాంతి పాత్రో కుమారుడికి ఫోన్ చేశారు. తాను దారిలో ఉన్నానని, త్వరలోనే ఇంటికి వస్తానని అమర్నాథ్ చెప్పాడు.అయితే రాత్రి సుమారు 2 గంటల సమయంలో మరోసారి ఫోన్ చేయగా అతని మొబైల్ స్విచ్ ఆఫ్ అయి ఉండటం కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. కొద్దిసేపటికే పోలీసుల నుంచి ప్రమాద సమాచారం రావడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆగస్ట్ 31వ తేదీ తెల్లవారుజామున సుమారు ఒంటి గంట సమయంలో అమర్నాథ్ కారు ఆనందపురం నుంచి పెందుర్తి వైపు సర్వీస్ రోడ్డులో ప్రయాణిస్తోంది. సత్తరువు జంక్షన్ వెయిట్ బ్రిడ్జి సమీపంలో అదే మార్గంలో ముందుగా వెళ్తున్న లారీని కారు వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టింది.ఢీకొన్న తీవ్రతకు కారు నుజ్జునుజ్జయి, వెంటనే మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. క్షణాల్లో మంటలు కారును చుట్టుముట్టడంతో అందులో చిక్కుకున్న అమర్నాథ్ బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రమాదాన్ని గమనించిన వారు కారులో ఉన్న వ్యక్తిని రక్షించేందుకు డోర్ తెరిచే ప్రయత్నం చేసినప్పటికీ, భారీగా ఎగిసిపడుతున్న మంటలు, ప్రమాద తీవ్రత కారణంగా సాధ్యం కాలేదు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ఉన్న వ్యక్తి కూడా తీవ్రంగా కాలిపోవడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అమర్నాథ్ తల్లి పోలాకి ప్రశాంతి పాత్రో, ఆమె భర్త, కుమార్తెతో పాటు ఇతర బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.అనంతరం కుటుంబ సభ్యులు భీమిలి మార్చురీకి చేరుకుని తీవ్రంగా కాలిపోయిన మృతదేహాన్ని పరిశీలిం చారు. మృతదేహాన్ని తమ కుమారుడు పోలాకి అమర్నాథ్ పాత్రోగా గుర్తించారు. మృతుడి తల్లి పోలాకి ప్రశాంతి పాత్రో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై పి. శివ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

అమర్నాథ్ పాత్రో (ఫైల్)

పదవీ విరమణ ఉద్యోగుల అనుభవాలు భవిష్యత్తు తరాలకు అమూల్య మార్గదర్శకాలు

టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: టిటిడిలో సుదీర్ఘకాలం అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల అనుభవాలు సంస్థకు ఎంతో విలువైనవని, వారి సేవానుభవాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అన్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టిటిడి ఉద్యోగుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 16 మంది పదవీ విరమణ ఉద్యోగులకు సామూహిక సన్మాన కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిటిడి ఇఒ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సేవానుభవాలు భవిష్యత్ తరాలకు విలువైన పాఠాలు అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉద్యోగులు తమ సేవా కాలంలో ఎదుర్కొన్న ముఖ్యమైన సంఘటనలు, సవాళ్లు, వాటిని అధిగమించిన విధానాలు, విధి నిర్వహణలో పొందిన అనుభవాలను నోట్ రూపంలో సిద్ధం చేసి సహచర ఉద్యోగులతో పంచుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉద్యోగుల నుంచి లభించే ఈ విలువైన జ్ఞానం భవిష్యత్తులో ఉద్యోగులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిం చేందుకు దోహదపడుతుందని తెలిపారు.టిటిడి ప్రత్యేక కార్యాచరణ ఉద్యోగుల పదవీ విరమణకు సంబంధించిన సర్వీస్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసి, వారికి రావాల్సి న అన్ని ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకున్నామని ఇఒ తెలిపారు. పదవీ విరమణ పొందే రోజే ఉద్యోగులకు అందాల్సి న అన్ని ప్రయోజనాలు వారి ఖాతాల్లో జమ అయ్యేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ (విద్య, ఆరోగ్యం) ప్రభల గోపీనాథ్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, ఆనందరాజు, గోవిందరాజు, పదవీ విరమణ పొందిన అధికారులు ఇఒ జయరామ్ నాయక్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పల్ వేణుగోపాల్ రెడ్డి, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న అనంతపద్మనాభ వ్రతం

తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి: ప్రతి సంవత్సరం భాద్రపద శుక్ల చతుర్దశి పవిత్రమైన రోజున తిరుమలలో అనంతపద్మనాభవ్రతం జరుపుకోవడం ప్రత్యేకత. సెప్టెంబర్ 25వతేదీ శుక్రవారం ఉదయం 6గంటలకు, ఆలయ పూజారులు వేద మంత్రాలను పఠిస్తూ చక్రత్తాళ్వార్‌ను శ్రీవారి ఆలయం నుండి వరాహ స్వామి ఆలయానికి వైభవంగా ఊరేగింపుగా తీసుకువస్తారు. తరువాత సుదర్శన చక్రానికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామి పుష్కరిణి పవిత్ర జలాల్లో చక్రత్తాళ్వార్‌ను నిమజ్జనం చేసి పవిత్ర స్నానం చేయిస్తారు. ఈ క్రతువుల అనంతరం చక్రత్తాళ్వార్‌ను తిరిగి తిరుమల ఆలయానికి తీసుకువెళ్తారు. సాధారణంగా ఆలయ పురోహితులు సంవత్సరంలో బ్రహ్మోత్సవాలు, ముక్కోటి ద్వాదశి, రథ సప్తమి అనంత పద్మనాభ వ్రతంతో సహా నాలుగు సందర్భాలలో చక్రత్తాళ్వార్‌కు పవిత్ర స్నానం చేయిస్తారు. శ్రీవారి ఆలయంలోని ప్రధాన దేవత పాదపద్మాల వద్ద, ఆలయ పురోహితులు వ్రత మహాత్మ్యాన్ని పఠించి అనంత పద్మనాభ వ్రతాన్ని నిర్వహిస్తారు.

తిరుపతి, విశాఖ జంతు ప్రదర్శనశాలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో నిర్వహణ

జూలలో జంతువుల దత్తతకు ముందుకు రావాలి: డిసిఎం పవన్

విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల, విశాఖపట్నంలోని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం జూ అధికారులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూ ప్రాంగణాలను మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడం, జంతువులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం, సందర్శకులకు మెరుగైన అనుభూతిని అందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కావాలని ఉప ముఖ్య మంత్రి సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా జంతువుల ఆవాస ప్రాంతాలు, సందర్శకుల మార్గాలు, ఉద్యానవనాలు, నీటి వనరులు, విశ్రాంతి ప్రాంతాలు, ఆహార పంపిణీ కేంద్రాలు, వ్యర్థాల సేకరణ ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. జూ పరిసరాల్లో వ్యర్థాల వర్గీకరణ, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, పచ్చదనం సంరక్షణ, పారిశుధ్య ప్రమాణాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. జంతు ప్రదర్శనశాలలు కేవలం వినోద కేంద్రాలు మాత్రమే కాకుండా, వన్యప్రాణుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ అవగాహనకు కేంద్ర బిందువులుగా నిలవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. క్రమం తప్పకుండా జూల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.విశాఖ జూలో అధునాతన ఇంక్యూబేషన్ పద్ధతిలో ఇటీవల 128 కొత్త జీవాలకు జన్మనిచ్చిన నేపథ్యంలో జీవ వైవిధ్య పరిరక్షణ చర్యలకు మద్దతుగా విశాఖతోపాటు తిరుపతి జూల్లో జంతువులను దత్తత తీసుకునేందుకు కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వన్యప్రాణుల సంరక్షణను ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలని కోరారు.

ఏసిబి వలలో పంచాయతీ కార్యదర్శి

రూ.8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

ఏసిబి అధికారుల అదుపులో ఇద్దరు

పోలీసుల అదుపులో నిందితులు, వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రసాద్ రెడ్డి

అనంతపురం క్రైమ్, ఆగస్టు 31 ప్రభాతవార్త: కొత్తగా ఇంటి నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న బాధితుడి నుండి లంచం తీసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి అవినీతి నిరోధక శాఖ అధికారులు వేసిన వలలో చిక్కుకున్నారు. బాధితుడి నుండి లంచం పుచ్చుకుంటున్న శానిటరీ వర్కర్ కంబగిరిపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు నందు ఉన్న ఓ టీ కేఫ్ నందు ఈ ఘటన జరిగింది. ఘటనకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి అందించిన వివరాల మేరకు ధర్మవరం పట్టణానికి చెందిన బోయ నాగేంద్రకు అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ నందు సర్వేనెంబర్ 122, 3 బీ నందు ప్లాట్ నంబర్ 21 లో నాలుగు సెంట్లు ప్లాట్ ఉందన్నారు. సదరు ప్లాట్ నందు కొత్తగా ఇంటికి నిర్మించేందుకు నాగేంద్ర పంచాయతీ కార్యాలయం నుండి అనుమతి తీసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇంటి నిర్మాణానికి సంబంధించి పంచాయతీ కార్యాలయం నుండి అప్రూవల్ మంజూరు చేసేందుకు సదరు పంచాయతీ కార్యదర్శి ఇనాయతుల్లా బాధితునికి రూ. 10వేలు లంచం డిమాండ్ చేశారు. బేరమాడి చివరకు రూ. 8 వేల రూపాయలు లంచంగా ఇచ్చేందుకు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో లంచం ఇచ్చేందుకు ఇష్టపడని బాధితుడు నాగేంద్ర వెంటనే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఇనాయతుల్లా నేరుగా తాను లంచం తీసుకోకుండా తన దగ్గర పనిచేస్తున్న శానిటరీ వర్కర్ కంబగిరికి డబ్బులు తీసుకోమని పురమాయించాడు.

దీంతో కళ్యాణదుర్గం రోడ్డు లోని ఓ టి కేఫ్ నందు బాధితుడు కంబగిరికి లంచం డబ్బులు నగదును అందిస్తుండగా అప్పటికే ప్రణాళిక రచించిన ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి నగదును స్వాధీనం చేసుకున్నారు. కంబగిరితో పాటు పంచాయతీ కార్యదర్శి ఇనాయ తులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఇరువురి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పి ప్రసాద్ రెడ్డి వివరిం చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని డిఎస్పి పిలుపునిచ్చారు.

పెరగని డైట్ ఛార్జీలు.. మారని మెనూ..

జూలై 8న పది శాతం పెంపుపై ప్రకటన

నెలన్నర దాటినా అమలు ఉత్తర్వులు ఎక్కడ?

పాత రేట్లతోనే డైట్ బిల్లులు మంజూరు

మార్కెట్ ధరలతో వార్డెన్లపై అదనపు భారం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో మాత్రం పాత రేట్లే కొనసాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది జూలై 8న ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల డైట్ చార్జీలను పది శాతం పెంచుతున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం నుంచి పెంపును అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఆ ప్రకటనకు నెలన్నర దాటుతున్నా.. కొత్త రేట్లను అమలు చేయడానికి అవసరమైన స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో అందుబాటులోకి రాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అన్ని సంక్షేమ హాస్టళ్లలో పాత డైట్ చార్జీల ఆధారంగానే బిల్లులు రూపొం దుతున్న పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలో ఎస్సీ 50, ఎస్టీ 5, బీసీ 55 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో మూడో తరగతి నుండి డిగ్రీ ఆపై వరకు దాదాపు 15,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు ప్రభుత్వము డైట్ చార్జెస్ చెల్లిస్తుంది. అందుకు ప్రత్యేక మెనూ కూడా ఏర్పాటు చేసి అమలు చేస్తుంది. 2023లో పెంచిన రేట్లే ఇప్పటికీ ప్రామాణికం. జీవో ఎంఎస్ నెంబర్ 8 సోషల్ వెల్ఫేర్ (ఎస్ డబ్ల్యూ ఈ డి) డిపార్ట్మెంట్ 2002-2023 ప్రకారం 2023 జూన్ 1 నుంచి డైట్ చార్జీలు పెంచారు. 3, 4 తరగతులు - నెలకు రూ.1,150 5 నుంచి 10 తరగతులకు నెలకు రూ.1,400, పోస్టు మెట్రిక్ హాస్టళ్లకు రూ.1,600 అనే డైట్ చార్జెస్ అమల్లో ఉన్నట్లు జిల్లా ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లు పేర్కొంటున్నాయి. అంటే ఏ ఏడాది జూలైలో ప్రకటించిన పది శాతం డైట్ చార్జెస్ పెంపు అమలుకు కొత్త ఉత్తర్వులు అవసరం. కేవలం మంత్రి వర్గ ఉప సంఘం ప్రకటన ఆధారంగా ట్రెజరీ స్థాయిలో కొత్త రేట్లకు బిల్లులు చెల్లించడం సాధ్యం కాదు; సంబంధిత శాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు/అమలు సూచనలు అవసరం. 2023లో అమల్లోకి వచ్చిన పై రేట్లపైనే పది శాతం పెంపు వర్తిస్తుందని భావిస్తే ప్రస్తుత రేటు పది శాతం పెంపు తర్వాత రూ.1,150,రూ.1,265,రూ1,400,రూ.1,540,రూ.1,6 రూ.1,760. అయితే ఇవి లెక్కల ఆధారంగా వచ్చే మొత్తాలు మాత్రమే కొత్త జీవో లో ప్రభుత్వం నిర్దేశించే రౌండింగ్/ప్రత్యేక రేట్లే తుది అమలు రేట్లుగా పరిగణించాలి.డైట్ చార్జీలతో పాటు విద్యార్థులకు నిర్దేశించిన మెనూను అమలు చేయాలని సంక్షేమ శాఖలు పేర్కొంటున్నాయి.

ప్రస్తుతం అన్ని హాస్టల్స్ లో ప్రస్తుతం ఉన్న మెనూను అమలు చేస్తున్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు ఎప్పుడు పెంచుతారు? అని హాస్టల్ వార్డెన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులను వివరణ అడగగా పది శాతం డేట్ చార్జెస్ పెంచుతున్నట్లు ఎలాంటి జీవో / ఉత్తర్వులు రాలేదు. అందువలన పాత డైట్ చార్జెస్ ప్రకారంగా డైట్ బిల్లులు మంజూరు చేసాం. త్వరలోనే డైట్ చార్జెస్ పెంచుతున్నట్లు జీవో వస్తుందన్నారు.

సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

హోం మంత్రి అనిత

నక్కపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాయకరావుపేట పర్యటన నేపథ్యంలో నక్కపల్లిలోని తన నివాసంలో ఎన్డీఏ కూటమి నాయకులతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సమావేశమయ్యారు. సీఎం పర్యటన ఏర్పాట్లు, జలహారతి కార్యక్రమం, ప్రజా సభ నిర్వహణపై నాయకులతో మంత్రి అనిత సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ముఖ్యంగా సీఎం పర్యటనలో రైతులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అందించే ప్రతిష్టాత్మక కార్యక్రమన్నారు. సీఎం పర్యటనను అధికారులు, నాయకులు సమన్వయంతో విజయవంతం చేయాలని మంత్రి అనిత అన్నారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో సీఎం సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు (తరువాయి 8వ పేజీలో)

ఒక్క వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి

నీడనిచ్చే మహావృక్షం

సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు

విలువలు లేని వికసిత్ భారత్.. వికసిత్ భారత్ కాదు

విశాఖ అభివృద్ధి మన బాధ్యత.. ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏ కార్యక్రమం చేయబోం

హరే కృష్ణ గోకుల్ ట్రస్ట్, ప్రేమ ఉదయం, ఏజ్ కేర్ ఫౌండేషన్ కార్యక్రమాల్లో మంత్రి నారా లోకేష్

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి లోకేష్

ఆనందపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:
ప్రేమ ఉదయం అండ్ ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలంలోని గంభీరం వద్ద నిర్వహించిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆలయాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో (తరువాయి 8వ పేజీలో)

రోశయ్యకు ఘన నివాళి..

'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్'గా కాంస్య విగ్రహం

రాజకీయ విలువలకు రోశయ్య మానవ రూపం..

ఆయన జీవితం భావితరాలకు పాఠం: మంత్రి లోకేష్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)
రాజకీయ విలువలకు మానవ రూపం, నిజాయతీకి నిలువెత్తు ప్రతిరూపం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కొనియాడారు. సోమవారం సిరిపురం సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రోశయ్య గారి విగ్రహాన్ని 'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్ 'గా పిలుద్దామని ప్రతిపాదించారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 'స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్'గా పిలుచుకుంటున్నామని, అదే విధంగా రోశయ్య గారిని తలచుకుంటే 'స్టేట్స్‌మన్' గుర్తుకు రావాలన్నారు.

వ్యక్తిగత విభేదాలకు దూరంగా.. రాజకీయ విలువలకు ప్రతిరూపంగా రోశయ్య జీవించారని లోకేష్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిజాయతీ, విషయ పరిజ్ఞానం, మాటల్లో మంచితనం, విమర్శల్లో పదును ఆయన ప్రత్యేకతలన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన సేవే శాశ్వతమని నమ్మిన వ్యక్తి రోశయ్య అని కొనియాడారు. అధికారం ఉన్నా అహంకారం చూపకుండా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారని తెలిపారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రోశయ్య మాట్లాడుతున్నప్పుడు అందరూ శ్రద్ధగా వినేవారని, ప్రభుత్వం-ప్రతిపక్షాల మధ్య ఆయన వారధిగా వ్యవహరించేవారని చెప్పారు. చంద్రబాబు, వైఎస్సార్ మధ్య రాజకీయ వాదోపవాదాలు తీవ్రంగా సాగిన సందర్భాల్లోనూ రోశయ్య జోక్యం చేసుకుని వాతావరణాన్ని చల్లబరిచేవారని గుర్తుచేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకున్న గొప్ప నాయకుడని అన్నారు.

నేటి తరానికి రోశయ్యే స్ఫూర్తి..

పల్లెటూరిలో సాధా రణ కుటుంబంలో జన్మించిన రోశయ్య ఎలాంటి (తరువాయి 8వ పేజీలో)

దివ్యాంగుల స్వయం సమృద్ధి, స్వతంత్ర జీవనానికి

ప్రోత్సాహం

ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్

వారి చేతుల మీదుగా 51 మంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త
దివ్యాంగుల స్వతంత్ర జీవనం, స్వయం సమృద్ధి, ఆత్మనిర్భరతను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత త్రిచక్ర మోటార్ వాహనాలను జిల్లాలోని 51 మంది దివ్యాంగులకు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ దివ్యాంగులకు స్వయం సమృద్ధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఒక్కో వాహనం (తరువాయి 8వ పేజీలో)

విశాఖలో ఏఐజీ హాస్పిటల్స్‌కు

శంకుస్థాపన

రూ.2 వేల కోట్ల పెట్టుబడి.. 9 వేల మందికి ఉద్యోగాలు

విశాఖపట్నం ఆగస్టు 31 ప్రభాతవార్త
విశాఖలో ప్రతిష్టాత్మక ఏఐజీ హాస్పిటల్స్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. ఆనందపురం మండలం ఎండాడలో నిర్మించనున్న ఆసుపత్రికి మంత్రి నారా లోకేశ్, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి కలిసి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ఏవీని వీక్షించారు. ఏఐజీ హాస్పిటల్స్ ప్రాజెక్టు కోసం ఐదేళ్లలో దశలవారీగా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో సుమారు 9 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురానున్నారు. రెండో దశలో మరో 350 పడకలను ఏర్పాటు చేసి మొత్తం సామర్థ్యాన్ని వెయ్యి పడకలకు పెంచనున్నారు. వైద్య సేవలతో పాటు శిక్షణ, పరిశోధన, రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఆసుపత్రిలో 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లతో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు విశాఖలోనే అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ తదితరులు పాల్గొన్నారు.

'సర్ 'ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ హెచ్చరిక

అక్టోబర్ 3న తుది ముసాయిదా ప్రచురణ వరకు అప్రమత్తంగా పనిచేయాలని నిర్దేశం

విశాఖపట్నం, ఆగస్టు 31ప్రభాత వార్త :
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అధికారులు మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నోటీసుల జారీ, హియరింగ్‌ల నిర్వహణ, క్లెయిమ్స్ పెండింగ్ తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 27 నుంచి 31 వరకు హియరింగ్ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ పురోగతి సాధించిన ఏఈఆర్‌వోలతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీఎల్‌వోలు, ఏఆర్‌వోలతో సమన్వయం చేసుకుని (తరువాయి 8వ పేజీలో)

పాయకరావుపేటలో

సీఎం చంద్రబాబు పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత

(నక్కపల్లి, ప్రభాతవార్త)
పాయకరావుపేటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా పాయకరావుపేటలోని పోలవరం ఎడమ కాలువ వద్ద నిర్వహించనున్న జలహారతి కార్యక్రమ ఏర్పాట్లను హోం మంత్రి అనిత పరిశీలించారు. అనంతరం పాయకరావుపేట మార్కెట్ యార్డు వెనుక ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి (తరువాయి 8వ పేజీలో)

లారీని వెనుకనుంచి ఢీకొట్టిన కారు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సజీవ దహనం

గృహప్రవేశం చేసుకున్న నాలుగు రోజులకే విషాదం

సత్రవు జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆనందపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:
కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితం ప్రారంభించిన యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నాలుగు రోజులకే ఘోర రోడ్డు ప్రమాదంలో సజీవ దహనమైన విషాద సంఘటన ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సత్తరువు జంక్షన్ (తరువాయి 8వ పేజీలో)

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

- **ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**
- **1600 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు**

నక్కపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త :
పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల సందర్భంగా నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'జలహారతి' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 2న అనకాపల్లి జిల్లా, పాయకరావుపేటలో పర్యటించనున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, తో పాటు ఉన్నతాధికారులతో కలిసి పర్యటన ప్రాంతాలలో సోమవారం సాయంత్రం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపా రు.1600 మందితో పకడ్బందీ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం సుమారు 1600 మంది సిబ్బందితో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భద్రతా సిబ్బంది కేటాయింపు 03 అదనపు ఎస్పీలు, 09 డీఎస్పీలు, 36 సీఐలు, 90 ఎస్ఐలు, 150 ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్లు, 427 మంది కానిస్టేబుళ్లు, 150 మంది మహిళా కానిస్టేబుళ్లు ,249 మంది హోంగార్డులు విధుల్లో పాల్గొంటారు అన్నారు. ప్రత్యేక రక్షణ విభాగాలు రోప్ పార్టీలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్స్, డాగ్ స్క్వాడ్ ,స్పెషల్ పార్టీ బలగాలను మోహరిస్తున్నారు.

పర్యటన షెడ్యూల్ వివరాలను తెలియజేశారు

పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అనంతరం పోలవరం ఎడమ కాలువ వద్ద జలహారతి పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం బహిరంగ సభ, పార్టీ కార్యకర్తల సమావేశం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు "విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించకుండా క్షేత్రస్థాయి అధికారు లంతా పరస్పర సమన్వయంతో పనిచేయాలి. హెలిప్యాడ్, సభా ప్రాంగణాలు, (తరువాయి 8వ పేజీలో)

వీఎంఆర్‌డీఏ ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త :
వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించారు. సోమవారం ఉదయం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో వీఎంఆర్‌డీఏ అదనపు కమిషనర్ దాట్ల కీర్తి పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత (తరువాయి 8వ పేజీలో)

సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

(7వ పేజీ తరువాయి)

తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, చైర్మన్ బాలాజీ, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం తదితరులు ఉన్నారు.

'సర్ 'ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

(7వ పేజీ తరువాయి)

వేగంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తక్కువ పురోగతి సాధించిన అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జారీ చేసిన నోటీసులకు ఎప్పటికప్పుడు హియరింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈఆర్వోలు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఏఆర్వోలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వర్తించాలని, నిర్లక్ష్యం, నిస్తేజాన్ని వీడాలని స్పష్టం చేశారు. అన్నింటినీ కలెక్టరే దగ్గరుండి పర్యవేక్షించాలనే భావన నుంచి అధికారులు బయటకు రావాలని, జిల్లా స్థాయిలోని ఉన్నతాధికారులు బాధ్యత తీసుకుని నాయకత్వం వహించాలని సూచించారు. ఈ సమీక్ష అనంతరం ప్రతి ఒక్కరూ 50 శాతానికి మించి పురోగతి సాధించేలా పనిచేయాలని ఆదేశించారు.

ఫారం--6, ఫారం--7 దరఖాస్తులపై దృష్టి

కొత్త ఓటర్ల నమోదుకు వచ్చిన ఫారం-6 దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారం-7 దరఖాస్తుల తాజా స్థితిని కూడా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్టోబర్ 3న తుది ముసాయిదా ప్రచురించే వరకు ఎవరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో విశ్రాంతి తీసుకునే పరిస్థితి ఉండకూడదని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, అప్పగించిన పనులను చురుగ్గా, బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, అదనపు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

(7వ పేజీ తరువాయి)

ముఖ్య మార్గాల్లో నిరంతరం తనిఖీలు చేపట్టాలి అని ఆదేశించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండి, పర్యటన ముగిసేవరకు నిరంతర నిఘా కొనసాగించాలి" అని జిల్లా ఎస్పీ సూచించారు.

ఏఎస్ఎల్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికా రులు పాల్గొనగా వారికి ఈ భద్రతా సమీక్షలో స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ అడిషనల్ డైరెక్టర్ కె.శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఆర్డీవోలు కె.వి.రామలక్ష్మి, వీ.వీ.రమణ, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, పరవాడ ఇన్చార్జి డీఎస్పీ బి.మోహన రావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ కె.రవికుమార్, ఇతర డీఎస్పీలు, సీఐలు బాల సూర్యారావు, వినోద్ బాబు, మురళి,గఫూర్, వెంకటనారాయణ, ధనుంజయ రావు, అశోక్ కుమార్, ఎస్సైలు పురుషోత్తం, సన్నీ బాబు,అలీ షరీఫ్ తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 37 వినతులు

జ్ఞానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 37 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల (ఎజిఎల్) మంజూరు, లైన్ షిఫ్టింగ్, అనధికార విద్యుత్ వినియోగానికి వంటి అంశాలు, రూఫ్‌టాప్ సోలార్, ప్రమాద పరిహారం, కొత్త విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ బిల్లులు, పోల్ షిఫ్టింగ్ తదితర ఫిర్యాదులు, వినతులను సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో పాటు వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా 9493681912 వాట్సాప్ నంబర్‌కు చాట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని సిఎండి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్, సీజీఎం పి.సోల్మన్ రాజు, జనరల్ మేనేజర్లు ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్, వి.వి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల షెడ్యూల్లో మార్పులు

జ్ఞానాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

విశాఖపట్నం నుంచి బయలుదేరుతున్న పలు రైళ్ల ప్రయాణాల్లో రీ షెడ్యూల్ చేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా విశాఖపట్నం నుండి రాజమండ్రి సోమవారం బయలుదేరాల్సింది. ఈరైలు రాత్రి 7:20 గంటలకు బయలుదేరింది. వాస్తవానికి ఈ రైలు 6:20 కి వెళ్లాల్సి ఉంది. విశాఖ నుంచి విజయవాడ రత్నాచల్ ఎక్స్ప్రెస్ మధ్యాహ్నం 12.55 గంటలకు బయలుదేరాల్సి ఉండగా మూడున్నరకు బయలుదేరింది.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆనందపురం, ఆగస్ట్ 31, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం, కుసులువాడ పంచాయితీ రేగానిగూడెం గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికు లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముకుంద పురం వైపు నుంచి నీల కుండీలు వైపు వెళ్తున్న మోటార్ బైక్‌ను ఎదురుగా వస్తున్నా కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి రోడ్డుపై తూలి పడడంతో తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం స్థానికులు అస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు పద్మనాభం మండలం రేవుడి జిల్లా పరిషత్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నట్టు తెలిసింది. పూర్తి వివరాలు తెలియ రాలేదు. పోలీస్ లు విచారణ జరుపుతున్నారు.

యారాడ బీచ్‌లో విషాదం

అలల్లో కొట్టుకుపోయిన యువకుడి శవం లభ్యం

గాజువాక, ఆగస్టు 31, ప్రభాతవార్త :

సరదాగా గడిపేందుకు సముద్ర తీరానికి వచ్చి అలల ఉధృతికి బలైన ఉత్తరప్రదేశ్ యువకుడి ఉదంతం విషాదాంతమైంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆవిరల్ సింగ్ (23) ఆదివారం యారాడ బీచ్‌ను సంద ర్శించారు. ఈ క్రమంలో సముద్రంలో స్నానానికి దిగగా, ఒక్కసారిగా వచ్చిన రాకాసి అలల ధాటికి కొట్టుకుపోయి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఆదివారం ఆచూకీ లభించలేదు. కాగా, సోమవారం ఉదయం రాజుగారి తోట సమీపంలో మత్స్యకారులకు నీటిపై తేలుతూ మృతదేహం కనిపించడంతో ఒడ్డుకు చేర్చి న్యూపోర్ట్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒక్క వ్యక్తి చేసిన దానం.. నేడు వేల మందికి నీడనిచ్చే మహావృక్షం

(7వ పేజీ తరువాయి)

అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కిచెన్‌ను పరిశీలించారు. హరే కృష్ణ వైకుంఠం కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణాని భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఆలయానికి సంబంధించిన ప్రత్యేక ఏవీని మంత్రి లోకేష్ తిలకించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్ ను నిర్వాహకులు సత్కరించారు.

అనంతరం ప్రేమ గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ నూతన కాలేజీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి, నూతన కాలేజీ భవనాలను పరిశీలించారు.

అనంతరం ఏజ్ కేర్ ఫౌండేషన్/స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ జెరియాట్రిక్ అండ్ పాలియేటివ్ కేర్ సెంటర్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. డోనర్ గ్యాలరీని సందర్శించారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ భవనంలోని 4వ అంతస్తు, 5వ అంతస్తును మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం సంస్థకు సహకరిస్తున్న ముఖ్య దాతలతో బోర్డ్‌రూమ్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ... దివంగత పద్మశ్రీ డాక్టర్ ఎస్.వి. ఆదినారాయణరావు గారు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఒక వ్యక్తి చేసిన దానం నేడు అనేక మందికి ఉపయోగపడే మహావృక్షంగా మారిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదినారాయణరావు గారి కుటుంబం సమాజ సేవ కోసం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ భూమిలో కాలేజీ, హరేకృష్ణ మిషన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం, వృద్ధుల సంరక్షణ కేంద్రం వంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

విలువలతో కూడిన విద్యే నిజమైన అభివృద్ధి

"సమాజంలో తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేసే పరిస్థితులు బాధాకరం. ఇటువంటి రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు అత్యాధునిక కేర్ సెంటర్ నిర్మించడం అభినందనీయం. నేను మీకు చేయగలిగింది ఒకటే. పిల్లలకు అంగన్‌వాడీ స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కేవలం విద్యను అందించడం కాకుండా విలువలు, నైతికతతో కూడిన విద్య అందించాల్సిన బాధ్యత విద్యాశాఖ మంత్రిగా నాపై ఉంది" అని అన్నారు.

విలువలు లేని వికసిత్ భారత్.. వికసిత్ భారత్ కాదు

"చాగంటి కోటేశ్వరరావుకి కేబినెట్ ర్యాంక్‌తో అడ్వైజర్ బాధ్యతలు అప్పగించినా, ఆయన ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు తీసుకోలేదని, పిల్లలకు విలువలు నేర్పే పుస్తకాలను రూపొందించి వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో అందించాలని మాత్రమే ఆయన కోరారు. 'అమ్మకి చెప్పలేని పని ఏదీ చేయొద్దు' అనే చాగంటి కోటేశ్వరరావు మాట ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా ఉండాలి" అని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

వృద్ధులకు గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలి

"వృద్ధులను గౌరవంగా చూసుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ అందిస్తోంది. వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆలోచన" అని పేర్కొన్నారు.

దాతల సేవలకు అభినందనలు

"సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించిన దాతలందరూ సమాజానికి మార్గదర్శకులు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం. పాలియేటివ్ కేర్ సెంటర్ రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదిగా నిలుస్తుంది. ఇది దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచేలా అందరం కలిసి పనిచేయాలి. సివిల్ సొసైటీ, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో ఈ ప్రాంగణం ఒక చక్కటి ఉదాహరణ. యువత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

విశాఖపట్నం అభివృద్ధి మన బాధ్యత

రాష్ట్ర విభజన తర్వాత విశాఖపట్నానికి ఎంతో చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. విశాఖ ఎకనామిక్ రీజియన్ దేశంలోనే తొలి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకనామిక్ రీజియన్‌గా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అన్నారు.

డేటా సెంటర్ల విషయంలో అపోహలు వద్దు

"ప్రజల ప్రయోజనాలకు, ప్రకృతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమం చేపట్టదు. అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పుడు వచ్చే అపోహలను తొలగించి ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. డేటా సెంటర్ల విషయంలో కూడా కొన్ని అపోహలు ఉన్నాయి. నేను వ్యక్తిగతంగా ఇంటెల్ డేటా సెంటర్‌ను పరిశీలించాను. విశాఖలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్ల విషయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తాం. నీటి వినియోగాన్ని తగ్గించే ఎయిర్ కూలింగ్ వంటి సాంకేతికతలకు ప్రాధాన్యం ఇస్తాం" అని అన్నారు.

దేశంలో విశాఖను నంబర్ వన్ సిటీగా నిలబెడతాం

"విశాఖపట్నం వేగంగా రూపాంతరం చెందుతోంది. ఏఐజీ హాస్పిటల్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. రెండేళ్లలో 650 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుంది. హైదరాబాద్‌ను చంద్రబాబు గారు అభివృద్ధి చేసిన విధంగా విశాఖపట్నం అభివృద్ధిలో కూడా ఒక కొత్త బెంచ్‌మార్క్ సృష్టించబోతున్నాం. విశాఖపట్నం నంబర్ వన్‌గా ఉండాలి. దేశంలోని మోడల్ సిటీల్లో ఒకటిగా విశాఖను అభివృద్ధి చేస్తాం" అని స్పష్టం చేశారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని, ప్రభుత్వం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రభుత్వం అన్ని విషయాల్లో పర్ఫెక్ట్ అని చెప్పడం లేదని, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని అవసరమైన చోట సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణు కుమార్ రాజు, ఫ్రీ పోలియో సర్జికల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ రొక్కమ్ శశి ప్రభ, విశాఖ హరే కృష్ణ మూవ్ మెంట్ అధ్యక్షులు నిస్కించన భక్త దాస, ఫౌండేషన్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ది స్టాట్యూ ఆఫ్ స్టేట్స్‌మన్'గా కాంస్య విగ్రహం

(7వ పేజీ తరువాయి)

రాజకీయ నేపథ్యం లేకుండా ఆచార్య ఎన్.జి.రంగా శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చారని లోకేష్ తెలిపారు. పల్లెటూరు నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన గొప్ప వ్యక్తిగా రోశయ్య నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రులు మారినా ప్రతి కేబినెట్‌లో కొనసాగిన ఆయన.. జీవితాంతం పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేశారని చెప్పారు. ఆస్తులు, రాజకీయ వారసత్వం లేకపోయినా కష్టం, క్రమశిక్షణ, విలువలు ఉంటే రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని రోశయ్య నిరూపించారని పేర్కొన్నారు. "రోశయ్య ఒక రాజకీయ పాఠశాల.. నేటి తరానికి ఆయనే స్ఫూర్తి" అని లోకేష్ అన్నారు.

రోశయ్య జీవిత చరిత్రపై మ్యూజియం ఏర్పాటు చేయాలి..

గొప్ప వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేయడం వారికి అందించే గొప్ప నివాళి అని, అయితే విగ్రహాల ఏర్పాటుతో కార్యక్రమం ముగించకూడదని మంత్రి సూచించారు. రోశయ్య జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, నష్టాలు, విజయాలు భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన జీవిత చరిత్రపై పుస్తకాలు, ప్రత్యేక వీడియోలు రూపొందించి యువతకు చేరువ చేయాలని సూచించారు. అంతేకాకుండా రోశయ్య జీవిత చరిత్రను తెలిపేలా ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య పెద్దలు కలిసి మ్యూజియం కోసం స్థలం ఏర్పాటు చేస్తే, కేవలం 18 నెలల్లో దాన్ని పూర్తి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దేశానికి అంకితం చేద్దామని అన్నారు. రోశయ్య జీవిత చరిత్ర, రాజకీయ విలువలు, సమాజ సేవపై పాఠ్యాంశాల్లో ఒక అధ్యాయం ఉండేలా చేసే బాధ్యత తనదేనని లోకేష్ తెలిపారు. అలాగే రోశయ్య అవలంబించిన రాజకీయ విలువలపై టీడీపీ క్యాడర్ శిక్షణలో ఒక అధ్యాయం పెట్టించే బాధ్యత ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుదని చెప్పారు. విశాఖలో రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, ఇంతటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

రోశయ్య కుటుంబసభ్యులతో ప్రత్యేక భేటీ

విగ్రహావిష్కరణకు ముందు రోశయ్య కుటుంబసభ్యులు పైడా కృష్ణ ప్రసాద్, పైడా రమాదేవి, పైడా మౌర్య, కొణిజేటి శివసుబ్బారావు, కేఎస్ఎన్ మూర్తితో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సమాజ శ్రేయస్సు కోసం రోశయ్య చేసిన త్యాగాలు, అందించిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో సీఎం చంద్రబాబు పర్యటన

(7వ పేజీ తరువాయి)

పాల్గొననున్న ప్రధాన వేదికను కూడా పరిశీలించి, సభా ప్రాంగణ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకువచ్చే ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమం నిలుస్తుందని అన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జలహారతి కార్యక్రమం, బహిరంగ సభ, ప్రధాన వేదిక, భద్రత, పార్కింగ్, ప్రజల రాకపోకలు తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని మంత్రి అనిత అన్నారు. ఈ పరిశీలనలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదితర అధికారులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏ ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరణ

(7వ పేజీ తరువాయి)

అధికారులతో మాట్లాడారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారులు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని సూచించారు. శాఖాపరంగా తీసుకున్న చర్యల వివరాలను నిర్దేశించిన గడువులోగా అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌కు రెండు వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఎస్టేటు అధికారి దయానిధి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

50వ వార్డులో నార్త్ జోనల్ కమీషనర్ సైకిల్ పర్యటన

మాధవధార, ఆగష్టు 31, ప్రభాతవార్త :

జీవీఎంసీ నార్త్ జోన్ కమిషనర్ బొడ్డేపల్లి రాము సోమవారం మాధవధారలో సైకిల్‌పై పర్యటించారు. క్లాప్ వాహనాల పనితీరును పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ప్రతిరోజూ ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని వ్యాపారస్థులకు సూచించారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన ప్రతి సోమవారం సైకిల్‌పై విధులకు హాజరవుతున్నారు.సానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్,సూపర్ వైజర్ చిరంజీవి ఉన్నారు.

జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా కె. రమేష్ బాధ్యతల స్వీకరణ

కమిషనర్ కేతన్ గార్గ్‌కు జాయినింగ్ రిపోర్టు సమర్పణ

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ-స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు)గా కె. రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును సమర్పించారు. అనంతరం కమిషనర్‌కు పూల మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవోఆర్‌టీ నంబర్ 1096, తేదీ 27-08-2026 ఉత్తర్వుల మేరకు అదనపు సంచాలకులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఏడీఎంఏ)గా పనిచేస్తున్న కె. రమేష్ జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఎస్‌జీఎస్‌డబ్ల్యూ)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె. రమేష్‌కు కమిషనర్ కేతన్ గార్గ్ అభినందనలు తెలియజేశారు.

దివ్యాంగుల స్వయం సమృద్ధి, స్వతంత్ర జీవనానికి ప్రోత్సాహం

(7వ పేజీ తరువాయి)

సుమారు రూ.1.02 లక్షల విలువ కలిగి ఉంటుందని తెలిపారు. విశాఖ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు 60 వాహనాలు మంజూరు కాగా, ప్రస్తుతం 51 మంది అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇంకా అర్హులైన దివ్యాంగులు ఉంటే విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారులను లేదా స్థానిక ఎమ్మెల్యేలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హత ఉన్న దివ్యాంగులు ఎవరైనా మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి కూడా త్రిచక్ర మోటార్ వాహనాలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గడుపూటి నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం దివ్యాంగుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. నియోజకవర్గానికి 10 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 1,750 మోటార్ స్కూటీలను దివ్యాంగులకు అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇళ్ల కేటాయింపు, సుమారు 370 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో మూడు చక్రాల మోటార్ వాహనాలను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. 2025-26 సంవత్సరానికి విశాఖ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు 60 వాహనాలు మంజూరు కాగా, 79 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో అర్హత కలిగిన 51 మందిని జిల్లా ఎంపిక కమిటీ ఎంపిక చేసిందన్నారు.

లారీని వెనుకనుంచి ఢీకొట్టిన కారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సజీవ దహనం

(7వ పేజీ తరువాయి)

సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 28 ఏళ్ల పోలాకి అమర్నాథ్ పాత్రో అనే యువ ఇంజినీర్ మృతి చెందాడు. తాను నడుపుతున్న టాటా నెక్సాన్ కారు ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో కారు క్షణాల్లో మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. కారులో చిక్కుకున్న అమర్నాథ్ బయటకు రాలేక సజీవ దహనమయ్యాడు.

పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా గునుపూర్‌కు చెందిన పోలాకి అమర్నాథ్ పాత్రో (28) తండ్రి మోహన్రావు పాత్రో. అమర్నాథ్ పాత్రో గతంలో హైదరాబాద్‌లోని టీసీఎస్ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసాడు. సుమారు మూడు నెలల క్రితం పరదేశిపాలెంలోని జగన్నాథ్ స్కై గార్డెన్స్ అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడు. ఆగస్ట్ 27న కొత్త ఇంట్లో గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే నివాసం ఉంటున్నాడు.

స్నేహితులను కలుస్తానని వెళ్లి...

ఆగస్ట్ 30న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో స్నేహితులను కలవడానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పిన అమర్నాథ్ కారును తానే నడుపుకుంటూ ఇంటి నుంచి బయలుదేరాడు. రాత్రి 12 గంటలు దాటినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి ప్రశాంతి పాత్రో కుమారుడికి ఫోన్ చేశారు. తాను దారిలో ఉన్నానని, త్వరలోనే ఇంటికి వస్తానని అమర్నాథ్ చెప్పాడు. అయితే రాత్రి సుమారు 2 గంటల సమయంలో మరోసారి ఫోన్ చేయగా అతని మొబైల్ స్విచ్ ఆఫ్ అయి ఉండటం కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. కొద్దిసేపటికే పోలీసుల నుంచి ప్రమాద సమాచారం రావడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో...

ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆగస్ట్ 31వ తేదీ తెల్లవారుజామున సుమారు ఒంటి గంట సమయంలో అమర్నాథ్ కారు ఆనందపురం నుంచి పెందుర్తి వైపు సర్వీస్ రోడ్డులో ప్రయాణిస్తోంది. సత్తరువు జంక్షన్ వెయిట్ బ్రిడ్జి సమీపంలో అదే మార్గంలో ముందుగా వెళ్తున్న లారీని కారు వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు నుజ్జునుజ్జయి, వెంటనే మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. క్షణాల్లో మంటలు కారును చుట్టుముట్టడంతో అందులో చిక్కుకున్న అమర్నాథ్ బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రమాదాన్ని గమనించిన వారు కారులో ఉన్న వ్యక్తిని రక్షించేందుకు డోర్ తెరిచే ప్రయత్నం చేసినప్పటికీ, భారీగా ఎగిసిపడుతున్న మంటలు, ప్రమాద తీవ్రత కారణంగా సాధ్యం కాలేదు.

పూర్తిగా కాలిపోయిన కారు.. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం

ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ఉన్న వ్యక్తి కూడా తీవ్రంగా కాలిపోవడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అమర్నాథ్ తల్లి పోలాకి ప్రశాంతి పాత్రో, ఆమె భర్త, కుమార్తెతో పాటు ఇతర బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులు భీమిలి మార్చురీకి చేరుకుని తీవ్రంగా కాలిపోయిన మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని తమ కుమారుడు పోలాకి అమర్నాథ్ పాత్రోగా గుర్తించారు. కొత్త ఇంటిలో గృహప్రవేశం చేసి కుటుంబంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన కొద్ది రోజులకే అమర్నాథ్ ఇలా మృత్యువాత పడటం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. మృతుడి తల్లి పోలాకి ప్రశాంతి పాత్రో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై పి. శివ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, POLIMERI SATYANARAYANA S/O DURGA RAO, previously called POLIMERA SATYANARAYANA R/O 44-45-40/224, VENKATESWARA COLONY, THATICHETLAPALEM, VISAKHAPATNAM, now changed my name from POLIMERA SATYANARAYANA to POLIMERI SATYANARAYANA . Henceforth I will be called as POLIMERI SATYANARAYANA for all purposes.
(Ro.No.22182)

★ I, K LALITHAMMA W/o V KRISHNA REDDY, R/o 1-12 C, Pathapalem Village, Ganesh Temple, Gangadhara Nellore Mandalam, Tungundram, PO: Thugundram, DIST: Chittoor, Andhra Pradesh - 517421, have changed my name and shall hereafter be known as K LALITHA.
(Ro.No.22193)

★ I, POLIMERI JAGADISWARI W/O POLIMERI SATYANARAYANA, previously called POLIMERA JAGGADISHWARI R/O 44-45-40/224, VENKATESWARA COLONY, THATICHETLAPALEM, VISAKHAPATNAM, now changed my name from POLIMERA JAGGADISHWARI to POLIMERI JAGADISWARI. Hence forth I will be called as POLIMERI JAGADISWARI for all purposes.
(Ro.No.22183)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులతో ప్రయాణికుల అగచాట్లు

కొత్త బస్సులు కేటాయించాలని ఆదివాసీ గిరిజన మహిళా సంఘం డిమాండ్

అరకులోయ, ఆగస్టు 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అరకులోయతో పాటు వివిధ ప్రాంతాలకు నడుస్తున్న కొన్ని ఆర్టీసీ బస్సులు కాలం చెల్లి తరచూ మార్గమధ్యంలో మొరాయిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదివాసీ గిరిజన మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వివి జయ ఆరోపించారు. సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ పాడేరు నుండి అరకులోయకు కాలం చెల్లిన కొన్ని బస్సులను నడుపుతుం డడం వలన మార్గ మధ్యలో మొరాయిస్తున్నాయని, దీనివలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆమె తెలిపారు. బస్సులు మార్గమధ్యంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు ఎలా చేరుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల అరకు వైపు వెళ్లాల్సిన చివరి బస్సు మార్గమధ్యంలో మరమ్మతులకు గురై పాడేరు కాంప్లెక్స్‌కు ఆలస్యంగా చేరుకుందని తెలిపారు. రాత్రి 9 గంటల సమయంలో పాడేరు చేరుకున్న బస్సు, అక్కడి నుంచి రాత్రి 9 గంటల 30 నిమిషాలకు బయలుదేరి నెమ్మదిగా ప్రయాణించి అరకు చేరుకునే సరికి రాత్రి 11 గంటలు దాటిందని తెలిపారు.కాలం చెల్లిన, తరచూ మొరాయిస్తున్న బస్సులకు బదులుగా కొత్త బస్సులను కేటాయించాలని, అవసరానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని ఆదివాసీ గిరిజన మహిళా సంఘం డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

పీజీఆర్ఎస్‌లో డ్రైనేజీ నిర్మాణానికి వినతి

గూడెం కొత్తవీధి, ఆగస్టు 31, ప్రభాతవార్త

దామనాపల్లి పంచాయతీ పరిధిలోని దొడ్డికొండ-2 గ్రామం లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరిం చాలని కోరుతూ పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. సోమవారం దామనాపల్లి స్వర్ణ గ్రామ సచివాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కట్టుపల్లి సెగ్మెంట్ పీసా కార్యదర్శి మాదిరి చంటిబాబు అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరు, మురుగునీరు సక్రమంగా బయటకు వెళ్లే మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతున్నందున అధికారులు స్పందించి దొడ్డికొండ-2 గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని మాదిరి చంటిబాబు కోరారు.

మండల కేంద్రంలో ఇంటింటికీ తెలుగుదేశం

గూడెం కొత్తవీధి, ఆగస్టు 31, ప్రభాతవార్త

మండల కేంద్రం పంచాయతీ పరిధిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు కొర్ర బలరాం, ముక్కల మహేష్, సిరుబల బుజ్జిబాబు, వండలం బాలయ్య, అరడ గాబ్రియేల్, ముర్ల సంతోష్, ఎంపీటీ ప్రసాద్, మజ్జగూరు చిన్నబ్బాయితో పాటు టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న సర్ విచారణలు, నోటీసుల జారీ ప్రక్రియను ప్రాధాన్యతతో పూర్తి చేయాలి

పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఈఆర్ఓలకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆదేశం

పాడేరు,ఆగస్టు31, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సోమవారం సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న విచారణలు, నోటీసుల జారీ, సంబంధిత ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. పాడేరు జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ ఎఫ్ఆర్ఓ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ ఎం. భుజంగరావు, డిఆర్ఓ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు పాల్గొన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సర్ ప్రక్రియకు సంబంధించి షెడ్యూల్‌ను సవరించిందని, 2026 జూలై 1ను అర్హత తేదీగా నిర్ణయించిందని తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం 2026 జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించగా, క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అవకాశం కల్పించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 28, 2026 వరకు కొనసాగనుంది. తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 3, 2026న ప్రచురించనున్నారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సర్ పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేసి, అవసరమైన నోటీసులను ఎటువంటి జాప్యం లేకుండా జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేసును నిర్దేశిత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని స్పష్టం చేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సర్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఈ ఆర్ ఓ, పాడేరు ఆర్‌డీఓ ఎం.భుజంగరావు పరిధిలోని ఆరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న విచారణలు, నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్ విచారణలు, నోటీసుల జారీపై సంబంధిత అధికారులు అవసరమైన ఆదేశాలు జారీ చేసి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని డిఆర్ఓకు కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

కొర్రాయిలో పిజిఆర్ఎస్

డుంబ్రిగూడ, ఆగస్టు 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తున్న మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ త్రివేణమ్మ అన్నారు. కొర్రాయి పంచాయతీ కేంద్రంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం నిర్వహించారు. ఆ పంచాయతీ పరిధి గిరిజనులు పలు సమస్యలపై వినతుల ద్వారా అధికారుల కు అందజేశారు. శాఖల వారీగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను అప్రమత్తం చేస్తూ దసల వారీగా పరిష్కార మార్గానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారికవలస గిరిజన గురుకుల విద్యా సంస్థ విద్యార్థులకు మద్దతుగా వెళ్తున్న పాడేరు శాసన సభ్యులు

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును అడ్డుకున్న పోలీసులు

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:



మారికవలస గురుకుల పాఠశాల అక్కడే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకు విశాఖపట్నం జిల్లా మరిక వలస వెళ్తున్న పాడేరు నుండి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. మారికవలస వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును తొలుత తన క్యాంప్ కార్యాలయంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అనుమతి లేదని చెప్పారు. కానీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను వెళ్లాలని చెప్పడంతో యధావిధిగా బయలుదేరి వెళ్తుండగానే పాడేరు సమీపంలోని వంతవరపు చెక్ పోస్ట్ వద్ద పోలీసులు మరలా అడ్డుకున్నారు. అక్కడ నుండి వారిని తప్పించుకుని మారికవలస వెళ్తున్న క్రమంలో ఆయనను మార్గంలో అనేకసార్లు ఆపే ప్రయత్నం చేశారు. రహదారికి అడ్డంగా పెద్ద లారీని నిలుపుదల చేసి మరమ్మతులకు గురైందని చెప్పే ప్రయత్నం చేశారు. ఇది డ్రామా అని భావించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఎట్టకేలకు ఆ వాహనాన్ని పక్కకు తప్పించి మారికవలసకు బయలుదేరారు. కానీ పాడేరు పోలీసుల ప్రణాళిక ప్రకారం మార్గంలోని తాటిపర్తి వద్ద చెక్ పోస్ట్ వద్ద పోలీసులు మరల అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా స్వేచ్ఛగా నిరసన కార్యక్రమం తెలిపే హక్కును హరిస్తున్న పోలీసుల తీరు సక్రమంగా లేదని రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల

అరకు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ ఎన్నికలు-2026 నేపథ్యంలో అరకులోయ మండలంలోని 14 గ్రామ పంచాయతీల కు సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రూపొందించిన జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంతో పాటు 14 గ్రామ పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, స్వర్ణ గ్రామ కార్యాలయాలు, ఇతర ప్రముఖ ప్రదేశాల్లో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. ఎన్నికల్లో ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం వివరాలను ముందుగానే తెలుసుకోవాలని ఎంపీడీవో వీసం ప్రసాద్ సూచించారు. పోలింగ్ కేంద్రాలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

పీఎం-జన్మన్ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలి

3,303 పెండింగ్ ఇళ్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి -అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను తక్షణమే గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి, అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, జిల్లాలో పీఎం జన్మన్ గృహ నిర్మాణాల పురోగతి, నిర్మాణం ప్రారంభం కాని ఇళ్ల పరిస్థితి, లబ్ధిదారులకు అందుతున్న ఆర్థిక సహాయం తదితర అంశాలను సమీక్షించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, ఐఏఎస్, డిఆర్ఓ ఏం.వి.ఎస్ లోకేశ్వరరావు, జిల్లా హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హెఫ్సిబా రాణి కొర్లపాటి, ఐఏఎస్ ఆగస్టు 25న జారీ చేసిన ప్రత్యేక సర్క్యులర్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ౹వీ-జీూచీహీూచీ కింద నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను గ్రౌండింగ్ చేయడానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అల్లూరి జిల్లాలో 28,691 ఇళ్లు మంజూరు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో పీఎం జన్మన్ కింద 28,691 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 25,388 ఇళ్లు గ్రౌండింగ్ కాగా, 3,303 ఇళ్లు ఇంకా నిర్మాణం ప్రారంభం కాని దశలో ఉన్నాయి. జిల్లాలో ఇళ్ల గ్రౌండింగ్ 88 శాతంగా ఉండగా, ఇళ్ల నిర్మాణం పూర్తయిన శాతం 24 శాతంగా ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణం ప్రారంభం కాని 3,303 ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి లబ్ధిదారుని క్షేత్రస్థాయిలో వ్యక్తిగతంగా సంప్రదించి, నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి 'ప్రారంభం కాని

ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ప్రారంభం కాని"గా నమోదైన ప్రతి ఇంటిని సంబంధిత అధికారులు, సిబ్బంది వ్యక్తిగతంగా సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణం ఎందుకు ప్రారంభం కాలేదనే అంశాన్ని గుర్తించి, అర్హులైన లబ్ధిదారులను నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతి ప్రారంభం కాని" లబ్ధిదారుని జిల్లా గృహ నిర్మాణ విభాగంలోని ఒక అధికారి లేదా సిబ్బందికి మ్యాపింగ్ చేసి, సంబంధిత అధికారి ఆ ఇంటి నిర్మాణ పురోగతికి బాధ్యత వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

నిధులు అందుబాటులో ఉన్నాయి - నిర్మాణంలో జాప్యం వద్దు పీఎం జన్మన్

పథకం కిందలో తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, అదనంగా ?1 లక్ష అదనపు ఆర్థిక సహాయంకూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

అర్హత లేని కేసులను ఆధారాలతోనే గుర్తించాలి

పీఎం జన్మన్ పథకం కింద మంజూరైన ఇళ్లలో అర్హత లేని లబ్ధిదారులు ఉన్నట్లయితే, నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి, సరైన ఆధారాలతో మాత్రమే రిమాండ్/రద్దు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ విజయవంతం చేయాలి

ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఐటిడిఎ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా యంత్రాంగం, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పెండింగ్ ఇంటికి సంబంధించి వాస్తవ పరిస్థితి, తీసుకున్న చర్యలు, నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేసి, ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు.

ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు

జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

పాడేరు,ఆగస్టు31,ప్రభాత్తవార్త్

ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఈవీఎం గోదామును జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రపరిచే విధానం, గోదాము భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్య వేక్షణ, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను ఆమె పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరి చిన గోదాము వద్ద 24 గంటలూ పటిష్టమైన భద్రతా నిఘా కొనసాగించాలని, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గోదాము లోకి వచ్చే, బయటకు వెళ్లే ప్రతి వ్యక్తి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. ఈవీఎంల భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలు, మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎప్పటికప్పుడు భద్రతా ఏర్పాట్లను సమీక్షించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక తహసీల్దార్, ఎన్నికల విభాగం అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఫార్మా జాబ్ డ్రైవ్ విజయవంతం

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాంగణంలో మెగా ఫార్మా జాబ్ డ్రైవ్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ప్రముఖ సంస్థలు ,ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగ అవకాశాలను కల్పించారు. మొత్తం 25 మంది అభ్యర్థులు పాల్గొనగా, 19 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 20వేలు నుండి 22,500 వరకు వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐఎల్ ఉచిత రవాణా, సబ్సిడైజ్డ్ క్యాంటీన్, ఓవర్‌టైమ్ సదుపాయం, అటెండెన్స్ బోనస్ మరియు నైట్ షిఫ్ట్ అలవెన్స్ వంటి ప్రయోజనాలు లభించనున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సత్య నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మంచి కెరీర్‌గా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. డా.ఎం.శ్రీనివాస పాత్రుడు, వైస్ ప్రిన్సిపాల్, పి. కోటేశ్వరరావు, కోఆర్డినేటర్, పి.కామేశ్వరరావు, కోఆర్డినేటర్, డా.పి.జనకీరావు, బోటనీ లెక్చరర్ అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 25 మంది అభ్యర్థులు పాల్గొని, 19 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం కళాశాల సాధించిన విశేష విజయంగా కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి.సుబ్బారావు

డుంబ్రిగూడ, ఆగస్టు 31 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి డైరెక్టర్ టి.సుబ్బారావు చెప్పారు. మండలంలోని కించమండ గ్రామంలో తెలుగుదేశం ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి కెళ్ళి కరపత్రం పంచుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రజా సంకల్పానికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీలు చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయన్నారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన బృహత్తరంగా జరుగుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు నరసయ్య, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ అధికార ప్రతినిధి చిన్నగెను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మారికవలస గురుకులం పాఠశాలపై రాష్ట్ర ప్రభుత్వం హామీ అమలు చేయకుండా ఆదివాసీ ఉద్యమ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించండి : ఆదివాసీ గిరిజన సంఘం

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:

విశాఖపట్నం మారికవలస గురుకులం పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకుండా ఆదివాసీ ఉద్యమ నాయకులను అక్రమంగా గృహనిర్బంధాలు, అరెస్టులు చేయడం అన్యాయమని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ తీవ్రంగా ఖండించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, గౌతమ్ లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మారికవలస గురుకులం పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ గిరిజన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ ప్రజా సంఘాలు చేసిన పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 28 తేదీన అర్ధరాత్రి మారికవలస గురుకులం పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ కొనసాగిస్తామని హామీ ఇచ్చి పాడేరు నుండి విద్యార్థులకు బస్సులు పెట్టి తిరిగి విశాఖపట్నం పాఠశాల తరలించారని గిరిజన విద్యార్థులకు ఉండడానికి సరయిన వసతి, భోజనాలు పెట్టకుండా చిన్న రెండు గదులు కేటాయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని ప్రశ్నించిన ఆదివాసీ ఉద్యమ నాయకులను ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ నాయకులు పి అప్పలనర్సను విశాఖపట్నం మధురవాడ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వెంటాడి అరెస్ట్ చేశారని ఆదివాసీ గిరిజన సంఘం, జిల్లా అధ్యక్షులు ధర్మానపడాల్‌ను పెదబయలులో గృహ నిర్బంధం చేశారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వి హరేంద్రదాస్ నిరుద్యోగుల సంఘం జిల్లా నాయకులు భాను సిహెచ్ రావు వై కుమారులను అక్రమంగా పోలీసులు ఇళ్లల్లో చొరబడి అరెస్టు చేసి పాడేరు పోలీస్ స్టేషన్ తరలించాలని అక్రమంగా గృహ నిర్బంధాలు విధించడం, వెంటపడి వేదించి అరెస్టు చేయడం అన్యాయమని ఆదివాసీ ఉద్యమకారులపై అక్రమ నిర్బంధాన్ని అందరు ఖండించాలని మారికవలస గురుకులం పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జావెలిన్‌లో తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని జ్యోతికకు అభినందనలు

అరకులోయ, ఆగస్టు 31, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని టి.జ్యోతిక తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.కుసుమ కుమారి ఆదేశాల మేరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. జ్యోతిక సాధించిన విజయాన్ని ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందిం చారు. అలాగే ఇటీవల జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కళాశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, షాట్‌పుట్, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కుసుమ కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. కళాశాల పీడీ ఎల్. జ్యోతి మాట్లాడుతూ జ్యోతిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును పోలీసులు అదుపులో తీసుకోవడంపై నిరసన

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త

మారికవలసలో చదువుతున్న గిరిజన విద్యార్థులు మారికవలస స్కూల్లో జాయినింగ్ చేసుకోపోవడం గురించి పాడేరు శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుగారు పాడేరు నుండి విశాఖపట్నం వెళుతుండగా చోడవరం వద్ద పోలీసు వాహనాన్ని ఆపి అదుపులో తీసుకోవడంపై వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ కిల్లు కోటిబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.పాడేరు ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని కోటిబాబు అన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం మంచిది కాదని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ కిల్లు కోటి బాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బోనంగి వెంకటరమణ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి వెళుతున్న ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకోవడం దారుణమన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

స్వేచ్ఛగా శాంతియుతంగా నిరసన చేపట్టే హక్కు అడ్డుకోవడం సరికాదు

ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆగ్రహం -సాయంత్రం వరకు చోడవరం పోలీస్ స్టేషన్‌లో పాడేరు ఎమ్మెల్యే.. సాయంత్రం విడుదల

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:

విశాఖపట్నం మారికవలస గురుకుల పాఠశాల అక్కడే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకు మరికవలస వెళ్తున్న పాడేరు శాసన సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును చోడవరంలో పోలీసులు అదుపులో తీసుకున్నారు. పాడేరు నుంచి వెళుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు వాహనాన్ని గుర్తిశీచి చోడవరం సమీపంలో ఎమ్మెల్యే వాహనాన్ని ఆపి పోలీస్ వాహనంలో ఎక్కించుకుని చోడవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థులు తల్లితండ్రులు శాంతి యుతంగా చేసే పోరాటానికి మద్దతు తెలుపడానికి వెళ్తుంటే ఇన్ని ఆంక్షలా? పోలీసుల తీరుపై తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గిరిజన విద్యార్థులతో ప్రభుత్వం చెలగాటం అందుతుందని ఇది దారుణ మన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును మధ్యాహ్నం అదుపు లోకి తీసుకు చిదవం పోలీస్ స్టేషన్ ఉంచి సాయంత్రం ఎమ్మెల్యేను పోలీసులు విడిచిపెట్టారు.

మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఆగస్టు31,ప్రభాతవార్త:

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అంశాలపై మంత్రి నారా లోకేష్‌తో కిడారి శ్రావణ్ కుమార్ చర్చించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఇరువురు చర్చించినట్లు తెలిపారు.

పూర్తి సామర్థ్యంతో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సూచనలు

పాడేరు, ఆగస్టు31, ప్రభాతవార్త

గణేల్ల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ప్రజా వేదికలో నిర్వహించిన కాల్స్, పనితీరు సమీక్షలో కొంత మంది అధికారుల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని గుర్తించిన నేపథ్యంలో, ఆ అంశాలపై జిల్లా కలెక్టర్ టి.నిశాంతి సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. అధికారుల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి సాకులు చెప్పకుండా ప్రతి ఒక్కరూ తమ పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వాటి అమలుకు అధికారులు చేస్తున్న కృషి ప్రజలకు స్పష్టంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రింది స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి వారి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సిబ్బంది హాజరు వివరాలను తనకు సమర్పించాలని, అలాగే ఆ రోజు సిబ్బంది చేపట్టిన పనులపై నివేదికలు సమర్పించేలా ప్రోత్సహించి వారిలో జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆదేశించారు. అధికారులు కేవలం కార్యాల యాలకే పరిమితం కాకుండా తరచుగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. హెచ్‌డిఎస్ నిధులను తప్పనిసరిగా సద్వినియోగం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి జిల్లాకు వచ్చే సమయానికి అధికారులు తమ పనితీరుతో "శభాష్" అనిపించుకునే స్థాయిలో ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఇప్పటికే తాను వివరించిన ఎఎస్సార్ భావనను మరోసారి గుర్తు చేస్తూ,అనే విధానంలో ప్రతి ఒక్క అధికారి ఒక మంచి పనిని లేదా వినూత్న కార్యక్రమాన్ని స్వీకరించి దానిని సమర్థవంతంగా అమలు చేసి స్పష్టమైన ఫలితాలను సాధించి ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయదగిన విధంగా రూపొందించాలని సూచించారు. ఈ విధానాన్ని జిల్లాలోని ప్రతి అధికారి స్ఫూర్తిగా తీసుకుని తమ పరిధిలో కనీసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టి, దాని ఫలితాలను స్పష్టంగా చూపించాలని కోరారు. ఈ సూచనలకు జిల్లా స్థాయి అధికారులందరూ తమ సమ్మతిని వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు.

1200 హెక్టార్లలో మాత్రమే వరి నాట్లు పూర్తి : మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్

కొయ్యూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త



మండలంలో ప్రతి ఏడాది మండలంలో వరి సాదారణ సాగు విస్తీర్ణం 2091 హెక్టార్లు ఉంటుందని, అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా కేవలం1200 హెక్టార్లలో మాత్రమే వరి నాట్లు పడ్డాయని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ తెలిపారు. మండలంలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 145మి మీకి గాను 99మిమీ పడిందని 32 శాతం లోటు ఉందన్నారు. అలాగే జూలై నెలలో 264 మి.మీ.కి గాను 143 మి. మీ.పడిందని,46 శాతం లోటన్నారు. అలాగే ఆగస్టు నెలలో 219 మి.మీ.కి గాను 59మి.మీ. మాత్రమే వరి నాట్లు పడ్డాయని 73శాతం లోటు ఉందన్నారు. దీనివల్ల ఇప్పటివరకు 1200 హెక్టార్‌లో మాత్రమే వరి నాట్లు వేయటం జరిగిందన్నారు.మిగతా విస్తీర్ణంలో ఉన్న నారుమడి వయసు 45 నుంచి 60 రోజులు ఉందని, ఈ వర్షాబావ పరిస్థితులో నాట్లు వేయలేమని రైతులు తెలపటం జరిగిందన్నారు, మిగిలిన 891 హెక్టార్ విస్తీర్ణం లో 800 హెక్టార్‌ల విస్తీర్ణంకు మినుము, పెసరలను రైతులు వేస్తాం అని తెలపడంతో కంటిన్జెన్సీ క్రింద సీడ్ రైతు సేవ కేంద్రం వారిగా పెట్టడం జరిగిందన్నారు, 400 హెక్టార్‌ల విస్తీర్ణంకు, రాజ్మా సీడ్, యు చీడిపాలెం, బుదరాళ్ల ఎం.భీమవరంకు పెట్టడం జరిగిందని వివరించారు.

పాఠశాలకు మూడు మీటర్ల దూరంలో శిథిల భవనం

(రాంబిల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త)

మండలంలోని జెడ్.చింతువా పంచాయతీ పరిధిలోని గజరెడ్డిపాలెం గ్రామంలో పాఠశాలకు కేవలం 3 మీటర్ల దూరంలో ఉన్న పాత తుఫాన్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. భవనం నుంచి పెచ్చులు ఊడిపడుతుండగా, గోడలు కూలే ప్రమాదం ఉందని వైఎస్సార్‌సీపీ ఎలమంచిలి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి చేపల గోవింద్ తెలిపారు. ఈ సమస్యపై ఈ నెల 17న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. స్పందనగా సోమవారం మండల ఇంజనీరింగ్ (ఎంఈఓ) అధికారులు భవనాన్ని పరిశీలించి ఫొటోలు తీసుకున్నారు. భవనం తమ శాఖ పరిధిలోకి రాదని, తహసీల్దార్ పరిధిలోకి వస్తుందని తెలిపారు అన్నారు. పాఠశాల, ఇళ్లు, నిర్మాణంలో ఉన్న వాటర్ ప్లాంట్‌కు సమీపంలో ఉన్నందున ప్రమాదం జరగకముందే శిథిల భవనాన్ని తొలగించి, స్థలాన్ని విద్యార్థుల ఆటస్థలంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. అధికారులు శాఖల పరిధి పేరుతో జాప్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గోవింద్ డిమాండ్ చేశారు.

సంచార జాతులకు బీజేపీ అండ

బ్రిటిష్ కాలంలో 'నేరస్థులు'గా ముద్ర.. మోదీ పాలనలో గుర్తింపు

అనకాపల్లి ఆగస్టు 31 (ప్రభాతవార్త)

బ్రిటిష్ పాలనలో నేరస్థులుగా ముద్రపడిన సంచార, అర్ధసంచార జాతులకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఆశించిన స్థాయిలో న్యాయం జరగలేదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వం సంచార జాతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సంచార జాతుల బోర్డు ఏర్పాటు చేసి వారికి సరైన గుర్తింపు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సంచార, అర్ధసంచార, విముక్త జాతుల దినోత్సవం సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లిలోని రావు గోపాలరావు కళాక్షేత్రంలో 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంచార జాతుల చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో వారు పోషించిన పాత్రను వివరించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో సంచార జాతులు సమాచారాన్ని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం చట్టాలు మారినప్పటికీ కాంగ్రెస్ పాలనలో సంచార జాతులకు తగిన ప్రాధాన్యం లభించలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వారి సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందన్నారు. అంతకుముందు జాతీయ రహదారి సుంకరమెట్ట జంక్షన్ వద్ద వాజ్పేయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీనగర్ లో జెండా పండుగను నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లారు. వివిధ జాతులకు చెందిన కళాకారుల ప్రదర్శన రహదారిపై ప్రదర్శిస్తూ వెళ్లారు. అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంచార జాతులు వారు తమ సమస్యలపై వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగలి గోపి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిల్లా రమాకుమారి, చొక్కాకుల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, కర్రి రామకృష్ణ, వివిధ సంచార జాతుల కుల పెద్దలు, మోర్చాల నాయకులు, బీజేపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, సంచార జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.

20వ వార్డులో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం..

ఎలమంచిలి, ఆగస్టు 31 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ (నానాజీ) పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఈ రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడం జరిగిందని, అభివృద్ధిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు మన జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, వార్డు ఇంచార్జ్ బద్ధపు నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, జనసేన వార్డు అధ్యక్షులు బోద్ధపు గణేష్, వార్డు సెక్రటరీ పందల సూరిబాబు, దాంట్ల విజయకుమార్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సాంస్కృతిక కార్యక్రమం పాడుతా హాయిగా

గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేత

అనకాపల్లి ఆగస్టు 31, ప్రభాతవార్త

శ్రీ సంతోషిమాత ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆదివారం రెండు రోజులు నిర్వహించిన పాడుతా హాయిగా కార్యక్రమం ఆదివారం రాత్రితో అత్యంత వైభవోపేతంగా ముగిసింది. దీనిలో ముఖ్య అతిథులుగా, బుద్ధ శివాజీ డా. కాండ్రేగుల విష్ణుమూర్తి ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు ప్రజలు అందరు పాల్గొన్నారు. శనివారం 55 మందికి గాయకులకు స్వర్టి నిర్వహించిన తర్వాత ఆదివారం రాత్రి గ్రాండ్ ఫైనల్ జరిగింది. ముఖ్య న్యాయ నిర్ణేతలుగా అనకాపల్లి వాసి సంగీత దర్శకులు ఇంద్రగంటి లక్ష్మీ శ్రీనివాస్, ప్రముఖ ఆధ్యాత్మిక విద్యా వేత్త ప్రవచన కర్త నంది అవార్డు గ్రహీత తెలుగు ఆచార్యులు అల్లాడ బాల సౌజన్య కుమార్ న్యాయ నిర్ణయం తలుగా వ్యవహరించి గాయకుల్లో ఉన్న పోటీ తత్వాన్ని శృతి,లయ జ్ఞానాన్ని ఉచ్చారణ లోపాలన్ని సాహిత్యాన్ని పాట ఎంపికను నిశితంగా పరిశీలించి ప్రథమ ద్వితీయ తృతీయ 5 కన్సులేషన్ బహుమతులు ప్రకటించారు. బహుమతులు గెలుపొందిన వారికి. ప్రథమ బహుమతి ప్రియ గీత తారవరకు 5000, ద్వితీయ బహుమతి నిత్య ప్రియ కలశీకోకు 3000, తృతీయ బహుమతి డి.జగదీశ్వరు నాగులపల్లి 2000 అందజేశారు. వీరిని ఆలయ మాజీ చైర్మన్లు మారిశెట్టి శ్రీహరిరావు, దాడి నాను, దాడి బుజ్జి ఇతర కమిటీ సభ్యులు ధర్మకర్త ల మండలి వారు శ్రీ సంతోషిమాత అమ్మవారి పటాన్ని షీల్డ్ ఇచ్చి శాలువాతో సత్కరించి అభినందించారు.

గలవానిపాలెం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

అగనంపూడి, ప్రభాత వార్త

79వ వార్డు పరిధిలోని గల్లవానిపాలెం, శిరిడి సాయి నగర్ లో బూత్ నెంబర్ 9 వద్ద "ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 79వ వార్డు మాజీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. 79వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం జగదీష్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ పల్లెల నాగేశ్వరరావు, కో-యూనిట్ ఇంచార్జ్ రామారావు, బూత్ కన్వీనర్ ఎల్లేటి నాగేశ్వరరావు,, 79వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం, టీడీపీ సీనియర్ నాయకులు గల్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పదవీ విరమణ పొందిన పోలీస్ అల్లిపిల్లి నర్సింగరావుకి ఘన వీడ్కోలు

అనకాపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

పోలీసు శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా నిస్వార్థ సేవలు అందించి, అంకితభావంతో పనిచేసిన ఆర్మ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ అల్లిపిల్లి నర్సింగరావు కి అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత అధికారి అల్లిపిల్లి నర్సింగరావు వారి కుటుంబ సభ్యులను అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మాట్లాడుతూ పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. అటువంటి బాధ్యతాయుతమైన రంగంలో 41 ఏళ్ల పాటు నిబద్ధతతో పనిచేయడం అభినందనీయం. ముఖ్యంగా 'జన జాగృతి కళా బృందం' ద్వారా సుమారు 12 సంవత్సరాల పాటు మావోయిస్టు ప్రభావిత ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాలు, సంతల్లో 200కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తెచ్చారు. మావోయిస్టుల వల్ల కలిగే అనర్థాలపై గిరిజనులకు అవగాహన కల్పించడంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకం. ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'ఉత్తమ సేవా పతకం' 'అతి ఉత్కృష్ట సేవా పతకం' లభించడం ఆయన అంకితభావానికి నిదర్శనం. యువ పోలీసు సిబ్బందికి ఆయన క్రమశిక్షణ మార్గదర్శకం. ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య ప్రశాంతంగా సాగాలని కోరుకుంటున్నాం. పోలీసు శాఖ ఎల్లప్పుడూ వీరికి అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ కె.రవికుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, రామకృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్డ్ అధికారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయించాలి

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

అనకాపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంబీసీ లకు ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయించాలని, సామాజిక న్యాయం కల్పించాలని అనకాపల్లి జిల్లా యాత సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెంకే మారేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనకాపల్లిలో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. వుడ్ పేట నాయుళ్ల వీధి నుంచి ప్రారంభమైన ప్రదర్శన నెహ్రూ చౌక్ జంక్షన్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఐ ఆర్ గంగాధర్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. 139 కులాలకు చెందిన బీసీ రిజర్వేషన్లు కేవలం 10 శాతం ఉన్నత బీసీ కులాలకు చెందిన వారే రాజకీయ లబ్ధి పొందుతున్నారని గంగాధర్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు కొందరి కోసమే కాదని, అవి అందరి కోసం ఉండాలని గంగాధర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. అనకాపల్లి జిల్లా యాత సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెంకే మారిష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుర్తి అప్పారావు, రాంబిల్లి మండల యాత సంక్షేమ సంఘం అధ్యక్షుడు రంగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో భూ సమస్యలపై దరఖాస్తులు

గొలుగొండ ఆగస్టు 31 ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారంపై పలు గ్రామాల నుండి దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ వి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు భూ సమస్యలపై అందజేస్తారని అన్నారు. దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కార వేదికలో సమస్యలతో పాటు వివిధ సమస్యలపై దరఖాస్తుల అందజేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో డిటి చైనులు, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విధులు-పదవీ విరమణ చేసిన పసుమర్తి సత్య శ్రీనివాస శాస్త్రి

(రాంబిల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త)

ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సేవలందించిన పసుమర్తి సత్య శ్రీనివాస శాస్త్రి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (డీఎంపీడీవో) పదవీ విరమణ చేశారు. వెంకట సుబ్రహ్మణ్యం, ప్రసన్నాదేవి దంపతుల కుమారుడైన శాస్త్రి ముంచింగిపుట్టు అటవీ ప్రాంతంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించినందుకు ఐటీడీఏ అధికారుల చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. అనంతరం ఎలమంచిలి నియోజకవర్గంలోని సోమలింగపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు సంవత్సరాల పాటు సేవలందించారు. తరువాత రాంబిల్లి మండల ప్రజా పరిషత్‌లో విధులు నిర్వహించి, పదోన్నతిపై విశాఖ మహానగరంలోని వీఎంఆర్‌డీఏలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత మళ్లీ ముంచింగిపుట్టులో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. తదుపరి ఎస్.రాయవరం మండలానికి బదిలీపై వెళ్లి సుమారు ఆరు సంవత్సరాల పాటు సేవలందించారు. మన్యం ప్రాంతంలో విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం తరపున కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. పదోన్నతిపై తిరిగి రాంబిల్లి మండలంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (డీఎంపీడీవో) బాధ్యతలు చేపట్టి, అదే హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. సుదీర్ఘకాలం వివిధ ప్రాంతాల్లో ప్రజాసేవకు అంకితమై పనిచేసిన శాస్త్రి సేవలను పలువురు అధికారులు, సహచర ఉద్యోగులు అభినందించారు. శాస్త్రికి భార్య సంధ్యారాణితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పరిశ్రమల పనులు చేపట్టాలి

డిప్యూటీ తహశీల్దార్ రమేష్ బాబుకు జిరాయితీ చింతువా పంచాయితీ రైతుల వినతి

రాంబిల్లి,ఆగస్టు 31, ప్రభాతవార్త

జిరాయితీ చింతువా పంచాయతీ పరిధిలోని భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం చెల్లించిన తర్వాతే గూగుల్ డేటా సెంటర్, సోలార్ పరిశ్రమల నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ రైతులు సోమవారం రాంబిల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. జెడ్.చింతువ పంచాయతీ పరిధిలోని వెంకయ్యపాలెం, గజరెడ్డిపాలెం, లోవపాలెం, కొండవారిపాలెం, ఎన్ఏఓబీ కాలనీ గ్రామాల పరిధిలోని భూములపై గతంలో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఇందులో జిరాయితీ భూములకు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించారని తెలిపారు. అయితే ఆయా భూముల్లో ఉన్న చెట్లు, బోర్లకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. అదేవిధంగా ఆక్రమణ భూములు, డి-పట్టా భూములకు కూడా ఇప్పటివరకు ఎలాంటి పరిహారం అందలేదని రైతులు తెలిపారు. 2017లో రాంబిల్లి తహసీల్దార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములకు సంబంధించి అనుభవదారుల సర్వే నిర్వహించినప్పటికీ, ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ప్రస్తుతం గూగుల్ డేటా సెంటర్, సోలార్ పరిశ్రమల పనులు తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే కొనసాగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు నష్టపరిహారం చెల్లించిన పిదప నిర్మాణ పనులు చేయాలని లేనిపక్షంలో తామే స్వయంగా వెళ్లి జరుగుతున్న పనులను అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని ఇప్పించి తమకు న్యాయం చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు.

సీఎం పాల్గొనబోయే జలహారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, ఆగస్టు 31 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 2న పాయకరావుపేటలో జరగనున్న జలహారతి కార్యక్రమంలో అత్యంత భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు రావడం నిజంగా ఒక వరమని అభివర్ణించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. బండారు సత్యానందం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని, ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, కాబట్టి జలహారతి కార్యక్రమాన్ని భారీ ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. తాతయ్య బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు సంవత్సరాల్లో జలహారతి కార్యక్రమం పూర్తి చేస్తామని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మన ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నానాజీ, రూరల్ ప్రెసిడెంట్ సన్యాసి నాయుడు, రాంబిల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ లాలం భరత్, అచ్చుతాపురం మండల ప్రెసిడెంట్ తులసీరామ్, నాలుగు మండలాల అబ్జర్వర్లు, స్టేట్ డైరెక్టర్లు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లో తుది జాబితా విడుదల

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నక్కపల్లి మండల పరిషత్ పరిధిలో ఉన్న 33 గ్రామపంచాయతీకి సంబంధించిన పూర్తిస్థాయి పోలింగ్ స్టేషన్లో వివరాల తుది జాబితాను ఎంపీడీవో కే చలపతిరావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఉన్న నోటీసు బోర్డులో పంచాయతీల వారీగా ఉన్న పోలింగ్ బూతులు 326 విడుదల చేశారు. ఏవో దెందుకూరు సీతారామరాజు, సీనియర్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, కార్యదర్శి చిన్నమనాయుడు తదితరులు ఉన్నారు.

ఇరగాయిలో పీజీఆర్ఎస్‌కు 40 వినతులు

అరకు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అరకులోయ మండలం ఇరగాయి గ్రామపంచాయతీలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నిశాంతి.టి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 40 వినతులు అందగా. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు చెరో 10, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్‌కు 6, విద్యా, గిరిజన సంక్షేమ శాఖలకు 3 చొప్పున, ఆర్అండ్‌బీకి 3, స్పెషల్ మైనర్ ఇరిగేషన్‌కు 2, పంచాయతీరాజ్‌కు 2, స్త్రీ, శిశు సంక్షేమం, హౌసింగ్ శాఖలకు ఒక్కొక్కటి, ఇతర సమస్యలపై 3 వినతులు వచ్చాయి. వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీసం ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ గోవింద్, ఐసీడీఎస్ పీఓ లక్ష్మీ లావణ్య, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవో పీవీవీ మహేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి కె.రఘుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

విద్యుత్ వృథా.. పట్టించుకోని పంచాయతీ అధికారులు

బుచ్చయ్యపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలోని కొండపాలెం గ్రామంలో పగటి వేళల్లోనూ వీధి దీపాలు వెలుగుతుండటంతో విద్యుత్ వృథా అవుతోంది. రాత్రివేళ గ్రామస్థుల అవసరాల కోసం ఏర్పాటు చేసిన వీధి దీపాలు ఉదయం అయినప్పటికీ ఆపకపోవడంతో గంటల తరబడి వెలుగుతూనే ఉంటున్నాయి. వీధి దీపాలను సకాలంలో ఆన్, ఆఫ్ చేయాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందిదే అయినప్పటికీ, ఈ విషయంపై అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ పగటి సమయంలో దీపాలు వెలుగుతున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం పై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగటి వేళల్లో వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఎమ్మెల్యే

అనకాపల్లి ఆగస్టు 31 (ప్రభాత వార్త)

నక్కపల్లిలో జరగబోవు ప్రారంభోత్సవ కార్యక్రమం అనకాపల్లి నియోజవర్గ పరిశీలకులు, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవింద రావు తెలుగుదేశం అనకాపల్లి నియోజకవర్గ పరిశీలకులు అనంతలక్ష్మి సోమవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ వేద పండితులు వేద మంత్రాల మధ్య ఆశీర్వచనం అందించి, పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవింద్ రావు అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పీలా నాగ శీను, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నోవోపోర్ ఫార్మా కంపెనీలో ఉద్యోగి ఆత్మహత్య

పరిశ్రమ ఆవరణలో ఉరి వేసుకుని బలవన్మరణం- అన్ని కోణాల్లో దర్యాప్తు

(రాంబిల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త)

రాంబిల్లి ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని నోవోపోర్ ఫార్మా కంపెనీలో ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా ఏలేశ్వరం ప్రాంతానికి చెందిన పి.నాగేశ్వరరావు (48) కొంతకాలంగా నోవోపోర్ ఫార్మా కంపెనీలో కెమిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబంతో కలిసి ఎలమంచిలిలో నివాసం ఉంటున్నారు. సోమవారం విధులకు హాజరైన నాగేశ్వరరావు మధ్యాహ్న సమయంలో పరిశ్రమ ఆవరణలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రాంబిల్లి సీఐ సీహెచ్ నరసింగరావు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పరిశ్రమకు చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ నరసింగరావు వెల్లడించారు. నాగేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లిబ జిల్లాపరిషత్ బాలికోన్నతపాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వుచ్చుల మణి కుమార్ విద్యారంగానికి చేసిన సేవలు ఎనలేనివని టి.డి.పి. నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. సోమవారం హెచ్.ఎం.వి. శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మూడు దశాబ్ధాలకు పైగా సుదీర్ఘ సేవలందించిన మణికుమార్ తన సేవాకాలంలో నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. విద్యార్థులపట్ల, తోటి ఉద్యోగులపట్ల, ఎంతో ఆప్యాయత, గౌరవంతో మెలిగి ఇంతటి ఘన సత్కారం పొందడం ఒక అదృష్టం అన్నారు. గ్రామపెద్దలు, కోసూరి శ్రీను, మీగడ సత్తిబాబు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ,ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి సహచర ఉద్యోగులు, పూర్వవిద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొని మణికుమార్‌ను ఘనంగా సత్కరించారు. టిడిపి సీనియర్ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ(కేవి), పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు అద్దూరి లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, హనుమంతు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

మండలంలో జానకయ్యపేట ప్రాథమిక, ఉన్నతపాఠశాల్లో సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల విద్యాశాఖాధికారి 2 రుత్తల నాగన్నదొర ఆకస్మికంగా సందర్శించి డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం వడ్డించిన వంటకాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం తయారు చేసే పరిసరాలతో పాటు,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. పిల్లలకు చదవడం, రాయడం వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. వివిధ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈయన వెంట సి.ఆర్.పి.దేవి ఉన్నారు.

"పేట" నియోజకవర్గ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ

ముఖ్యమంత్రికి సీపీఎం బహిరంగ లేఖ

నక్కపల్లి, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 2న అనకాపల్లి జిల్లా పాయకరావు పేటలో పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా, పాయకరావుపేట నియోజకవర్గంలోని ప్రధాన ప్రజా సమస్యలను దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కోరుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు)- సీపీఎం పాయకరావుపేట ప్రాంత కమిటీ బహిరంగ లేఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు, మండల కార్యదర్శి మన బాల రాజేష్ లు ప్రకటన విడుదల చేసింది. సీపీఎం నాయకులు మాట్లాడుతూ తాండవ, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీల భూము లను ఏపీఐఐసీకి విక్రయించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించి ఆధునీకరించి తిరిగి నడపాలని, ప్రస్తుతం కార్మికులకు చెల్లించాల్సిన జీత బకాయిలు, పీఎఫ్, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని, తాండవ, వరాహ నదులకు ఇరువైపులా పటిష్టమైన రక్షణ గట్లు నిర్మించాలని, నక్కపల్లి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెంటనే సొంత భవనం నిర్మించాలని, ఎస్.రాయవరం, కొరుప్రోలు గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించి సరిపడా లెక్చరర్లు, మౌలిక వసతులు కల్పించాలని, నక్కపల్లిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నక్కపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి సరిపడా వైద్యులు, సిబ్బంది, మౌలిక వసతులు కల్పించి వెంటనే ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఆర్-కార్డులు ఇవ్వాలని, రెండో విడత ప్యాకేజీ జాబితాను విడుదల చేసి అర్హులైన ఆడపిల్లలకు ప్యాకేజీ అందించాలని, ఆర్అండ్ఆర్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎస్.రాయవరం మండలంలోని ఎన్.ఏ.ఓ.బి నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నక్కపల్లి మండలం రాజయ్యపేట పంచాయతీ బోయపాడు వద్ద వెంటనే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మించాలని, సముద్ర తీరంలో ప్రతి పది కిలోమీటర్ల పరిధిలో మత్స్యకారుల జీవనోపాధికి అవసరమైన ఫిషింగ్ జెట్టీలు నిర్మించాలని, నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కోసం చేపడుతున్న భూ సేకరణను నిలిపివేయాలని, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని, హెటిరో డ్రగ్స్ కంపెనీ రెండో పైప్‌లైన్ ఏర్పాటుకు సంబంధించి సీఆర్‌జెడ్ అనుమతులను రద్దు చేయాలని, ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లే రహదారిని వెంటనే వెడల్పు చేయాలని, నక్కపల్లి మండలం ఉద్దండపురం వద్ద నిర్మిస్తున్న వాటర్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాలకు రక్షిత మంచినీరు అందించాలని, నక్కపల్లిలోని ఎస్సీ, బీసీ బాలుర హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, రాజయ్యపేటలో ఏర్పాటు చేసిన బీసీ బాలికల గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, కోటవురట్ల మండలంలోని అణుకు గిరిజన గ్రామంతో పాటు తడపత్రి, బోణి కొత్తూరు, కోదండరాంపురం గిరిజన గ్రామాలకు తారు రోడ్లు నిర్మించాలని, అడ్డరోడ్డు జంక్షన్‌లో ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ కాంప్లెక్స్, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, నిధులు కేటాయించి, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రకటించి సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు కోరారు.

నగరంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్న వివిధ కార్యక్రమాల చిత్రావళి

విశాఖ అభివృద్ధే కూటమి ప్రభుత్వ బాధ్యత

ఆనందపురం, ఆగస్ట్ 31, ప్రభాతవార్త:

రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధి పరంగా ఏర్పడిన సవాళ్లను అధిగమిస్తూ విశాఖపట్నాన్ని దేశంలోనే అగ్రగామి ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం గంభీరంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అయన అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. విశాఖను ట్రిలియన్ డాలర్ల ఎకనామిక్ రీజియన్‌గా, ఆధునిక మోడల్ సిటీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

విశాఖ నగర అభివృద్ధిలో హైదరాబాద్ తరహాలో కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. నగరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

డేటా సెంటర్ల ఏర్పాటుపై ప్రజల్లో అనవసర అపోహలు సృష్టిస్తున్నారని, వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ప్రజలకు, పర్యావరణానికి నష్టం కలిగించే పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వదని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతతో, తక్కువ నీటి వినియోగంతో పనిచేసే ఎయిర్ కూలింగ్ వంటి విధానాలను వినియోగించే పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. డేటా సెంటర్ల వల్ల నీటి కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని లోకేష్ పేర్కొన్నారు.

జీవీఎంసీలో 13 మంది ఉద్యోగులకు ఘన వీడ్కోలు

సుదీర్ఘ సేవలు అభినందనీయం.. శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

అదనపు కమిషనర్లు పి.ఎం. సత్యవేణి, డి.వి. రమణమూర్తి

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం సేవలందించిన 13 మంది అధికారులు, ఉద్యోగులు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్లు పి.ఎం. సత్యవేణి, డి.వి. రమణమూర్తి, పరిపాలనాధికారి పి. పద్మజ, జేమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పలరాజులతో కలిసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో కుటుంబంతో గడిపిన సమయం కంటే అధిక సమయాన్ని సంస్థకు కేటాయిస్తూ ప్రజలకు సేవలందించిన ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. జీవీఎంసీ అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఏదో ఒక వ్యాపకంతో కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన వారిలో కార్యనిర్వాహక ఇంజనీర్ పి. శ్రీనివాస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ జి. విజయకుమార్, టీపీఆర్వో కె. రజినీకుమారి, అకౌంట్స్ ఆఫీసర్ కె. పైడిరాజు, రెవెన్యూ ఆఫీసర్ వి. అచ్చంనాయుడు, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ పి. రాజేంద్ర కుమార్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఎన్. అప్పారావు, రికార్డు అసిస్టెంట్ జె. తౌడు, మజ్దూర్ సీహెచ్. అప్పలనాయుడు, ప్రజారోగ్య కార్మికులు ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, విజయ ఉన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు మొత్తం రూ.1,21,79,186 ప్రావిడెంట్ ఫండ్ మొత్తాన్ని అందజేశారు. అనంతరం పూలమాలలు, నూతన వస్త్రాలు, జ్ఞాపికలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యకుమారి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ. అప్పలరాజు, జేమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పలరాజు, పర్యవేక్షకులు సన్నీ, జీవీఎంసీ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల లు కాలేజీ ల్లో రెండు నెలలు ఇంటెన్సిఫైడ్ ఎడ్యుకేషన్ కాంపెయిన్

గోపాలపట్నం, కొత్తపాలెం బర్మా క్యాంపు హై స్కూల్‌లో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అవగాహన

విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాత వార్త :

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు 'ఇంటెన్సిఫైడ్ ఎడ్యుకేషనల్ క్యాంపెయిన్' నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో హెచ్ఐవీ వ్యాప్తి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం బర్మా క్యాంప్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల, గోపాలపట్నం, కొత్తపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఐవీ బాధితుల రక్షణ చట్టం-2017, 1097 టోల్‌ఫ్రీ నంబర్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వ్యసనం వల్ల సామాజిక, ఆర్థిక, శారీరక పరిస్థితులపై పడే ప్రభావాన్ని వివరించి, రిస్క్ అసెస్‌మెంట్ ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దిశ ఐడీయూ ప్రాజెక్ట్ మేనేజర్ నీలాపు వెంకట వరప్రసాద్‌రెడ్డి, ఫీల్డ్ సూపర్‌వైజర్లు, పీర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్‌పై కమిషనర్ కేతన్ గార్గ్ కొరడా!

పెండింగ్ టిడిఆర్‌లను వేగవంతం చేయాలి.. అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా

:జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త :

జీవీఎంసీ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న టిడిఆర్‌ల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావుతో కలిసి నిర్వహించిన సమీక్షలో జోన్లవారీగా టిడిఆర్‌ల జారీ, భవన అనుమతులు, అనధికార నిర్మాణాల గుర్తింపు, రోడ్లు--ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణ పనులు, భవన నిర్మాణ వ్యర్థాల తరలింపు, ప్రకటనల బోర్డులు, చార్జీల వసూళ్లు, అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీల రిజిస్ట్రేషన్ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు.

టిడిఆర్‌లపై ప్రత్యేక దృష్టి

అన్ని జోన్లలో పెండింగ్‌లో ఉన్న టిడిఆర్‌లను పరిశీలించి, నిబంధనల మేరకు జారీ ప్రక్రియను వేగవంతం చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావును ఆదేశించారు. టిడిఆర్‌ల జారీలో అనవసర జాప్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అక్రమ నిర్మాణాలపై నిరంతర నిఘా..

భవన నిర్మాణాలు అనుమతించిన ప్లాన్ ప్రకారమే జరిగేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ సామగ్రిని రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఉంచకుండా నిర్మాణ ప్రాంగణంలోనే నిల్వ చేసేలా చూడాలని సూచించారు. ప్రతి భవన నిర్మాణం వద్ద గ్రీన్ మ్యాట్, ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార నిర్మాణాలను గుర్తించిన వెంటనే నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

రోడ్లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై చర్యలు..

రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను గుర్తించి తొలగించాలని, భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనల బోర్డులపై చార్జీల వసూళ్లు, అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

ప్రజలు తమ ఆస్తులకు సంబంధించి దరఖాస్తు చేసుకునే సర్వే సర్టిఫికెట్లను నిర్ణీత కాలవ్యవధిలో పరిశీలించి అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డీసీపీలు వెంకటేశ్వరరావు, రామ్మోహన్, మధుసూదన్ రావు, ఏసీపీలు, టీపీఓలు, సర్వేయర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

1-9Pg7exHMNWJQE.qxd:1-9Pg7exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1

లెగసీ వేస్ట్ వెంటనే తొలగించాలి

తాడిగడపలో డంప్ యార్డ్‌ను పరిశీలించిన పట్టాభిరామ్

విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి: కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలోని తాడిగడప మున్సిపాల్టీ పరిధిలోని డంప్ యార్డ్ ప్రదేశంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ని వెంటనే తొలగించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆదేశించారు. తాడిగడప మున్సిపాల్టీకి చెందిన డంప్ యార్డ్ ప్రాంతాన్ని ఆయన సోమవారం సాయంత్రం సందర్శించారు. ఆ ప్రాంతం మొత్తాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న లెగసీ వేస్ట్ ని త్వరితగతిన తొలగించాలని మున్సిపల్ కమిషనర్ షేక్ నజీర్, ఏజెన్సీ వారిని ఆదేశించారు. లెగసీ వేస్ట్ తొలగింపునకు సంబంధించి వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇక్కడ క్లియర్ చేసిన తర్వాత ఈ పట్టణంలో వచ్చే చెత్తని విజయవాడ జవహర్ ఆటోనగర్ ఐలా (ఆటోనగర్ ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ) వారు చూపించిన ప్రదేశానికి తరలించాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఎప్పటికప్పుడు ఐలా వారితో సంప్రదించి, వారి సమన్వయంతో చెత్తని తరలించాలని చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశించారు.

రేపు ఎంఎస్ఎంఇ గ్రోత్ వర్క్‌షాప్: ఎన్‌టిఆర్ కలెక్టర్

విజయవాడ, ఆగస్టు31, ప్రభాతవార్త : ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేసి, పోటీతత్వాన్ని పెంచేందుకు రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ యంఎస్ఎంఈ పెర్‌ఫార్మెన్స్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సెప్టెంబర్ 2వ తేదీ విజయవాడలో యంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. భారీస్థాయిలో జరిగే ఈవర్క్‌షాప్‌కు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 2026 మే 26వతేదీ నుండి ఆగస్టు 29వతేదీ వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా శాఖల వారీ పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 258 దరఖాస్తులు రాగా వీటిలో 226 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల అధికారులు వివరించారు. మిగిలిన దరఖాస్తులను నిర్దిష్టగడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పెట్టుబడి రాయితీ, వడ్డీ, విద్యుత్ బిల్లుల రీయంబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలలో భాగంగా 22 క్లెయిమ్‌లకు గానూ, రూ.3.24కోట్లు మేర ప్రతిపాదనలను తాజాగా చర్చించి డిఐఈపీసి ఆమోదం తెలిపింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్‌లో సిఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో జరుగనున్న నేపథ్యంలో విజయవాడలో అక్టోబర్‌లో రీజినల్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని ఈసదస్సును విజయవంతం చేసేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపరిశ్రమల అధికారి యం.మధు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ కె.బాబ్జి, వి.మురళీకృష్ణ, కనకదుర్గ, ఆర్‌డీవోలు పాల్గొన్నారు.

కండలేరు డ్యామ్‌ను పరిశీలించిన సేఫ్టి నిపుణుల కమిటీ

హెడ్ రెగ్యులేటర్ గేట్లు పనితీరుపై నివేదిక

రాపూరు (నెల్లూరు), ఆగస్టు 31, ప్రభాతవార్త : తెలుగుగంగ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన కండలేరు డ్యాంను సోమవారం రాష్ట ప్రభుత్వం నియమించిన డ్యామ్ సేఫ్టి నిపుణుల కమిటీ పరిశీలించింది. ప్యాల్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ స్టేట్ డ్యామ్ సేఫ్టి ఆర్గనైజేషన్ ఛైర్మన్, విశ్రాంత సిఈ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోని ఈ కమిటీ డ్యాంను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్యామ్ భద్రతకు సంబందించ కీలక అంశాలపై కమిటీ సభ్యులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. కండలేరు డ్యాంను స్పెసిఫైడ్ డ్యామ్‌గా గుర్తించి, ఎర్త్‌బండ్ భద్రత, సీపేజ్, స్పిల్ వే గేట్లు, రైట్ హెడ్ రెగ్యులేటర్, లో లెవల్ స్లూయిస్, పనితీరును పరిశీలించారు. ఈ సందర్బంగా స్పిల్‌వే గేట్లు,రైట్ హెడ్ రెగ్యులేటర్ గెట్‌లు,మరమత్తులకు గురైనట్లు కమిటీ గుర్తించింది. గేట్ల మరమత్తులకు అవసరమైన స్టాప్ లాక్ ఎలిమెంట్లను దించడంలో సైతం ఇబ్బందులు వున్నట్లు వారు గుర్తించారు. డ్యాం భద్రతకు సంబందించి తమ పరిశీలనలో వెల్లడైన విషయాలను,వాటికి సంబందించి తీసుకోవాల్సిన చర్యలు నివేదకల రూపంలో ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు తెలిపారు. నివేధిక ఆదారంగా ప్రభుత్వం ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి కండలేరు డ్యాం వద్ద వున్న లోపల సవరణలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ బృందంలో విశ్రాంత ఎస్ఇ వెంకటేశ్వర్లు, మెకానికల్ నిపుణుడు శ్రీకాంత్,తెలుగుగంగ ఎస్ఇ జీ.కే సుబ్రమణ్యేశ్వర రావు, ఇఇ గజేంద్ర రెడెజ్డి, డిఇఇ కె. అనీల్ బాబు, ఎఇ. అనీల్ కుమార్ తదితరులు వున్నారు.

మైనింగ్‌తో సంబంధం లేకపోయినా పదే పదే ఆరోపణలు

జగన్ నుండి మొదలుకుని అనిల్ వరకు వీపీఆర్‌ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారు: బీద రవిచంద్ర

నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త - వైద్యం: మైనింగ్‌తో సంబంధం లేకపోయినా వీపీఆర్ పై అనిల్ పదే పదే మైనింగ్ ఆరోపణలు చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీద మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన విపిఆర్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ 2 టికెట్స్ ఇచ్చిందని అనిల్ తన అక్కసు వెళ్ళగక్కుతున్నారు. ఇందులో సీక్రెట్ ఏముంది అనిల్ ఇది అందరికీ తెలిసిన విషయమే కదా. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన నేతలకు మీ పార్టీ టికెట్స్ ఇవ్వలేదా అని అన్నారు. ఇతర దేశాల టెక్నాలజీని ఉపయోగించుకొని, కేంద్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంవత్సరం క్రితం మైనింగ్ ఫ్యాక్టరీ పెట్టాలని తాను చేసిన ప్రయత్నం వాస్తవమని వీపీఆర్ నాడు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి మన ప్రాంతాల్లో దొరికే ముడి సరుకులను ఉపయోగించుకుని మైనింగ్ ఇండస్ట్రీ పెట్టాలని నాడు వీపీఆర్ ఆలోచన చేశారు. పలు కారణాలతో మైనింగ్ పరిశ్రమ ప్రయత్నం విరమించుకుంటున్నానని, మైనింగ్ పరిశ్రమతో తనకు సంబంధం లేదని వీపీఆర్ నాడే తేల్చి చెప్పారు. విపిఆర్ సొంత భూమి 350 ఎకరాల్లో నూతనంగా ప్రైవేట్ సెజ్ ఏర్పాటు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నూతన పాలసీలను ఉపయోగించుకుని ఇండస్ట్రీలు తీసుకురావాలని నేడు అనుకుంటున్నారు. వీపీఆర్ మైనింగ్ పేరుతో ఉన్న ఆ భూమిని దేనికో లింక్ చేసి, చైనా వీసాలు, అక్రమ వ్యాపారాలు అంటూ అనిల్ నోటికొచ్చినట్టు ఏవేవో మాట్లాడుతున్నారు.

పిఎంఎవై లబ్ధిదారులకు నిధులు మంజూరు

విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో పీఎంఏవై పథకం కింద 17,912 అర్బన్ 2.0 బీఎల్‌సీ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.447.8 కోట్లు మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షలు కేటాయించారు. అత్యధికంగా అనంతపురంలో 1,387, అత్యల్పంగా పశ్చిమ గోదావరిలో 212 యూనిట్లు నిర్మిస్తున్నారు. లబ్ధిదారులకు దశలవారీగా చెల్లింపులు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

ఎస్.సి,ఎస్.టి, బిసిలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

గత ఏడాది 143 కోట్ల రూపాయలతో మౌలిక వసతుల కల్పన: గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్

విశాఖపట్నం, ఆగస్టు 31ప్రభాత వార్త: గిరిజన విద్యార్ధని,విద్యార్థులకు మేలైన విద్యనందించాలని విశాఖపట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రభుత్వానికి పిల్లల భవిష్యత్ ముఖ్యమని, పిల్లలను ఎవరూ ప్రభావితం చేయకూడదని, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి, వారి కోరిక ప్రకారం చేయడానికి ప్రయత్నిస్తామని సమస్యల గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్ వెల్లడించారు. గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ లతో కలిసి కలెక్టరేట్‌లోసోమవారం మధ్యాహ్నం ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయక్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. గత ఏడాది 143 కోట్ల రూపాయలు వెచ్చించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాధులు సంభవించకుండా, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్లు, మరుగుదొడ్లు ఇతర ప్రాథమిక మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. గత ఏడాదిన్నరగా విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం మైల్ అలాగే ఎఫ్‌ఎల్‌ఎన్ (ఫంక్షనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నమన్నారు. ప్రస్తుత సీఓఈ లలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో, ప్రయోగాత్మకంగా 5 నుండి 12వ తరగతి వరకు కాకుండా కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మాత్రమే ప్రత్యేక కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 6 సీఓఈలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఎస్సీలకు 3 (తాడికొండ, మేఘాద్రిగడ్డ, కోట), ఎస్టీలకు 1 (మారికవలస), బీసీలకు 2 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు.

వైజాగ్ విద్యాకేంద్రంగా ఉన్నందున మారికవలస బాలుర రెసిడెన్షియల్ భవనం సీఓఈకి అనుకూలంగా ఉందని ఎంపిక చేయడం జరిగిందని, బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ప్రముఖ విద్యాసంస్థ ఖిఫిజిక్స్ వాలాఖి ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెరో 150 సీట్లు చొప్పున 300 మంది ఎం పి సి, 300 బై పి సి. కలిపి 600 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నామన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగా గురుకులం సెక్రటరీ పర్యవేక్షణలో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు . కోఎడ్యుకేషన్ పద్ధతిలో బోధన, ఆన్‌లైన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం నష్టపోకుండా మారికవలసలోని పాఠశాల విద్యార్థులను తల్లిదండ్రుల సమ్మతితో సమీపంలోని శ్రీకృష్ణాపురం, మారికవలస గర్ల్స్ సీఓఈ, ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేశామని, మూడు రోజుల పాటు సీనియర్ అధికారులు, పాడేరు ఐటీడీఏ పీవో తల్లిదండ్రులతో సమావేశమై వారి అభీష్టం మేరకు విద్యార్థులను సర్దుబాటు చేశామన్నారు. మాడుగుల ప్రాంతానికి చెందిన 39 మంది విద్యార్థులను వారి కోరిక మేరకే పంపించమని, 26వ తేదీన పాడేరు వద్ద కొందరు బస్సును ఆపి ధర్నా చేయడంతో, విద్యార్థులు కోరిన విధంగా ఆ 39 మందిని తిరిగి మారికవలసలోనే కొనసాగించాలని నిర్ణయించామని, ప్రస్తుతం మారికవలస, శ్రీకృష్ణాపురంలలో విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. ఏకలవ్య (ఈఎంఆర్ఎస్), ఆశ్రమ పాఠశాలల్లో ఇప్పటికే కోఎడ్యుకేషన్ అమలులో ఉందని, విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు మాత్రమే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు మెస్సీ గుడ్‌బై

సోషల్ మీడియా వేదికగా ప్రకటన

మియామీ, ఆగస్టు 31: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం, ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యంత ప్రతిభావంతుడైన క్రీడాకారుల్లో ఒకరైన లియోనెల్ మెస్సీ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు గుడ్‌బై చెప్పారు. తన రిటైర్మెంట్‌ను సోమవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. స్పానిష్ భాషలో చేతితో రాసిన నోట్‌బుక్‌లోని ఒక ఎంట్రీని చూపిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్‌లో, 39 ఏళ్ల వయసులో తాను అర్జెంటీనా జాతీయ జట్టు నుండి రిటైర్ అవుతున్నట్లు మెస్సీ ధ్రువీకరించారు. ఈ ప్రకటన ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేసఇంది. సుదీర్ఘకాలం పాటు అర్జెంటీనా జట్టుకు ప్రతినిధిగా వ్యవహరించిన మెస్సీ, తన అద్భుతమైన ఆటతీరుతో మైదానంలో ఎన్నో మరపురాని ఘట్టాలను ఆవిష్కరించారు.
అంతర్జాతీయ స్థాయిలో అర్జెంటీనా తరఫున ఏకంగా 207 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించిన లియోనెల్ మెస్సీ, మొత్తం 125 గోల్స్ సాధించి అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా సంచలన రికార్డు నెలకొల్పారు. సుదీర్ఘ పోరాటం తర్వాత అర్జెంటీనాకు ఖతార్ వేదికగా జరిగిన 2022 ఫిఫా ప్రపంచ కప్‌ను అందించడంలో మెస్సీ అత్యంత కీలక పాత్ర పోషించారు. ప్రపంచ కప్‌తో పాటు కోపా అమెరికా టోర్నమెంట్లలో కూడా జట్టును విజయతీరాలకు చేర్చి దశాబ్దాల నిరీక్షణకు తెరదించారు. తన అపారమైన అనుభవం, ఖచ్చితమైన పాసింగ్, లీడర్‌షిప్ నైపుణ్యాలతో జట్టును ఎన్నో కీలక సమరాల్లో విజయపథంలో నడిపించారు. మెస్సీ నిర్ణయం క్రీడా ప్రపంచం, ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారులు, దిగ్గజాలు స్పందిస్తూ ఆయన సేవలను కొనియాడారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలో మెస్సీ అందించిన సహకారం, నెలకొల్పిన రికార్డులు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, క్లబ్ ఫుట్‌బాల్‌లో ఆయన ఆటను చూసే అవకాశం అభిమానులకు కొనసాగుతుంది. మేజర్ లీగ్ సాకర్ క్లబ్ ఇంటర్ మియామితో మెస్సీ ఒప్పందం 2028 సీజన్ ముగిసే వరకు కొనసాగుతుంది. ఒక సాధారణ యువకుడిగా ప్రయాణం ప్రారంభించి ప్రపంచ కప్ విజేతగా అంతర్జాతీయ రంగానికి వీడ్కోలు పలకడం ద్వారా మెస్సీ ఫుట్‌బాల్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని ముగించారు.

ఎంబిబిఎస్ వెబ్ ఆప్షన్లకు నేడే ఆఖరు

విజయవాడ.,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. తొలి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ వెబ్ ఆప్షన్ల నమోదుకు రేపు సాయంత్రం 4 గంటల వరకు గడువు ఇచ్చారు. తుది మెరిట్ జాబితాలో చోటు దక్కించుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు అర్హులుగా పరిగణింపబడతారు.

పులుల సంరక్షణకు స్టీరింగ్ కమిటీ

విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి: నాగార్జున సాగర్‌శ్రీశైలం పులుల సంరక్షణ ప్రాంతం కోసం వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ రాష్ట్రస్థాయి కమిటీకి ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా వ్యవహరించనుండగా, అటవీశాఖ మంత్రి ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

మద్యం మత్తులో వీరంగం, కత్తులతో దాడికి యత్నం

దర్గా సమీపంలో అర్ధరాత్రి రౌడీమూకల హల్ చల్

అనుమసముద్రంపేట (నెల్లూరు), ఆగస్టు 31, ప్రభాతవార్త : నిత్యం వందలాది, వేలాది మంది భక్తులతో ఆధ్యాత్మిక ప్రాంతంగా, సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తున్న ఏఎస్‌పేటలోని శ్రీశ్రీశ్రీ నాయబ్ రసూల్ దర్గా సమీపంలోని నగరఖానా సెంటర్‌లో ఆదివారం అర్ధరాత్రి కొందరు యువకులు మద్యం మత్తులో హల్‌చల్ చేయడం తీవ్ర కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. సుమారు 10 మంది యువకులు మద్యం సేవిస్తూ అక్కడ హడావుడి చేస్తుండగా, ఇదేమిటంటూ స్థానికులు ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన యువకులు కత్తులు, బీరు సీసాలతో స్థానికులపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్థానిక యువత వారిని ప్రతిఘటించింది.పోలీసులపైనా తిరగబడిన ముఠా! సమాచారం అందుకున్న ఏఎస్‌పేట పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా, ఆ యువకులు పోలీసులపైనా తిరగబడినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి ఆరుగురిని అదుపులోకి తీసుకోగా, మరో నలుగురు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం.

తరుణవాయి వద్ద రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి

సంగం (నెల్లూరు), ఆగస్టు 31, ప్రభాతవార్త : సంగం మండలం ముంబాయి రహదారిలో తరుణవాయి వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. నీలయాపాళెం గ్రామానికి చెందిన వెంటరమణయ్య మృతి చెందాడు. హాస్పటల్‌కి తీసుకొని వెళుతుండగా అక్కడకు చేరగానే మృతి చెందాడు. ఈ సంఘటనతో నీలయాళెంలో విషాధ చాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీ షీటర్ దారుణ హత్య

నెల్లూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త: నగరంలో దారుణం చోటుచేసుకుంది. ఓ రౌడీ షీటర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చిన ఘటన ఆదివారం రాత్రి ఆర్టీవో కార్యాలయం సమీపంలో కలకలం రేపింది. పోలీస్ వర్గాల సమాచారం ప్రకారం. చంద్రమౌళి నగర్‌కు చెందిన లక్ష్మిశెట్టి సాయి తేజ అలియాస్ కమ్మ సాయి (24) అనే యువకుడి పై వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉంది. శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసులు గతేడాది పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపారు. ఇటీవలే శిక్షాకాలం ముగిసి బయటకు వచ్చిన సాయి, ఆ తర్వాత బుచ్చిరెడ్డిపాళెంలో తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆదివారం వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో జరిగిన కౌన్సెలింగ్‌కు సాయి హాజరయ్యాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి వెళ్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అతనిని వెంబడించారు. పథకం ప్రకారమే దుండగులు సిమెంట్ రాయితో అతని తలపై తీవ్రంగా మోది హత మార్చారు. ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే నగర, నెల్లూరు గ్రామీణ డీఎస్పీలు గిరిధర్, పుట్టమనేని శ్రీనివాసరావు, వేదాయపాలెం ఇన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ సీతారామయ్య, నగర ఇన్‌స్పెక్టర్లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.క్లూస్ టీమ్ రప్పించి అక్కడ లభించిన ఆధారాలనుసేకరించారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ హత్యకు పాతకక్షలే ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో స్పష్టమవుతోంది. బీవీనగర్‌కు చెందిన ఓ రౌడీషీటర్‌తో పాటు మరి కొందరు వ్యక్తులు ఈ హత్య వెనుక ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

కాకినాడలో లవ్ జిహాద్.. హిందూ అమ్మాయిలే టార్గెట్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు31, ప్రభాతవార్త: హిందూ అమ్మాయిలే టార్గెట్ గా ప్రేమ పేరుతో ముసుగు వేసి మాయమాటలతో వల విసిరాడు... ఒకరిద్దరు కాదు, ఏకంగా ఆరుగురు యువతుల జీవితాలతో ఆడుకున్నాడు కాకినాడకు చెందిన ఓ నిరవధిక కామ కిలాడీ దుర్మార్గుడు కాకినాడ జగన్నాథపురంలో మటన్ షాప్ నడుపుకునే గౌస్ మొహిద్దీన్ మాటల్లో నేర్పరి, మోసంలో దిట్ట. ప్రేమ అనే తీపి మాటలతో రమ్య శ్రీ అనే యువతికి దగ్గరయ్యాడు. ఆ తర్వాత ముస్లిం సాంప్రదాయంలో పెళ్లి చేసుకున్నాడు. అంతవరకు అంతా ఒకే అనుకున్నా ఆ పెళ్లి వెనుక ఉన్న అసలు రాక్షస కోణం బయటపడటంతో ఆ యువతి గుండె పగిలింది. ఈ క్రమంలో రమ్య శ్రీకి బీజేపీ నేతలు అండగా నిలిచారు. ఆమె తల్లిదండ్రుల సమక్షంలోనే బురఖా తొలగించి, నుదుటన బొట్టు పెట్టి... తిరిగి హిందూ సాంప్రదాయంలోకి ఘనంగా ఆహ్వానం పలికారు. బాధితురాలి కంప్లైంట్‌తో రంగంలోకి దిగిన పోలీసులు కిలాడీ గౌస్ మొహిద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నారు. జగన్నాథపురానికి చెందిన యువతిని మోసం చేసిన కేసులో అతడిపై కేసులు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు. ప్రేమ పేరుతో ఆరుగురు అమ్మాయిల జీవితాలను నాశనం చేసిన ఈ మోసగాడి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

హైకోర్టు ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లకు పోస్టుల మంజూరు

విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి:హైకోర్టులోని ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్ ఎంటర్ల నిర్వహణకు ప్రభుత్వం పోస్టులను మంజూరు చేసింది. ఆర్బిట్రేషన్ సెంటర్‌కు 15,మీడియేషన్ సెంటర్‌కు 14 పోస్టులను కేటాయించింది. ఆర్బిట్రేషన్ సెంటర్ డైరెక్టర్ సారథ్యంలో, మీడియేషన్ సెంటర్ కోఆర్డినేటర్ పర్యవేక్షణలో పనిచేయనున్నాయి. ఈ విభాగాలకు జిల్లా జడ్జి స్థాయిన్యాయాధికారులను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమించనున్నారు.

వర్షాభావంలో శ్రీశైలం నీళ్లే రాయలసీమకు కీలకం

సీమ ప్రజల చూపులు శ్రీశైలం పైనే

శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణ నిలుపుదల చేసేనా?

తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం లేఖ

పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని వైసిపి ఆందోళన

హంద్రీ నీవా, హెచ్.ఎల్.సి నీరు తాగునీరుకు వాడాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు

శ్రీశైలం జలాశయం, హంద్రీనీవా మెయాన్ కెనాల్, పంట పొలాలకు నీళ్లు వదలాలని ఉరవకొండ ప్రాంత రైతులు ఆందోళన (ఫైల్)

అనంతపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయిన శ్రీశైలం జలాశయం ప్రస్తుతం రాయలసీమ జిల్లాలకు కీలకంగా మారుతుంది. ఎలినినో ప్రభావము వల్ల ఈ ఏడాది సీమ జిల్లాల్లో సరైన వర్షాలు లేకపోవడంతో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రూపాల్లో శ్రీశైలం జలాశయం నీటిని సీమ ప్రజలు ఆశిస్తున్నారు.. శ్రీశైలం జలాశయం నుంచి వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల ద్వారా రాయలసీమ జిల్లాలకు నీరు వస్తోంది. హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం, పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా కృష్ణా జలాలు ప్రధానంగా తాగునీరు అందిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలకు మాత్రమే సాగునీరు కూడా ఇస్తున్నాయి. సోమవారం సీఎం చంద్రబాబు ప్రారంభించిన వెలుగొండ లాంటి ప్రాజెక్టు కూడా శ్రీశైలం నీళ్ల పైనే ఆధారపడి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తెలంగాణ వాటా కింద అక్కడ రైతులు వాడుకునే హక్కు ఉంది.. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులలో ఆంధ్ర వాటా కింద వచ్చే నీటిలో రాయలసీమకు శ్రీశైలమే ఆధారం అయ్యింది .. తాజాగా శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని రాయలసీమ వైసిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విద్యుత్ ఉత్పత్తి వల్ల దిగువకు ఎక్కువ నీరు వెళ్తే శ్రీశైలంలో నీటిమట్టాలు తగ్గిపోయి పోతిరెడ్డి రెగ్యులేటర్ నుంచి తాగునీటికి కూడా నీరు తీసుకోవడానికి అవకాశం ఉండదని వైసిపి నాయకులు చెబుతున్నారు . ఈ విషయంలో ఏపీకి చెందిన ఒక మంత్రి మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేసినా ఆ నీళ్లు దిగువకు నాగార్జునసాగర్కు వస్తాయని, తద్వారా డెల్టా ప్రాంతానికి ఉపయోగమని చెప్పడం గమనించదగ్గ విషయం.. ఆ మంత్రి అభిప్రాయాన్ని కూడా వైసీపీ నాయకులు ఖండిస్తూ గోదావరి నీళ్ళు, ఇతర రూపాల్లో డెల్టా రైతులకు ఇబ్బంది లేకుండా ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నందున శ్రీశైలం రిజర్వాయర్ నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయకూడదని డిమాండ్ చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కూడా నీటిపారుదల శాఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి తాజాగా లేఖ రాసినట్లు, ఆ లేఖలో శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

హంద్రీ నీవా నీటిపై అనంతలో రగడ..... శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతం అయిన కర్నూలు జిల్లా మల్యాల లిఫ్టు వద్ద నుంచి హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం ద్వారా సీమ జిల్లాలకు నీరు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది పంట పొలాలకు నీరు వదలాలని అనంతపురం జిల్లాలోవైసిపి ఆందోళన బాట పట్టగా అధికార కూటమి ప్రభుత్వం మాత్రం తాగునీటికే కష్టంగా ఉందంటూ ఎక్కడ కాలువల్లో మోటార్లు కూడా వేయకూడదని గట్టి చర్యలు తీసుకుంటున్నారు. కాలవద్ద ఉన్న పైపులను కోసి వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ కూడా పదేపదే తాగునీటికే హంద్రీ నీవా నీటిని, హెచ్ ఎల్ సి నీటిని వాడాలని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం జలాశయం నుంచి హంద్రీ-నీవా పథకం ద్వారా 26రోజుల్లో ఆగస్టు అంటే 30 తేదీ వరకు హంద్రీ-నీవా కోసం మాల్యాల వద్ద 5.686 టీఎంసీల నీటిని పంపింగ్ చేసినట్లు తెలుస్తోంది. మాల్యాల వద్ద 8 పంపులతో రాయలసీమ తాగు అవసరాల కోసం జలాశయం నుంచి నీటి వినియోగం కొనసాగుతోంది.

శ్రీశైలం రిజర్వాయర్, మల్యాల పంపింగ్ స్టేషన్ తో పాటు జీడిపల్లి రిజర్వాయర్ లో ఉన్న నీటి వివరాలు పరిశీలిద్దాం.ఆగస్టు 30 నాటికి శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి రిజర్వాయర్ మట్టం (ఎఫ్ఆర్ఎల్) 885 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 872.10 అడుగులకు చేరింది. దాని స్థూల నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను , ప్రస్తుతం రిజర్వాయర్ 150.81 టీఎంసీ ల నీరు కలిగి ఉంది.ప్రస్తుతం శ్రీశైలంలోకి ఇన్‌ఫ్లోలు తగ్గిపోయాయి. మొత్తం 31,231 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ఇందులో తెలంగాణ పవర్ హౌస్ ద్వారా 17,320 క్యూసెక్కులు, కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా 12,772 క్యూసెక్కులు వదులుతున్నట్లు తెలుస్తోంది. హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకానికి ప్రస్తుతం 2,372 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తున్నారు. మొత్తం 12 పంపుల్లో హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం కోసం 8 పంపులు నడుస్తున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 5 నుంచి హంద్రీ నీవా కు మాల్యాల లిఫ్టు ద్వారా అందిస్తున్నారు.ఆగస్టు 30 వరకు హంద్రీ-నీవా కోసం మాల్యాల వద్ద దాదాపు 5.864 టీఎంసీల నీటిని ఎత్తి పోసినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో హంద్రీ-నీవా మెయిన్ కెనాల్ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్‌కు 2,364 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది.

జీడిపల్లి సామర్థం ప్రస్తుత 1.680 టీఎంసీలు కాగా, నివేదిక ప్రకారం నిల్వ 1.78 టీఎంసీలు. అక్కడి నుంచి హెచ్.ఎన్.ఎస్.ఎస్ .ఫేజ్2 వైపు 1,176 క్యూసెక్కులు, పీఏబీఆర్ వైపు 90 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి. మొత్తం ఔట్‌ఫ్లో 2,364 క్యూసెక్కులు ఉంటుందని తెలుస్తోంది. కాగా ప్రకాశం జిల్లాలో వెలిగొండ టన్నెల్ ప్రాజెక్టు కు సోమవారం ప్రారంభోత్సవం చేశారు.

ఈ పరిస్థితుల్లో శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లోఎస్ మెల్లగా పెరుగుతుండడం శ్రీశైలానికి మళ్లీ నీరు చేరడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. శ్రీశైలంపై ఆధారపడే రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల సాగు-తాగునీటి అవసరాలకు ఎగువ నుంచి మరింత స్థిరమైన ప్రవాహాలు మరింత ఎక్కువగా కొనసాగాలని ఆశిద్దాం.

గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రధాని మోదీ చిత్రపటం

టెక్కలి, ఆగస్టు 31, ప్రభాతవార్త :
టెక్కలి గ్రామపంచాయతీ కార్యాలయ ఈవో శ్రీని వాస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని టెక్కలి బీజేపీ నాయకులు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి, సం క్షేమ పథకాలను గ్రామస్థాయికి మరింత సమర్థంగా తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయడం ద్వారా స్థానిక అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. టెక్కలి బీజేపీ మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దూపాన రాజ్‌కుమార్, టీడీపీ నాయకులు కిరణ్, సోమేశ్వరరావు, లవ పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాడీ బిల్డింగ్‌లో దుదిష్టికి బంగారు పతకం

కవిటి, ఆగస్టు 31, ప్రభాతవార్త :

హైదరాబాద్‌లో జరిగిన ఐసిఎన్ హైదరాబాద్ నేచురల్ నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్‌లో శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం తిప్పనపుట్టుగ గ్రామానికి చెందిన మజ్జి దుదిష్టి మెన్స్ ఫిట్నెస్ స్ట్రీట్ మోడల్ 30 ప్లస్ ఇయర్స్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి అదే కేటగిరిలో మూడు విభాగాల్లో బంగారు పతకం సాధించిన వారితో పోటీపడి ఓవర్ టైటిల్ విన్నర్ కూడా సాధించారు. తర్వాత రోజు జరిగిన మెన్స్ ఫిజిక్ 30 ప్లస్ ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించారు. దీనికిగాను విశాఖ వాస్తవ్యులు ఇంటర్నేషనల్ బాడీ బిల్డర్ ది గ్రీక్ గాడ్ స్క్వాడ్ కోచ్ చక్రధర ఆధీనంలో శిక్షణ పొందుతూ కన్సిస్టెన్సీ హార్డ్ వర్క్‌తో ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం అలానే తిప్పనపుట్టుగ గ్రామానికి తన ప్రతిభతో గుర్తింపు తీసుకొచ్చిన మజ్జి దుదిష్టికి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభిమానులంతా అభినందనలు తెలిపారు.

నోటీసు బోర్డులో ఓటర్లు తుది జాబితా

కవిటి, ఆగస్టు 31, ప్రభాతవార్త :
ఓటర్లు తుది జాబితాను సోమవారం ఎంపీడీవో ఎల్.త్రినాథ్ మండల పరిషత్ కార్యాలయంలో గల నోటీస్ బోర్డ్‌లో పెట్టారు. అలానే కవిటి మేజర్ పంచాయతీ నోటీసు బోర్డులో కూడా ఓటర్ల జాబితాను సోమవారం పెట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంజిఓ వై.వి.సుబ్బారెడ్డితో పాటు సీనియర్ సహాయకులు శ్రీధర్, జీవన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కోటబొమ్మాళి, ఆగస్టు 31, ప్రభాతవార్త:
మండలం జాతీయ రహదారిలో జర్జంగి, కొత్తపేట మధ్యలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసన్నపేట మండలం బుచ్చిపేట గ్రామానికి చెందిన కొన్న నవీన్ (34) మృతి చెందాడు. మడపం నుండి టెక్కలి వైపు ఇసుకలోడుతో వెళుతున్న ట్రాక్టర్ టైర్ పంక్చరు కావడంతో సంబంధిత ట్రాక్టర్ డ్రైవర్ నవీన్ ట్రాక్టర్‌ను రోడ్డు పక్కన పెట్టి పంక్చర్ వేసుకుంటుండగా అదే మార్గంలో శ్రీకాకుళం వైపు నుండి ఇచ్చాపురం వైపు వెళుతున్న కంటైనర్ లారీ ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుండి బలంగా ఢీకొనడంతో ట్రాక్టర్ ప్రక్కన గల పొలాల్లోకి వెళ్లి బోల్తాపడింది. పంక్చరు వేస్తున్న డ్రైవర్ నవీన్ ట్రాక్టర్ క్రింద ఉండి నలిగిపోయి అక్కడకక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య అశ్విని, కుమారుడు ధీరజ్ (5), తండ్రి ఈశ్వరరావు, తల్లి వెంకటమ్మలు ఉన్నారు. కూలి ఆడితే గాని కుండాడనీ ఈ కుటుంబం నవీన్ తెచ్చిన ఆదాయం మీదే జీవనం సాగిస్తున్నారని, ఇప్పుడు నవీన్ మృతితో ఆ కుటుంబం వృద్ధ తల్లిదండ్రులతో పాటు, భార్య అశ్విని, ముక్కుపచ్చలారని కుమారుడు ధీరజ్‌లు రోడ్డును పడ్డారని వారి బంధువులు రోదిస్తున్నారు. అందరితో మంచిగా మెసులుకుంటూ, వివాదరహితుడైన నవీన్ మృతితో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గ్రామస్తులంతా సంఘటన స్థలానికి చేరుకొని రోధిస్తుండడం అందరిని ఆశ్చర్య చకితుల్ని చేసింది.

ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులు సత్వరం పరిష్కరించాలి

సీతంపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :
ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులు సత్వరం పరిష్కరించాలని ఎపిఓ జి.చిన్నబాబు స్పష్టం చేశారు. సోమవారం ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్‌కు 30వినతులు వచ్చినట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమా దేవి, ఉప వైద్యాధికారి డా.విజయ పార్వతి, పశు సంవర్ధక శాఖ ఏడి బి.శ్రీనివాసరావు, వెలుగు డిపిఎం రమణ, ఉప విద్యా శాఖ అధికారి నారాయుడు, మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్, మండల వ్యవసాయ అధికారి వారాహి, ట్రాన్స్‌కో ఏఈ జి.నీలిమ, జీ.సి.సి డిఎం దాసరి కృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన బాక్సర్లు

శ్రీకాకుళం, ఆగస్టు 31 ప్రభాతవార్త :

తిరుపతిలో జరిగిన 'అమరావతి ఛాంపియన్‌షిప్' బాక్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సూర శ్రీనివాస్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన వీరిని అభినందిస్తూ, క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, బాక్సింగ్‌లో వారిని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అండర్ 17 పురుషుల విభాగంలో బి.దుర్గాప్రసాద్ 44-46 కేజీ బంగారు పతకం, ఏ.రామ్ చరణ్ రెడ్డి 63-66 కేజీల విభాగంలో బంగారు పతకం, టి.గణేష్ 70-75 కేజీల విభాగంలో సిల్వర్, పి.కృష్ణ మోహన్ 57-60 కేజీల విభాగంలో రజత పతకం, ఎస్.కార్తీక్ 46-48 కేజీల విభాగంలో రజత పతకం, ఎన్.కౌశిక్ 50-52 కేజీల విభాగంలో రజత పతకం సాధించారు. అలాగే అండర్ 17 మహిళల విభాగంలో కె.జ్యోతిక రాజ్ 57-60 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్, జి.లీలాదివ్య 46-48 కేజీల విభాగంలో రజత పతకం సాధించగా, అండర్ 23 మహిళల విభాగంలో సుధారాణి 60-65 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. క్రీడాకారుల ప్రతిభకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ విజయాలకు సూర శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

వంద నాటు సారా పాకెట్లుతో వ్యక్తి అరెస్ట్, మరొకరిపై కేసు నమోదు

కంచిలి, ఆగస్టు 31 ప్రభాతవార్త :
శనివారం సోంపేట ఎక్సైజ్ సి.ఐ జి.వి.రమణ ఆధ్వర్యంలో కంచిలి మండలం కొళ్లపుట్టుగ గ్రామంలో కార్ల దాలయ్య అనే వ్యక్తి నుంచి 100 నాటుసారా ప్యాకెట్లు (సుమారు 10 లీటర్లు) స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి సోంపేట కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించటం జరిగినది. విచారణలో భాగంగా సదరు వ్యక్తికి నాటుసారా సరఫరా చేసిన శ్రీరాంపురంనకు చెందిన లండా నవీన్ మీద కూడా కేసు నమోదు చేశారు. ఒడిశా నుంచి నాటు సారా రవాణా అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించటం జరిగినది. నాటు సారాపై ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902358 నెంబరుకు గాని తెలియజేయాలి మరియు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. ఈ దాడులలో సోంపేట ఎక్సైజ్ సి.ఐ రమణ, ఎస్.ఐ ప్రసాద్ సిబ్బంది కృష్ణమూర్తి, ఉమాపతి మరియు మార్కారావులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో శ్రీకాంత్ మహంతి ప్రథమ స్థానం

ఇచ్ఛాపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త:

విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 29, 30లలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో శ్రీకాంత్ మహంతి ప్రథమ స్థానంలో నిలిచారు. యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 51వ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.

సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి

టెక్కలి, ఆగస్టు 31 ప్రభాతవార్త :

టెక్కలి నియోజకవర్గంకు సంబంధించి రెండు అంశాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు టెక్కలి నియోజకవర్గం భారత చైతన్య యువజన పార్టీ యూత్ కన్వీనర్ కర్రి జగదీష్ వినతిపత్రం అందజేశారు. సంతబొమ్మాళి మండలం వడ్డితండ్ర నుంచి టెక్కలి మండలం రావివలస గ్రామం వరకు సుమారు 5 కిలోమీటర్ల రహదారి పూర్తిగా గుంతలతో చాలా అధ్వాన్నంగా మారడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ రహదారిలో ప్రయాణించే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆ రహదారిని అభివృద్ధి చెయ్యాలని కోరారు. టెక్కలి జిల్లా ఆసుపత్రికు ఎమర్జెన్సీ కేసు వస్తే రిఫర్ చెయ్యడం తప్ప అక్కడ చికిత్స చేసి ఉంచే పరిస్థితి లేదు. రిఫర్ చేసి పంపించే ఈ దశలో ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రిఫర్ చేయడానికి గల కారణాలపై దృష్టి సారించి ఆ సమస్య పరిష్కరించాలని కోరారు.

గంజాయితో ఇద్దరు అరెస్టు

ఆమదాలవలస, ఆగస్టు 31, ప్రభాతవార్త :
కొత్త రోడ్డు సమీపంలో నాగావళి బ్రిడ్జి కింద అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు తనిఖీ చేయగా అలికాన నవీన్ కుమార్ దగ్గర కేజీన్నర గంజాయి, రెండవ వ్యక్తి చింతాడ దిలీప్ దగ్గర ఒక కేజీ గంజాయి మొత్తం 2.5 కిలోలు గంజాయిని వీఆర్వో సమక్షంలో స్వాధీనం చేసుకుని ముద్దాయిలపై కేసు నమోదు చేసినట్లు సీఐ సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. వీరిని కోర్టు ఆదేశాల మేరకు అంపోలు జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై సనపల బాలరాజు తెలిపారు.

ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే 'కూన'

ఆమదాలవలస, ఆగస్టు 31, ప్రభాతవార్త :

ప్రజలకు చేరువలో సచివాలయాలు అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే, పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలోని పొందూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ సచివాలయం పొందూరు-3ను ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందేలా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అవసరమైన వివిధ ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలని సిబ్బందికి సూచించారు. పొందూరు పట్టణ ప్రజలకు స్వర్ణ సచివాలయం-3 అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా తమకు సమీపంలోనే సేవలు పొందే అవకాశం కలిగిందని తెలిపారు. చిగురుపల్లి రామ్మోహన్ రావు, కూటమి ముఖ్య నాయకులు అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్న శ్యాం ప్రసాద్ రెడ్డి

ఇచ్ఛాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త :
రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆపదలో ఆదుకున్నారు వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి. వివరాల్లోకి వెళ్తే సోమ వారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమానికి వెళ్తుండగా శాసనం (పలాస) హైవే మార్గంలో సేఫ్టీ సిగ్నల్ వాహనాన్ని ఢీకొని ప్రమాదానికి గురైన వ్యక్తిని గమనించి అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడికి చేయి విరిగింది. పొట్టపై కాలుపై గాయాలైనాయి. హెల్మెట్ ధరించడం వలన తలకి గాయాలు కాలేదు. సకాలంలో ఆసుపత్రికి తరలించిన శ్యాంను వైస్సార్సీపీ శ్రేణులు అభినందించారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అపరేటర్ అనుమానాస్పద మృతి

పలాస, ఆగస్టు 31 ప్రభాతవార్త :

పలాస విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న 30 ఏళ్ల సంతోష్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. సంతోష్ స్వస్థలం శ్రీకాకుళం కాగా, పలాస విద్యుత్ సబ్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సంతోష్ సబ్‌స్టేషన్‌లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు సమాచారం అందడంతో కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సంతోష్ మృతికి గల కారణాలు ఏమిటన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు అనంతరం మృతికి అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనతో విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది, సంతోష్ కుటుంబ సభ్యులు, పరిచయస్తుల్లో విషాదం నెలకొంది.

అగ్ని ప్రమాద మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి

కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్సీ రామారావు

కవిటి, ఆగస్టు 31 ప్రభాతవార్త
మండలం బెజ్జిపుట్టుగ పంచాయతీ పెద్ద కర్రివానిపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు చేపల వేట సామాగ్రి అగ్నికి ఆహుతి అయిన విషయం తెలిసిందే. ఈ కుటుంబాలు వారిపై ఆధారపడిన మరో 50 కుటుంబాలు జీవనోపాధిలేక ఆకలితో అలమటిస్తున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు శ్రీకాకుళం కలెక్టర్‌కు సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందిస్తూ వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 18న జరిగిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మత్స్యకారులు జీవనోపాధి పూర్తిగా కోల్పోయారు. ఇప్పటికే సంబంధిత సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి సంబంధిత శాఖకు తెలియజేసినప్పటికీ నేటికీ ఆ కుటుంబాలకు ఎటువంటి సహాయ సహకారాలు అందలేదు. కనుక తక్షణమే స్పందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్సీ రామారావు కలెక్టర్‌కు కోరారు.

సంతబొమ్మాళి మహిళా సర్పంచ్ కరాటే బ్లాక్ బెల్ట్..!

సంతబొమ్మాళి, ఆగస్టు 31, ప్రభాతవార్త :

చిన్ననాటి నుంచే కరాటేపై ఆసక్తి పెంచుకుని, కఠోర సాధనతో బ్లాక్ బెల్ట్ సాధించిన ఒక మహిళా మాజీ సర్పంచ్ ఉదంతమిది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ కళింగ పట్నం లక్ష్మి అప్పారావు ఒక పక్క కరాటేలో సాధన చేస్తూ మరో పక్క గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సేవలు అందించారు. చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందిన లక్ష్మీ అప్పారావు క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో సాధన కొనసాగించి బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ బ్లాక్ బెల్ట్‌ను గతంలో ఎస్.పి.ఎం.డి. నాయుడు చేతుల మీదుగా అందుకోవడం ఆమె క్రీడా ప్రస్థానంలో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. కరాటే క్రీడాకారిణిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె అనంతరం ప్రజాజీవితంలోకి అడుగుపెట్టి సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఇటీవల ఐదేళ్లు పాటు ప్రజలకు సేవలందించారు. క్రీడారంగంలో నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యాన్ని ప్రజాసేవలోనూ కొనసాగిస్తూ తనదైన ముద్ర వేశారు. ఇటీవల మదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్స్-2026 కార్యక్రమంలో లక్ష్మీ అప్పారావును ఆమె కరాటే గురువులు, నిర్వాహకులు ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు. గురువుల చేతుల మీదుగా జరిగిన ఈ సత్కారం ఆమెకు మరపురాని అనుభూతిగా నిలిచింది.లక్ష్మీ అప్పారావు మాట్లాడుతూ 'కరాటే నాకు కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు.. క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నేర్పిన జీవన విధానం. నా గురువుల ఆశీస్సులు, ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి చేరుకున్నాను. ప్రజాసేవలో కూడా అదే క్రమశిక్షణ, బాధ్యతతో ముందుకు కొన సాగుతాను' అని తెలిపారు.

వెలిగొండతో కరవుకు చరమగీతం!

కోటబొమ్మాళి, ఆగస్టు 31 ప్రభాతవార్త :
వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో కరవు ప్రాంతాల రైతుల మూడు దశాబ్దాల కల సాకారమైందని కలింగ వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి కృష్ణా జలాలను వెలిగొండకు తీసుకురావడం ఆంధ్రప్రదేశ్ జలయజ్ఞ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో నిలిచిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తు న్నారని గోవిందరాజులు కొనియాడారు. గత రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్టుపై రూ.2,400 కోట్లకు పైగా ఖర్చు చేసి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శన మన్నారు. వెలిగొండతో సాగునీరు, తాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు మెరుగుపడి, వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని, 6,206 కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించడంతో పాటు అదనపు పరిహారం, 18 ఏళ్లు నిండిన వారికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం, మహిళలకు ప్రత్యేకంగా అవసమైన వస్తువుల పంపిణీ వంటి చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. పునరావాసంలో మానవీయ కోణాన్ని ప్రభుత్వం చూపించిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ యువశక్తి, రైతు శక్తి, సాంకేతిక శక్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని గోవిందరాజులు అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరవు ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చి, ప్రతి ఎకరాకు నీరు, ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

పదవీ విరమణ చేసిన తహశీల్దార్‌కు ఘన సత్కారం

మెళియాపుట్టి, ఆగస్టు 31 ప్రభాతవార్త :
మెళియాపుట్టి మండలంలో తహసిల్దార్‌గా పని చేయు చున్న బడే పాపారావు పదవీ విరమణ సోమవారం జరిగింది. తహసిల్దార్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. అతను పని చేసిన కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తమ యొక్క విధులు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పదవీ విరమణ అనివార్యం కానీ ఇటువంటి తహసిల్దార్ బి.పాపారావు పదవీ విరమణ చేయడం వల్ల తోటి ఉద్యోగులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలు వీడ్కోలు పలికారు.

శ్రీకాకుళం వార్త

క్యాంపస్ నుంచే కార్పొరేట్ ప్రపంచానికి సిద్ధం కావాలి

ఐతం రజతోత్సవ వేడుకల్లో టీసీఎస్ ప్రెసిడెంట్ వి.రాజన్న

టెక్కలి, ఆగస్టు 31 ప్రభాతవార్త :
మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని నిరంతరం అభ్యసించాలని, శ్రమించే తత్వం, క్రమశిక్షణ, పట్టు దలను అలవర్చుకోవాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రెసిడెంట్ వి.రాజన్న సూచించారు. కళాశాల నుంచే కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థి దశ నుంచే పెంపొందించుకోవాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం ఉద్యోగావకాశాల కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తులు, సేవల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. టెక్కలి సమీపంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన క్యాంపస్ టు కార్పొరేట్ కార్యక్రమంలో వి.రాజన్న విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్ర గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్పొరేట్ రంగంలోకి ప్రవేశించేందుకు అవసరమైన నైపుణ్యాలు, పని విధానం, వృత్తి నైపుణ్యం, కమ్యూనికేషన్, సమయపాలన, నిరంతర అభ్యసనం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను సాధించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు ఉత్పత్తి, సేవా ఆధారిత ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా దానిని సద్వినియోగం చేసుకునే శ్రమించే తత్వం, పట్టుదల, క్రమశిక్షణ లేకపోతే ఆశించిన ఫలితాలు సాధించలేమన్నారు. విద్యార్థి దశలోనే సమయపాలన, నిరంతర అభ్యసనం, కష్టపడి పనిచేసే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఐతం రజతోత్సవం సందర్భంగా విద్యార్థులకు పరిశ్రమల ప్రముఖులతో మమేకమయ్యే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థలు-పరిశ్రమల మధ్య అనుసంధానం మరింత బలోపేతమైతే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి, పరిశోధన, వ్యాపార అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా. కె.సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టి.నాగరాజు, డైరెక్టర్లు ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్.శ్రీనివాసరావు, కార్యక్రమం కన్వీనర్ డా.బి.రాజేష్, ప్లేస్‌మెంట్ డీన్ డా.ఎం.సంతోష్ కుమార్, వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో 356 మందికి హాస్టల్ ప్రవేశాలు.. 12 బీసీ వసతి గృహాల్లో 120 మంది బాలికలు, 236 మంది బాలురకు కొత్తగా అవకాశం

కోటబొమ్మాళి, ఆగస్టు 31 ప్రభాతవార్త
పేద, మధ్యతరగతి బీసీ విద్యార్థుల విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు, వారికి నాణ్యమైన వసతి, విద్యా సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో టెక్కలి డివిజన్ పరిధిలోని 12 బీసీ వసతి గృహాల్లో 2026-2027 విద్యా సంవత్సరానికి 356 మంది విద్యార్థిని, విద్యార్థులకు నూతనంగా ప్రవేశాలు కల్పించారు. సోమవారం నిమ్మాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీసీ వసతి గృహాల అడ్వైజరీ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టెక్కలి డివిజన్ పరిధిలోని బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల ప్రవేశాలపై సమీక్షించి, అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో మొత్తం 356 మంది విద్యార్థులకు హాస్టల్‌లో కొత్తగా ప్రవేశాలు లభించాయి. వీరిలో 120 మంది బాలికలు, 236 మంది బాలురు ఉన్నారు. దీంతో గ్రామీణ, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తమ స్వగ్రామాలకు దూరంగా చదువుకునే సమయంలో వసతి, భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి, వారి చదువుకు ఆర్థిక భారం తగ్గే అవకాశం కలుగుతుంది. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, సురక్షితమైన వసతి, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతా వరణం, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. బీసీ విద్యార్థులకు విద్యా అవకాశాలను విస్తరించడం ద్వారా వారి ఉన్నత విద్యకు, భవిష్యత్‌లో మెరుగైన ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం బాటలు వేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, వారి ఉజ్వల భవిష్యత్తే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టెక్కలి సహాయ బీసీ సంక్షేమాధికారి, సంబంధిత బీసీ వసతి గృహాల సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలి

సీతంపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త :

సీతంపేట ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన తమ సేవలను అందిస్తున్నామని అయినప్పటికీ చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషిస్తున్నామని తమను ప్రభుత్వం ఆదుకొని రెగ్యులర్ ఉద్యోగులుగా తమను కొనసాగించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి,హెల్త్ కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు. వీరిలో స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఏపీవిపి ఉద్యోగులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **YERRAMILLI MOHANA MURALI,** S/o Late **YERRAMILLI RAJASEKHARA RAO,** Plot.No.58, D.No.5-56, Visakha 'B' Colony, Behind Ramalaxmana Theatre, Srikakulam Town & District, Pin-532001, A.P. Have changed my name from **Yerramilli Mohan Murali** (Old Name) to **YERRAMILLI MOHANA MURALI** (New Name). Henceforth I will be called as **YERRAMILLI MOHANA MURALI** (New Name) for all Purpose.

CHANGE OF NAME
I, **YERRAMILLI SURYAVATHI,** W/o **YERRAMILLI MOHANA MURALI,** P.No.58, D.No.5-56, Visakha 'B' Colony, Srikakulam Town & District, Pin-532001, A.P. Have changed my name from **Yerramilli Suryavati** (Old Name) to **YERRAMILLI SURYAVATHI** (New Name). Henceforth I will be called as **YERRAMILLI SURYAVATHI** (New Name) for all Purpose.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిరిపురం బ్రాంచ్ (09571), సిరిపురం, వయా పొందూరు, విజయనగరం జిల్లా. ఫోన్ : 08941-252992.
ఇ-మెయిల్ : ubin0809578@unionbankofindia.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిపురం బ్రాంచ్ వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిపురం బ్రాంచ్‌కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 17-09-2026 న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.
ఇ-వేలం తేది & సమయం: 17-09-2026, ఉ|| 12.00 గం.ల నుండి సా|| 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తును సమర్పించుటకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనే ముందుగా ధరావత్తును డిపాజిట్ చేయాలి
ఋణగ్రహీత : శ్రీ పున్నా శ్రీనివాసరావు, S/o పున్న వైకుంటం, A. ఫ్లాట్ నెం.6, వెస్టర్న్ సైడ్, నాగావళి బ్లాక్, ఫేజ్-1, ఉద్యోగ స్వగృహ లేఅవుట్, తోటపాలెం గ్రామం మరియు పంచాయితీ, ఎచ్చెర్ల మండలం, పొందూరు, శ్రీకాకుళం జిల్లా-532 005 & B. శ్రీ సాయి దుర్గ టీ & టిఫిన్ సెంటర్, బలగ మెట్టు, శ్రీకాకుళం-532001 & C. ఫ్లాట్ నెం.2117, 5వ లైన్, బావాజీ నగర్, శ్రీకాకుళం టౌన్ & మున్సిపాలిటీ-532 001.
బకాయి మొత్తం: తేది.10-04-2026 నాటికి రూ. 25,20,189.11 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై వేల నూట ఎనభై తొమ్మిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ప్రైమరీ సెక్యూరిటీ : శ్రీకాకుళం జిల్లా, పొందూరు, ఎచ్చెర్ల మండలం, తోటపాలెం గ్రామం మరియు పంచాయతీ పరిధి, సర్వే నెం.274-1,2,3,4 నందు ఉద్యోగ స్వగృహ లేఅవుట్‌లోని నాగవళి బ్లాక్ ఫేజ్-1, ఫ్లాట్ నెం.6 యొక్క పడమర వైపున విస్తీర్ణం 108.33 చ॥గ॥లలోని అసెస్‌మెంట్ నెం.831 తో నిర్మించబడిన రెసిడెన్షియల్ భవనం. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.6కు తూర్పు వైపున ఉన్న రేగులవలస రమణ మూర్తి గారికి చెందిన ఆస్తి, దక్షిణం: 30 అ॥ల లేఅవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.5లో ఉన్న గుండుబోల కృష్ణ చైతన్య యొక్క ఆస్తి, ఉత్తరం: ఫ్లాట్ నెం.3లో ఉన్న చెంచల హైమావతి యొక్క ఆస్తి.
రిజర్వు ధర: రూ. 34,04,800/- ధరావత్తు: రూ. 3,40,480/- బిడ్ పెంపుదల: రూ. 35,000/-
తప్పనిసరిగా, ఆస్తి/ఆస్తుల మొదటి బిడ్ రిజర్వ్ ధర + ఒక పెంపుదల ఉంటుంది. బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి ఈ మొత్తం కనీస బిడ్ మొత్తంగా చెల్లించవలెను. బ్యాంకుకు తెలిసిన ఏమైనా తాకట్టు ఋణభారములు: లేవు
బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు.
తేది : 31.08.2026, స్థలం : సిరిపురం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగి పోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షం గానో భాగస్వామితో విభేదాలకి దారి తీస్తుంది. అలా కాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ

ఆడుతూ.. పాడుతూ..

సమస్య లను పరిష్కరించు కోవాలి. పనులన్నీ చకచకా చేసేయాలన్న తొందరపాటుని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు. ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి. ఇంటి పట్టు నుండే మహిళలు అన్ని పనులూ తామే చేసేయాలని అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కరోజులోనే చేసుకోవాలని కష్టం అవుతోం దన్న విషయాన్ని విడమరిచి చెప్పండి. వాళ్లు అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు. . ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించుకుంటారు.

తమలపాకు కషాయం

తమలపాకులో సమస్త దేవతలు కొలువై ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. ముత్తైదువులకు తాంబూలం ఇవ్వడం ద్వారా లక్ష్మీదేవిని గౌరవించినట్లు భావిస్తున్నారు. అందుకే ఈ ఆకుల్ని కోసేటప్పుడు చిన్నముక్క, ఆకు విరగకుండా, తొడిమ విరగకుండా, తాజాగా ఉండేవాటిని ఏరి మరీ కొనుక్కొస్తాం. ఇంతవరకూ బాగానే ఉంది కానీ... పండగ రోజంతా ఎంతో పవిత్రంగా, జాగ్రత్త చూసుకున్న తమలపాకుల్ని తరవాత ఏం చేస్తాం? తీసి పక్కన పెట్టేస్తాం. రెండు మూడు రోజులయ్యేసరికి అవి వడిలిపోయి, ఎండిపోయి చివరికి చెత్తబుట్ట పాలవుతున్నాయి. కానీ ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న తమలపాకుకి అద్భుతమైన ఆరోగ్య, సౌందర్య, ఔషధ గుణాలెన్నో ఉన్నాయి. అందుకే, వీటిని పక్కనపడేయ కుండా ఎలా ఉపయోగించాలో తెలుసుకుంటే సరి. తొడిమలు తీసిన ఆకుల్ని తడివస్త్రంలో చుట్టి ఫ్రిజ్‌లో పెడితే వారం వరకూ తాజాగా ఉంటాయి వీటితో పలు రకాల వంటకాలు చేయొచ్చు. మన సంప్రదాయంలో విందు భోజనం తర్వాత తాంబూలం (తమలపాకు+వక్క+సున్నం) వేసుకోవడం ఒక అలవాటు. దీని వెనక శాస్త్రీయకోణం లేకపోలేదు. తమలపాకును నమలడం లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. ఇది తిన్న ఆహారాన్ని అందులోని కొవ్వు పదార్థాలను త్వరగా అరిగేలా చేస్తుంది. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. దీనికోసం తమలపాకులలో కొద్దిగా వాము లేదా మిరియం గింజ పెట్టి నమిలి రసం మింగి సరి. తమల పాకులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోట్లో ఉండే హానికర రూపాన్ని నశింపజేస్తాయి. చిగుళ్ల వాపులు, రక్తం కారడం, పంటి నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. దీన్ని తేనె, అల్లంతో కలిపి కషాయంలా తీసుకుంటే దగ్గు, కఫం తగ్గుతాయి.

రజస్వల వయసుకి చేరవతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవ డం సహజం. హార్మోన్ల స్థాయిల్లో హెచ్చుతగ్గుల వల్లే ఇలా జరుగు తుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలిగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పు లొచ్చినా.. వాటి

టీనేజ్ డైట్..

ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే.. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుండే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాల్ని వారి శరీరానికి అందే.. ఈ దశలో వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం.. హార్మోన్లను సమతులంగా ఉండడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరువవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికి ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం వంటివి చేస్తే మంచిది. అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియంతో పాటు సి, ఇ, కె.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయిల్ని క్రమబద్ధీకరించే కాబట్టి టీనేజీ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం.. ఇలా వారికి నచ్చినట్లుగా అందించవచ్చు. రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హిమోగ్లోబిన్ స్థాయిల్ని పెంచడమే కాదు.. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మాయిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు. టీనేజీలోకి ప్రవేశించే అమ్మాయిల్లో ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడక పోతే.. బాదం/కొబ్బరి/ సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకోలీ కూడా వారికి మేలు చేస్తాయి. శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయిల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు, సెరల్స్, వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు, పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు. .

అందానికి అందానివై..

అందం పరిరక్షణ అంత తేలికా ఏంటి? ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకే విసిగి పోయి.. స్కిన్ కేర్‌ని పెద్దగా పట్టించుకోని అమ్మాయిలే ఎక్కువ. వాళ్లకి ఆ భారం తగ్గిస్తూ వచ్చినవే ఈ స్ప్రేలు.

తలంటుకు సమయం లేదా.. తలస్నానం చేయడం ఒకెత్తయితే.. జుట్టుని ఆరబెట్టుకోవడం మరొకెత్తు కదూ. తగినంత సమయం లేదని చేయకపోతేనేమో ముఖ్యమైన వేడుకల్లో జిడ్డు తలతోనో, తడి కురులతోనో కనిపించాలి. ఏదైనా అందాన్ని తగ్గించేదే! అలాంటి సందర్భాల కోసం..ఈ 'డ్రై' షాంపూ తెచ్చు కోండి. బాటిల్‌ని బాగా కుదిపి కాస్త దూరంలో ఉంచి పాయల్లో స్ప్రే చేయాలి. ఆపై తలపై మర్దన చేసి, దువ్వెనతో దువ్వితే సరి. జిడ్డు మాయమై అప్పుడే తలస్నానం చేసినట్టుగా శుభ్రమైన కురులు మీ సొంతమవుతాయి.

మాయిశ్చరైజింగ్ సులువుగా.. ముఖాన్ని పట్టించుకున్నట్టుగా చాలా మంది అమ్మాయిలు చేతులు, పాదాలను పట్టించుకోరు. కొద్దికొద్దిగా క్రీమ్ తీసుకుంటూ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేలా జాగ్రత్తగా రాయడం పెద్ద పనిలా తోస్తుంది మరి! పోనీ బాడీ స్ప్రే మాయిశ్చరైజర్ ప్రయత్నించండి. శరీరమ్మీద స్ప్రే చేసి, కాస్త మర్దన చేయడమే! ఇది త్వరగా శరీరంలోకి ఇంకుతుంది. ఎక్కువ సమయమూ తీసుకోదు, కావాల్సిన తేమా అందుతుంది.

అవాంఛిత రోమాలు మాయం! .... ఎక్కువ రోజులు అవాంఛిత రోమాలు పలకరించకుండా ఉంటాయని వ్యాక్స్‌ను ఎంచుకుంటాం. కానీ అది వేడిదైనా చల్లటిదైనా నొప్పి ఖాయం. దేజర్‌తోనేమో గాయాల భయం. పైగా తీసుకునే సమయమూ ఎక్కువే. తక్కువ సమయంలో ఫలితం చూపేలా ఉంటే బాగుండు అనిపి స్తోందా? అయితే హెయిర్ రిమూవల్ క్రీమ్ స్ప్రే ప్రయత్నించి చూడండి. దీన్ని సమస్య ఉన్నచోట స్ప్రే చేసి, కొంతసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి పోతుంది. సమయాన్ని తగ్గిస్తూ.. పని సులువు చేస్తూ.. ఈ స్ప్రేలు భలేగున్నాయి. మీకు కావాల్సిందేదో ప్రయత్నించి చేయండి మరి.

ఉజ్వల భవితలు !

స్వామి వివేకానంద తండ్రి విశ్వనాథ దత్తా ఆ రోజుల్లో కలకత్తాలోనే బాగా పేరున్న న్యాయవాది. ఆయన నగరంలోని శ్రీమంతుల్లో ప్రముఖుడు. ఎంతో ఉదారుడు కూడా. దానధర్మాల్లో విశ్వనాథదత్తాది అందెవేసిన చేయి. ఆయనలా ఎముక లేని చేతితో యథేచ్ఛగా ధనాన్ని వెచ్చిస్తుంటే కుటుంబభ్యులు ఆందోళనచెందినా ఎవరూ ధైర్యం చేసి బయటపడేవారు కాదు. వివేకానంద మాత్రం యుక్తవయసులో ఒకసారిధైర్యం చేసి తండ్రితో నాన్న! ఇలా సంపాదించినదంతా అందరికీ పంచేస్తూ ఉంటే, ఇంకేం మిగులుతుంది? నాకంటూ ఏమీ ఇవ్వవా? అనడిగాడు సరదాగా, దానికాయన బదులు చెప్పక, నిలువుటద్దం వద్దకు తీసుకెళ్లారు. వివేకానందను దాని ముందు నిలబెట్టి చూడు నేను నీకేమిచ్చానో! ఇదుగో ఈ బలిష్టమైన శరీరం.. ఇదే నీకు నేనిచ్చిన ఆస్తి. పెద్ద చదువు, ఆరోగ్యవంతమైన శరీరం.. ఇంతకన్నా సంపద ఇంకేముంటుంది చెప్పు? అన్నాడు ప్రశాంతంగా నవ్వుతూ. విశాలమైన వ్యక్తిత్వం, విలువైన జీవనప్రమాణాలు పిల్లలకు అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా రూపొందుతుందన్నది విశ్వనాథదత్తా ఆలోచన. దాన్నాయన పుత్రుడి ద్వారా నిరూపించారు. విశ్వనాథ దత్తా విశాలభావాలు కలిగిన ఆభ్యుదయవాది. రచయిత, గాయకుడు, పలుభాషల్లో నిష్ణాతుడు. సంగీతాన్ని ఆస్వాదించే వారు. ఆ సద్గుణాలన్నీ తండ్రి ద్వారానే పుణికి పుచ్చుకున్నానని తదనంతర కాలంలో వివేకానంద సగర్వంగా గుర్తుచేసుకునే వారు.

తోటకూర వడలు

శనగపప్పు: ఒక కప్పు, మినుప పప్పు: అర కప్పు, తరిగిన తోటకూర: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, ఉప్పు: తగినంత, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, జీలకర్ర: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

శనగపప్పు, మినుప పప్పును బాగా కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. నానిన పప్పుల్ని బరకగా, గట్టిగా గ్రైండ్ చేసుకోవాలి. ఒక గిన్నెలో పప్పు ముద్ద, తోటకూర తరుగు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, దంచిన వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు వేసి బాగా కలపాలి. స్టవ్ మీద కడాయి పెట్టి నూనెపోసి, బాగా వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అర చేతిలో గారెల్లా ఒత్తి నూనెలో దోరగా కాల్చుకుంటే వేడివేడి తోటకూర గారెలు సిద్ధం.

తెర

'డాయ్‌రా'.. ట్రైలర్ విడుదల

జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతీలాల్ గడా (పెన్ స్టూడియోస్) సంయుక్తంగా నిర్మిస్తోన్న "డాయ్‌ర్హా చిత్రంలో ప్రధాన పాత్రధారులుగా కరీనా కపూర్ ఖాన్, పృథ్వీరాజ్ సుకుమారన్ కరీనా కపూర్ ఖాన్ మాట్లాడుతూ.. మేఘనాతో కలిసి పనిచేసే క్రమంలో.. ఒక పాత్ర గురించి మనకు తెలిసిన ప్రతి విషయాన్ని కూడా ఆమె ప్రశ్నించేలా చేస్తుంది. ప్రతి చిన్న విషయం వెనుక ఎంతో ఆలోచన ఉంటుంది. అయితే నటిగా మన సహజమైన భావోద్వేగాలను ఆమె ఎప్పుడూ దూరం చేయదు. ఇందులో నేను చేసిన డీసీపీ అజూనీ కోహ్లీ పాత్ర నా మనసులో చాలా కాలం నిలిచిపోతుంది. ఎందుకంటే నన్ను నేను పెద్దగా అన్వేషించని ఒక కొత్త కోణంలోకి ఈ పాత్ర నన్ను తీసుకెళ్లింది. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ "డీసీపీ రామన్ కుమార్ పాత్రలోని సంక్లిష్టతే నన్ను ఎక్కువగా ఆకట్టుకుంది. బయటకు చాలా ప్రశాంతంగా కనిపించే ఈ పాత్రలో లోపల ఎన్నో భావోద్వేగాలు, సంఘర్షణలు ఉన్నాయి. దర్యాప్తు సమయంలో ఆయన ఎదుర్కొనే ప్రశ్నలు కూడా ఈ పాత్రను మరింత ఆసక్తికరంగా మార్చాయి. ఈ సినిమా చివరి వరకు ఎలాంటి పక్షపాతం లేకుండా సాగుతూ.. ప్రేక్షకులు తమదైన కోణంలో కథను అర్థం చేసుకునే అవకాశం ఇవ్వడం నాకు బాగా నచ్చింది. డైరెక్టర్ మేఘనా గుల్జార్ మాట్లాడుతూ "డాయ్‌ర్హా కథను కేవలం ఏది పూర్తిగా సరైనది.. ఏది పూర్తిగా తప్పు అనే కోణంలో చూడలేం. ఇందులోని పాత్రల్లో మనకు గ్రే షేడ్స్ కూడా కనిపిస్తాయి. వాటి వెనుక ఉన్న సంక్లిష్టతను కూడా ఈ సినిమా ఆవిష్కరిస్తుంది. ఒక దర్శకురాలిగా ఇలాంటి గ్రే ఏరియాను తెరపై చూపించడం ఎప్పుడూ సవాలుతో కూడుకున్నదే అయినా.. అదే సమయంలో ఎంతో ఆసక్తికరంగా కూడా ఉంటుంది. జంగ్లీ పిక్చర్స్ సీఈఓ అమృతా పాండే మాట్లాడుతూ.."జంగ్లీ పిక్చర్స్‌లో మేం ఎప్పుడూ మన చుట్టూ ఉన్న ప్రపంచం నుంచి పుట్టుకొచ్చే కథలకే ప్రాధాన్యత ఇస్తుంటాం. ముఖ్యంగా నిజ జీవిత ఘటనలు, వాస్తవ అనుభవాల నుంచి స్ఫూర్తి పొందిన కథలు మమ్మల్ని మరింతగా ఆకట్టుకుంటాయి. పెన్ స్టూడియోస్ సీఎండీ డాక్టర్ జయంతీలాల్ గడా మాట్లాడుతూ సినిమా కేవలం వినోదాన్ని అందించడమే కాదు.. సరైన ప్రశ్నలను కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకురాగలదు."డాయ్‌ర్హా రెండో కోవకు చెందిన సినిమా. అందుకే ఈ కథ మాకు మరింత ప్రత్యేకం. మేఘనా గుల్జార్ ఎప్పటికప్పుడు ప్రేక్షకులను ఆలోచింప "జేసే సినిమాలను తెరకెక్కిస్తూ వస్తున్నారు.

'గుడ్ టైం' టీజర్ లాంచ్ ఈవెంట్

గుడ్ టైం సినిమాతో టీంకు గుడ్ టైం వస్తుందని పేర్కొన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ... యాక్టర్ అవ్వాలి అనుకున్నప్పటి నుంచి ఎన్నో కలలు ఉండేవి, అది ఈ సినిమాతో ఫుల్ ఫిల్ అవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేని, మధ్యతరగతి నుంచి వచ్చిన తనపై నమ్మకంతో ఇంత పెద్ద సినిమా బాధ్యతను తన భుజాలపై పెట్టిన డైరెక్టర్ చాణక్య, నిర్మాత రమేష్ ఇద్దరికీ ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. సినిమా ఇండస్ట్రీలో తన ప్రయాణం ఆరు సంవత్సరాల క్రితమే మొదలైందని, కానీ ఇప్పుడు గుడ్ టైం వచ్చిందని తెలిపారు. సినిమాను చిన్న సినిమా అనడం ఇష్టం లేదని ఇదొక నిజాయితీగా తీసిన అద్భుతమైన సినిమా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన హీరో నందుకు ధన్యవాదములు తెలిపారు. ఆయన సైక్ సిద్ధార్థ్ సినిమాను ఎలా ప్రమోట్ చేశారో దాని నుంచి చాలా నేర్చుకొని గుడ్ టైమ్ మూవీని ప్రమోట్ చేస్తానని తెలిపారు. అలాగే వంశీ నందిపాటి, శశికిరణ్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డైరెక్టర్ చాణక్య జిల్లా మాట్లాడుతూ.. మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కు విచ్చేసిన మీడియా మిత్రులకు, ముఖ్య అతిథులకు, చిత్ర యూనిట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా తర్వాత అందరి టైం గుడ్ గా మారుతుంది అని పేర్కొన్నారు.ఈ సినిమాలో ఒక ప్రత్యేకమైన ఎమోషన్ ఉంటుందని దాన్ని అందరూ థియేటర్లో బాగా ఎంజాయ్ చేస్తారంటూ తెలిపారు.వంశీ నందిపాటి మాట్లాడుతూ.. సినిమాను సపోర్ట్ చేయడానికి వచ్చిన హీరో నందు డైరెక్టర్ శశికిరణ్ తిక్క ఇద్దరికీ స్పెషల్ థాంక్స్ చెప్పారు. సినిమాను నిజంగా ప్రేమించే వాళ్లే ఇలా సపోర్ట్ చేస్తారని వ్యాఖ్యానించారు. ఇక సినిమాలో యాక్ట్ చేసిన ప్రతి ఒక్కరికి గుడ్ టైం రావాలని తెలిపారు.

ప్రొడక్షన్ నం.39 శ్రీ విష్ణు చిత్రం

యువ కథానాయకుడు శ్రీ విష్ణు, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం ప్రొడక్షన్ నం.39. నేటి యువత జీవితంలో ఎదురయ్యే అనుభవాలు, భావోద్వేగాలు, కలలు, ఆశలు, ఆకాంక్షలు, సవాళ్లను ప్రతిబింబించే కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సన్నివేశాలు, అన్ని రకాల భావోద్వేగాలతో కూడిన ఓ సరికొత్త ప్రయాణాన్ని ఈ సినిమా ఆవిష్కరించనుంది. ఈ సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ మేకర్స్ తాజాగా ఓ చిన్న గ్లింప్స్‌ను విడుదల చేశారు. యువత జీవితానికి దగ్గరగా ఉండే అంశాలతో రూపొందుతున్న ఈ గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచడంతో పాటు, కథ ఎలా ఉండబోతుందనే విషయంపై మరింత క్యూరియాసిటీని కలిగిస్తోంది. సహజమైన భావోద్వేగాలతో కూడిన ఈ కథ ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఏదో ఒక సందర్భాన్ని గుర్తు చేసేలా ఉండబోతోంది.ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. హారికా సూర్యదేవర నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. నాగ వంశీ సమర్పిస్తున్నారు. సన్నీ సంజయ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.యువతకు కనెక్ట్ అయ్యే కథాంశం, సహజమైన భావోద్వేగాలు, ఆహ్లాదకరమైన కథనంతో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నం.39 ప్రతి ఒక్కరూ తమను తాము చూసుకునేలా"ఇది మన అందరి కథ" అనే భావనను అందించనుంది.

'కాగితం పడవలు' : సాంగ్ విడుదల

వర్ధన్, కృష్ణప్రియ హీరో హీరోయిన్లుగా ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ కాగితం పడవలు. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి,.ఆర్ ప్రసాద్ రెడ్డి, వెంకట్రాజుల, గాయత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సెప్టెంబర్ 18న ఈ చిత్రం ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ సాంగ్ లాంచ్ చేశారు.సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో వర్ధన్ మాట్లాడుతూ: కాగితం పడవలు.. ఒక కాలువలో ప్రయాణం చేయాలని అనుకున్నాం. తెలియకుండానే ఒక సముద్రంలోకి వచ్చేశాం. ఎన్నోసార్లు ఒడ్డుకు వద్దాం అనుకున్నాం. కానీ ఇంకా చాలా దూరం వెళ్లాల్సి వచ్చింది. ఈ ప్రయాణంలో మాకు ఎంతగానో సపోర్ట్ చేసిన మా నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ రోజుల్లో సినిమా తీయడం కంటే దాన్ని రిలీజ్ చేయడం చాలా కష్టం. డైరెక్టర్ తుకారాం గారు చాలా అద్భుతంగా తీశారు. ఈ సినిమా పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సెప్టెంబర్ 18న థియేటర్స్‌లో కలుద్దాం. దర్శకుడు తుకారాం మాట్లాడుతూ: మా సినిమాకి మా నిర్మాతలే హీరోలు. మా నిర్మాతలు లేకపోతే ఈ సినిమా ఇంత దూరం వచ్చేది కాదు. మన ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రేమకథ ఉంటుంది. ఈ సినిమా చూస్తే మీ ప్రేమకథ మీకు గుర్తుకొస్తుంది. మీరందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడండి.

'రోమాంచకం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ

సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీబ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా రోమాంచకం. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొంది స్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూ గించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. యాక్టర్ కమల్ మాట్లాడుతూ నేను ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను. కానీ భద్రకాళీ పిక్చర్స్ ఆఫీస్ నుంచి ఈ సినిమా కోసం కాల్ వచ్చినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. యాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేను యాక్టర్ గా మారి ఇలాంటి ఒక మంచి సినిమాలో నటిస్తానని ఊహించలేదు. యాక్టర్ సోహాన్ మాట్లాడుతూ అర్జున్ రెడ్డి సినిమా చూశాక థ్రిల్ ఫీలయ్యాను. ఇప్పుడు అదే సంస్థలో నేను నటుడిగా అరంగేట్రం చేస్తుండటం సంతోషంగా ఉంది. యాక్టర్ మణి మాట్లాడుతూ నేను సుమంత్, వెంకటేష్ మేమంతా ఫ్రెండ్స్. మేమంతా బయట ఎలా సరదాగా ఉంటామో సినిమా లోనూ అదే ఫన్ రిఫ్లెక్ట్ అవుతుంది. యాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఈ సినిమాతో మీకు మరో నాలుగు సినిమాలు వస్తే నాకు చాలా సంతోషం అని అనేవారు ప్రణయ్ అన్న. ఆయనకు మా మీద ఉన్న ప్రేమకు ఎంతో హ్యాపీగా ఫీలయ్యాం. డీవోపీ పవన్ పప్పుల మాట్లాడుతూ ఈ సినిమాకు డీవోపీ వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

'సీక్రెట్ సోల్జర్' ట్రైలర్ లాంచ్

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, అక్కి విశ్వనాథ్ రెడ్డి స్పై డ్రామా సీక్రెట్ సోల్జర్ ట్రైలర్ లాంచ్నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందు తున్న యూనిక్ స్పై డ్రామా సీక్రెట్ సోల్జర్. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘుబాబు, రంగ స్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. సూర్య శ్రీనివాస్ హిట్ 3 సినిమా సమయంలో ఈ సినిమా గురించి చెబుతూ ఉండేవారు. నాకు ఈ ట్రైలర్ చాలా నచ్చింది. ట్రైలర్‌లో కష్టం కనిపించింది. చాలా కష్టపడి సినిమాను తీశారు అనే ఫీలింగ్ ట్రైలర్ కలిగించింది. రైటర్, డైరెక్టర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ.. సీక్రెట్ సోల్జర్ ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఈ సినిమా సెన్సార్‌లోనే 8 నెలల పాటు ఉందని విన్నాను. కచ్చితంగా అందరికీ నచ్చడం వల్లే సెన్సార్ నుంచి బయటకు వచ్చింది. శాన్వి మాట్లాడుతూ.. నిహాల్ నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్. సినిమా కథ నాకు తెలుసు. ఇందులో చాలా బలమైన ఎమోషన్ ఉంది. ఫ్రెండ్షిప్ ఉంది. అది నాకు చాలా నచ్చింది. హీరో నిహాల్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. శాన్వి మా ప్రాజెక్ట్‌ను చాలా సపోర్ట్ చేసింది. తన అదృష్టం మాకు కూడా కలిసొస్తుందని నమ్ముతున్నాను.బీవీఎస్ రవి గారు, శైలేష్ కొలను గారు వచ్చి సపోర్ట్ చేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. . చాలా అద్భుతమైన సినిమా తీశాం. సెప్టెంబర్ 18న రిలీజ్ అవుతుంది. ఈ కమల్ కామరాజు మాట్లాడుతూ.. డైరెక్టర్ కథ చెప్పినప్పుడు నాకు చాలా సర్‌ప్రైజ్‌గా అనిపించింది.

రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణకు ఘన సత్కారం

నెల్లిమర్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త

విధుల్లో అంకితభావం ప్రదర్శించిన అధ్యాపకులకు ప్రజల్లో ఎప్పటికీ ఆదరణ ఉంటుందని ఇంటర్మీడియట్ విద్యా విభాగం ఆర్ఐఓ తవిటి నాయుడు అన్నారు. నెల్లిమర్లలోని సికేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన మజ్జి సత్యనారాయణ దంపతులకు కళాశాల ఆవరణలో సోమవారం సహచర అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తవిటి నాయుడు మాట్లాడుతూ సత్య నారాయణ 37 సంవత్సరాల సుదీర్ఘకాలం లెక్చరర్గా, ప్రిన్సిపల్గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, కళాశాలల అభివృద్ధికి కృషి చేశారని ప్రశంసించారు. సత్యనారాయణను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు, పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకురాలు లెంక సంధ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విద్యార్థులు చేసిన పలు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

-రజక సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు

విజయనగరం, ఆగస్టు 31, ప్రభాతవార్త

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీ రజక ఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ దేశంలోని 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారన్నారు. ఇక్కడ కూడా ఎస్సీ జాబితాలో చేర్చుతామని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు హామీ ఇచ్చారని చెప్పారు. ఆ హామీ వెంటనే నెరవేర్చాలని భాస్కరరావు డిమాండ్ చేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు ఈశ్వరరావు, కార్యదర్శి చిన్న, ఉపాధ్యక్షుడు శీల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన ఎంపీడీవో

గజపతినగరం ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంక్ ను సోమవారం ఎంపీడీవో బి.కళ్యాణి పరిశీలించారు. నిబంధనల ప్రకారం వాటర్ ట్యాంక్ క్రమం తప్పకుండా శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి, మండల డిప్యూటీ ఎంపీడీవో శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కరపత్రాలు పంపిణీ

గజపతినగరం ఆగస్టు 31 ప్రభాతవార్త

గజపతినగరం మార్కెట్ జంక్షన్ వద్ద పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2, మూడు వ తేదీల్లో విజయనగరం కలెక్టరేట్ వద్ద జరిగే 36 గంటల నిరసన దీక్షలో కార్మికులంతా పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి పిలుపునిచ్చారు.

రంగరాయపురం గ్రామంలో వోల్టేజ్ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన మాజీ జడ్పీటీసీ కరెడ్ల

లక్కవరపుకోట ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలో రంగరాయపురం గ్రామంలో కొంతకాలంగా వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను లక్కవరపుకోట మాజీ జెడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు లక్కవరపుకోట మండలం ఏపీఈపిడిసిఎల్ ఏఈ దృష్టికి తీసుకెళ్లి గ్రామ ప్రజల ఇబ్బందులను ఏఈకి వివరించగా స్పందించిన ఏ ఈ గ్రామంలోకి సోమవారం వచ్చి 100 కెవిఏ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థల వారం రోజుల్లోగా వోల్టేజ్ సమస్యను పరిష్కరించి, అవసరమైన 100కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తామని ఏఈ హామీ ఇచ్చారు. దీంతో రంగరాయపురం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన కరెడ్ల ఈశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

నెల్లిమర్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త

పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని నెల్లిమర్ల తహసీల్దార్ కె శ్రీకాంత్ సూచించారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని సతివాడ స్వర్ణ గ్రామ కార్యాలయంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌర హక్కులను అతిక్రమించిన, వాటికి భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పు అని ఆయన సూచించారు. ఎంపీడీవో శంకర్ జగన్నాథం, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి రాంజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్వేయర్ మృతి

కురుపాం, ఆగస్టు31, ప్రభాతవార్త

కురుపాం మండలంలో మొండెంఖల్ గ్రామానికి చెందిన గౌడు మన్మధ (43) సోమవారం ఇంటి వద్ద గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. మన్మధ గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్ గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఇంటి వద్ద ఉన్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మన్మధ మృతితో మొండెంఖల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విధుల్లో భాగంగా ప్రజలకు సేవలందిస్తూ అందరితో కలివిడిగా ఉండే ఆయన ఆకస్మిక మృతి పట్ల సహచర ఉద్యోగులు, గ్రామస్తులు, బంధువులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి సానుభూతి తెలిపారు.

ప్రభుత్వభూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సాలూరు, ఆగస్టు31, ప్రభాతవార్త

సాలూరు మండల నేలపర్తి పంచాయతీ దుడ్డ సాగరం రెవెన్యూలో భూమిని కబ్జాచేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎంపార్టీ మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సాలూరు పట్టణానికి చెందిన వ్యాపారి ఈ భూమిని ఆక్రమణ చేయడమే కాకుండా చదును చేయడం జరిగిందన్నారు.అలాగే ఇదేవ్యాపారి గతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చేపలు చెరువుచేసి పెద్దగెడ్డ నీళ్లను ఆయకట్టుకు రాకుండా తరలించాలని ప్రయత్నం చేయగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనచేసి పోరాటం చేసిన దని గుర్తుచేశారు. అంతేకాకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన జరిగిస్తామన్నారు.అలాగే ఇప్పుడు కూడ ఆక్రమణ చేసిన భూమిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మర్రి రాము, సుబ్బారావు,చిన్నరాజు,వంతల రమేష్,తులసి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

'ప్రజా దర్బార్' -52 వినతులు స్వీకరణ

లక్క వరపు కోట, ఆగస్టు 31 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి స్పష్టం చేశారు. ఎల్.కోటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి మొత్తం 52 వినతులు వచ్చాయి. వీటిలో అత్యధికంగా సామాజిక పింఛన్లకు సంబంధించి 29 అర్జీలు దాఖలయ్యాయి. అలాగే భూ సమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర రెవెన్యూ అంశాలపై 18 వినతులు, విద్యుత్ సమస్యలపై 3 అర్జీలు, గృహ నిర్మాణం (హౌసింగ్), జిల్లా వైద్యారోగ్యశాఖ (డీఎంహెచ్ఓ) పరిధికి సంబంధించి ఒక్కొక్కటి చొప్పున వినతులు నమోదయ్యాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

నిరవధిక ధర్నాను విజయవంతం చేయండి : జిసిహెచ్ జి శర్మ

రామభద్రపురం, ఆగస్టు 31,ప్రభాతవార్త

టెట్, ఆర్థిక సమస్యల పరిష్కారముకై టెట్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సెప్టెంబర్ 2వ తేదీనుండి విజయవాడ విద్యాభవన్ ఎదుట ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరవధిక ధర్నాను విజయవంతం చేయాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానికి ఉన్నత పాఠశాలలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయులతో కలసి విడుదల చేశారు. జెసి రాజు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండిమినహాయింపు నివ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలి. ఉపాధ్యాయులకు పాస్ మార్కులను 40 శాతం లేదా 60 మార్కులకు తగ్గించాలి. ఆఫ్ లైన్ విదానంలో పరీక్షను నిర్వహించాలి. గణితం, సైన్స్ బోధించే ఉపాధ్యాయులకు వారి వారి సబ్జెక్టులోనే టెట్ పరీక్ష నిర్వహించాలి. పెండింగ్ ఆర్థిక బకాయిలను చెల్లించాలి. పిఆర్సి కమిషన్నియామకం, మధ్యంతర భృతి ప్రకటన చేయాలి, డిఏ బకాయిలను చెల్లించాలనీ డిమాండ్స్‌తో నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సమావేశంలో జి సిహెచ్ జి శర్మ,ప్రభాకర్ బి రామారావు, ఏ లక్ష్మణ, సిహెచ్ వేంకట, అప్పల స్వామి నాయుడు ఆర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలం

-బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం, ఆగస్టు 31,ప్రభాతవార్త

నిత్యవ సర సరుకులు తగ్గించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆరోపించారు. మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయ న విలేఖర్ల సమావేశం నిర్వహించారు. నిత్యవసర ధరలు ఇష్టారాజ్యంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై నియంత్రణ చేయకపోవ దంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా పెంచుకుంటూ పోతున్నారన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. ఇప్పటికీ పింఛన్లు, గృహాలు మంజూరు చేయకపోవడంతో ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేక ఉందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘోరంగా ఓటమి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చొక్కాపు రామకృష్ణ, ద్దరు పైడిరాజు, కిర్ల చంద్రశేఖర్, నడిమింటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

'శివారు భూములకు సాగునీరివ్వండి'

గరుగుబిల్లి, ఆగస్టు31, ప్రభాతవార్త

గరుగుబిల్లి మండలానికి పూర్తిస్థాయిలో జంఝావతి నుంచి సాగునీరు ఇవ్వాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యడ్ల శ్రీనివాసరావుతో పాటు పలువురు రైతులు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని కోరారు. సోమవారం ఆమెను క్యాంప్ కార్యాలయం లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఏటా శివారు గ్రామాలకు సాగునీరు సరఫరా కాకపోవడంతో రైతులకు పంట నష్టం జరుగుతోందన్నారు. జంఝావతికి సంబంధించి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే మండలానికి సాగు నీటి సమస్య తప్పుతుందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆమె... ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. నిధులు మంజూరుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

మాతుమూరు గ్రామానికిచెత్త డబ్బాలు అందజేసిన ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ

పాచిపెంట, ఆగస్టు 31, ప్రభాతవార్త

మాతుమూరు గ్రామపంచాయతీ సచివాలయం పరిధిలో గ్రామంలో గల దుకాణాలు యజమానులందరికీ చెత్త చెత్తను నిల్వ చేయు డ్రమ్ములను సాలూరు ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ ఆర్థిక సహాయంతో ఎంపీడీవో బివిజె పాత్రో ఆధ్వర్యంలో అందజేశారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ మాతమూరు గ్రామాన్ని స్వచ్ఛమతమూరు గ్రామంగా తయారు చేసిన సంకల్పంతో గ్రామంలో ప్లాస్టిక్ మరియు వ్యర్థాలను ప్రతి దుఃఖాన్దారుడు ఈ డ్రమ్ముల్లో నిలవచేసి ప్రతిరోజు మీ వద్దకు వచ్చే ట్రై సైకిల్ తో గ్రీన్ అంబాసిడర్లు వచ్చి చెత్తను బయట పారబోయుటకు వీలుగా మీరందరూ సహకరించాలని తెలియజేశారు. మాతమూరు గ్రామాన్ని చెత్త లేని గ్రామంగా ప్లాస్టిక్ లేని గ్రామంగా తయారు చేయడమే లక్ష్యంగా చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి గ్రామాన్ని బాగు చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వ్యాపారస్తులు ప్రజలు స్వచ్ఛ మాతమురుకు సహకరించాలి అని కోరారు. ఎంపీడీవో మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పంచాయతీ సచివాలయం కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

స్కూల్లో నడత్రోవను సొంత నిధులతో క్రషర్ బుగ్గి వేయించిన మురళి

బలిజిపేట ఆగస్టు 31 ప్రభాతవార్త

బలిజిపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెయిన్ రోడ్డు నుండి స్కూల్ కి లోపలికి వెళ్లే మార్గం చినుకు పడితే బురదగా మారడంతో విద్యార్థిని విద్యార్థులు స్కూలుకి నడిచి వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంగాపురం ఎంపీటీసీ గుల్లపల్లి మురళి స్పందించి తన సొంత నిధులతో విద్యార్థుల విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండటం క్రషర్ బగ్గి వేయించారు ఇప్పుడు ఆనందంతో విద్యార్థులు నడుచుకుంటూ వెళ్తున్నారు బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మురళి ధన్యవాదాలు తెలిపారు.

విద్యా సౌరశక్తి పీఠంలో వైభవంగా అతి రుద్ర మహాయాగం

గరివిడి, ఆగస్టు 31,ప్రభాతవార్త

గరివిడి సూర్య సదనం, విద్యా సౌరశక్తి పీఠంలో అతి రుద్ర మహా యాగం వైభవంగా ప్రారంభమైంది. లోక కళ్యాణార్థం విశ్వశాంతిని, దేశ అభ్యున్నతిని ఆకాం క్షిస్తూ విశేష యజ్ఞం మహా మృత్యుంజయ సహిత అతిరుద్ర యాగం వైభవోపేతంగా వేద పండితులు మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. సోమ వారం యజ్ఞాంతర గతంగా విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచగవ్యప్రాసన రక్షా సూత్రధారణ దీక్ష వస్త్రధారణ అఖండ దీప స్థాపన, కుండ మండప సంస్కారము అగ్ని ప్రతిష్టాపన తదితర ఆగం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. 54 మంది ఋత్విజ్ఞులు మహా రుద్ర పారాయణ, సర్వతోభద్ర మండలం చాతుర్లింగతోభద్ర మండలం రుద్రమండల అర్చన ఆరాధనలు విశ్వశాంతి మంత్ర హవనము భక్తితత్వంతో నిర్వహించారు. యజ్ఞాధ్వర్యులైన బ్రహ్మశ్రీ వేమకోటి సూర్యనారాయణ శర్మ నేతృత్వంలో యాగం వేడుకగా నిర్వహించారు. యాగంలో వారణాసికి చెందిన అశోక్ గోయల్ కృష్ణ మోహన్ శర్మ (హైదరాబాద్), ఉజ్జయిని తదితర ప్రాంతాలకు చెందిన వేద పండితులు పెక్కు సంఖ్యలో పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త 25

బస్సు నుండి పడి విద్యార్థికి గాయాలు

కురుపాం, ఆగస్టు31 ప్రభాత వార్త

బస్సు దిగుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థి కింద పడి గాయాలు అయ్యాయి. ససోమవారం గుమ్మలక్ష్మీపురం నుంచి కురుపాం ఆదర్శ పాఠశాలకు బస్సులో లేవిడి గ్రామం నుండి వస్తున్న 6వ తరగతి విద్యార్థి డి. మహేష్ ప్రమాదానికి గురయ్యాడు. ఎండీఓ కార్యాలయం జంక్షన్ వద్ద బస్సు దిగుతున్న సమయంలో డ్రైవరు బస్సుని ముందుకు వెళ్లడంతో ప్రమాదవశాత్తూ బస్సు వెనుక టైర్ విద్యారి కాలికి తగలడంతో గాయాలయ్యాయి. దీంతో అక్కడున్న స్థానికులు వెంటనే స్పందించి విద్యార్థిని కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.విద్యార్థిని పరీక్షించిన వైద్యాధికారులు కాలి వేలు దగ్గర గాయం కావడంతో ఎనిమిది కుట్లు వేసి చికిత్స అందించారు. అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందించారు.

నవోదయ పాఠశాలకు ఎంపికైన సాయి మోక్షిత్

దత్తిరాజేరు ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలోని కోమటిపల్లి న్యూటన్ పబ్లిక్ స్కూల్లో ఐదో తరగతి చదివి ఆరో తరగతి నవోదయ స్కూల్లో కోసం పరీక్షలు రాసిన, దత్తి సాయి మోక్షత్ నవోదయ పరీక్ష ఫలితాలో మూడో జాబితాలోసీట్ సాధించాడని, కళాశాల ప్రిన్సిపాల్ బడే ప్రసాద్ తెలిపారు. ఈ సంవత్సరం న్యూటన్ పబ్లిక్ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు నవోదయ కళాశాలకు ఎంపికయ్యారన్నారు, ప్రతి సంవత్సరం మా స్కూల్ నుండి నవోదయ స్కూల్‌కు నాలుగు ఐదు సీట్లు విద్యార్థులు సాధిస్తున్నారు అన్నారు, పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదలే సీట్లు సాధిస్తున్నారని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, వంగర గ్రామానికి చెందిన దత్త సాయి మోక్షిత్ తండ్రి వైసిపి మండల యువజన విభాగ అధ్యక్షునిగా పనిచేస్తున్నాడు. కుమారుడుకు నవోదయ స్కూల్‌లో సీటు రావడంతో తల్లిదండ్రులు, మామయ్య శంకర్ ఆనందం వ్యక్తం చేశారు.

41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవ వారోత్సవ ర్యాలీ

కొత్తవలస, ప్రభాతవార్త

వియ్యంపేటలో డా'.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులంలో వైస్ ప్రిన్సిపాల్ పి.మాధవి ఆధ్వర్యంలో వైద్యాధికారి ఎ.దీపిక సమక్షంలో జాతీయ నేత్ర దాన పక్షోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ సి.హెచ్.ఈశ్వరరావు తెలిపారు. వైద్యాధికారి దీపిక మాట్లాడుతూ ఏ వయస్సు వారైనా, బీపీ. షుగర్, కళ్ళజోడు పెట్టుకునేవారు ఐన కళ్ళు దానం చేయవచ్చునని తెలిపారు. మరణించిన 6నుండి 8 గంటలు లోపు నేత్రాలను తీయవల్సి ఉంటుందని, దగ్గరలో ఉన్న ఐ.బ్యాంక్‌కి సమాచారం అందించాలని తెలిపారు. నేత్ర దానం మహాదానం, అన్నీ దానాలు కన్నా నేత్ర దానం మిన్న అని, సర్వేంద్రియానం నయనం ప్రధానమని ర్యాలీ నిర్వహించారు.వైస్ ప్రిన్సిపాల్ మాధవి, స్టాఫ్ నర్స్ దీప, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ.ఎన్.ఎం, లక్ష్మీ, ఆశ వర్కర్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

గరివిడి, ఆగస్టు 31,ప్రభాత వార్త:

తెలుగుదేశం పార్టీ పటిష్టానికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని టీడీపీ రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కోరారు. గరివిడి మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమై ఆయన మాట్లాడారు. కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయం తో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు కి టిడిపి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.భవిష్యత్తు చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలు పై ఆయన దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, గొట్టిముక్కల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

వెదుళ్ళవలస స్మశాన వాటిక స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

గరివిడి, ఆగస్టు 31, ప్రభాత వార్త

మండలంలోని వెదుళ్ళవలస గ్రామ స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందని చీపురుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకుడు మన్నెపురి శ్రీనివాసరావు పిర్యాదు చేసారు. పిర్యాదు ప్రతిని గరివిడి డెప్యూటీ తహసీల్దార్ ఇందిరకు అందించారు. ఇప్పటికే కొంత స్థలం ఆక్రమణకు గురైందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని కోరారు. భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌గా ఉద్యోగ ప్రస్థానం... డి.ఎస్.పి స్థాయికి చేరి

అలుగోలులో సంబరాలు : డీఎస్పీ వెంకటరమణకు ఘన సత్కారం

నెల్లిమర్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం విజయనగరానికి 26 కిలోమీటర్ల దూరం.. అదో కుగ్రామం.. అలుగోలు గ్రామం.. ఊరంతా వ్యవసాయదారులే.. అలాంటి కుగ్రామం నుంచి సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన నాగారపు వెంకటరమణ స్వగ్రామంలోనే ప్రాథమిక, సెకండరీ విద్యను పూర్తి చేసి స్వశక్తి, స్వయంకృషి, పట్టుదలతో తొలుత 2000లో కానిస్టేబుల్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి తనేంటో నిరూపించుకున్నాడు. కానిస్టేబుల్ ఉద్యోగంతోనే సంతృప్తి చెందక మరింత పట్టుదల పెంచుకొని 2004లో మరోసారి తన ప్రతిభను నిరూపించుకొని రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికై ఇటు కుటుంబానికి, అటు గ్రామానికి కీర్తి ప్రతిష్టలు పెంచాడు. విధుల్లో అంకితభావం ప్రదర్శించడంతోపాటు పనిచేసిన అన్ని ప్రాంతాల్లోనూ ఉన్నతాధి కారుల ప్రశంసలు అందుకొని సబ్ ఇన్స్పెక్టర్ నుంచి 2017లో రిజర్వ్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందారు. విశాఖపట్నం రూరల్, పల్నాడు, విశాఖపట్నం సిటీ ప్రాంతాల్లో రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా అత్యుత్తమ సేవలు అందించి తాజాగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డి.ఎస్.పి)గా పదోన్నతి సాధించి అలుగోలు కీర్తిని రెపరెపలాడించారు. ప్రతిష్టాత్మక డీఎస్పీ అధికారి స్థాయికి చేరుకోవడంతో అలుగోలు గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. డి.ఎస్.పి హోదాలో తొలిసారిగా స్వగ్రామం అలుగోలుకు చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. తల్లిదండ్రులు సూరి, ఎరకమ్మలతో పాటు బంధువుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. డీఎస్పీ వెంకటరమణ దంపతులకు ఘన సత్కారం ఏ.ఆర్ డి.ఎస్.పిగా పదోన్నతి పొంది గ్రామానికి తొలిసారిగా చేరుకున్న నాగారపు వెంకటరమణ, అన్నపూర్ణ దంపతులను గ్రామంలో గ్రామ పెద్దలు, బంధువులు ఘన సత్కారం చేశారు. దుస్సాలవులతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. వైస్ ఎంపీపీ సారికి వైకుంఠం, మాజీ ఎంపీటీసీలు కురిమినేని దివాకరరావు, ఆల్తి ఆదినారాయణ, గ్రామ పెద్దలు ఆల్తి బాబూరావు, నారాయణప్పల నాయుడు, బిక్కవోలు రమణ, రెల్లి అప్పలస్వామి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాలివాహన సంఘం సభ్యులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భం, మెరకముడిదం జంక్షన్‌లో వాహనాల తనిఖీ

మెరకముడిదాం, ఆగస్టు 31, ప్రభాతవార్త



మండలంలో ప్రజలకు శక్తి యాప్ వల్ల కలిగే లాభాల గురించి బుధరావు వలసి ఎస్ఐ జె లోకేష్ కుమార్ తెలియజేయడమైనది, మహిళల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి అవగాహన కల్పించడం, ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదేశాలు జారీ చేయడమైనది ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

01-09pg10.qxd:01-09pg10.qxd 1/1/02 6:08 AM Page 1

దులీప్ ట్రోఫీలో తిలక్ వర్మ శతకం

న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ(225 బంతుల్లో 7 ఫోర్లతో 106 నాటౌట్) సెంచరీతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీలో సౌత్‌జోన్‌కు సారథ్యం వహిస్తున్న తిలక్ వర్మ నార్త్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో అజేయ సెంచరీతో సత్తా చాటాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై తిలక్ తన క్లాస్ బ్యాటింగ్‌తో ఆకట్టుకోవడంతో, సౌత్ జోన్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగుల ఆధిక్యం లభించింది. తిలక్ తో పాటు శ్రేయస్ గోపాల్(87) సత్తా చాటడంతో రెండో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి సౌత్ జోన్ 94 ఓవర్లలో 9 వికెట్లకు 285 పరుగులు చేసింది. నార్త్ జోన్ బౌలర్లలో గుర్నూర్ బ్రార్(4/70) నాలుగు వికెట్లు తీయగా, అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ తలో రెండు వికెట్లు తీసారు. 0 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును తిలక్, శ్రేయస్ తో కలిసి ఆదుకున్నాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 175 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సెంచరీ ముంగిట శ్రేయస్ గోపాల్ ఔటైనా, టెయిలెండర్ల సాయంతో సెంచరీ పూర్తి చేసుకున్న తిలక్ అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ 59.1 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. ఖ్రమాన్ ఇక్బాల్(76) ఒక్కడే హాఫ్ సెంచరీతో సత్తా చాటగా, కన్హయ వధవాన్(35) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌత్ జోన్ బౌలర్లలో విద్వత్ కావేరప్ప(4/64) 4 వికెట్లు తీయగా, నిదీష్(2/36), తనయ్ త్యాగరాజన్(2/31) రెండేసి వికెట్లు, కావురి సాయితేజ, శ్రేయాస్ గోపాల్‌కు చెరో వికెట్ దక్కింది.

యుఎస్ ఓపెన్‌లో జొకోవిచ్ సంచలన ఓటమి

న్యూయార్క్: యూఎస్ ఓపెన్ 2026 లో నోవాక్ జొకోవిచ్ అనూహ్యంగా ఓటమితో తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, అర్జెంటీనాకు చెందిన మరియానో నవోన్ తొలి రోజు అతిపెద్ద సంచలనాన్ని సృష్టించాడు. మరోవైపు, మాజీ ఛాంపియన్ డానియల్ మెద్వెదేవ్ స్ట్రెయిట్ సెట్స్ విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. నాలుగుసార్లు యూఎస్ ఓపెన్ ఛాంపియన్, 24 సార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన నాలుగో సీడ్ జొకోవిచ్, ఆర్థర్ ఆషే స్టేడియంలో నాలుగు గంటల 36 నిమిషాల పాటు సాగిన సుదీర్ఘ పోరులో నవోన్ చేతిలో 7-6(5), 5-7, 4-6, 6-2, 6-1 తేడాతో ఓడిపోయాడు. 2006 ఆస్ట్రేలియన్ ఓపెన్ తర్వాత ఒక గ్రాండ్ స్లామ్‌లో తొలి రౌండ్‌లోనే జొకోవిచ్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. జోకోవిచ్ రెండు సెట్లకు ఒకటి ఆధిక్యంలో ఉండి, నాలుగో సెట్‌లో ఆరంభంలోనే ఒక బ్రేక్ సాధించినప్పటికీ, నవోన్ నిర్ణయాత్మకంగా పుంజుకున్నాడు. ఆ అర్జెంటీనా ఆటగాడు చివరి రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించి తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని దక్కించుకున్నాడు. కాగా 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ అయిన మెద్వెదేవ్, ఫ్రెంచ్ క్వాలిఫయర్ హ్యూగో గాస్టన్‌ను రెండు గంటల 14 నిమిషాల పోరులో 6-4, 6-2, 6-4 తేడాతో ఓడించి ఫ్లషింగ్ మెడోస్‌కు మరింత సునాయాసంగా తిరిగి వచ్చాడు. ఈ విజయంతో అతను ఏటీపీ లైవ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ముందుకు వెళ్లి 6వ స్థానానికి చేరుకున్నాడు.

అఫ్ఘాన్‌తో టి20 సిరీస్.. టీమిండియాలో ముగ్గురు స్టార్లు ఔట్!

న్యూఢిల్లీ: అఫ్ఘానిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ సెప్టెంబరు 13 నుంచి ప్రారంభం కానుంది. భారత్-అఫ్ఘానిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలో జరగనుంది. దీనికి సంబంధించి సెప్టెంబరు 3న సెలెక్షన్ కమిటీ సమావేశమై భారత జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా యువ ఆటగాళ్లకు ఎక్కువగా అవకాశాలు దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే అఫ్ఘాన్ సిరీస్‌కు ఎంపిక చేయాల్సిన జట్టులో ముగ్గురు కీలక స్టార్ ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఇప్పుడు సెలెక్టర్లకు సవాలుగా మారింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అతడు అందుబాటులో లేకపోతే యువ పేసర్ ప్రిన్స్ యాదవ్‌కు మరోసారి అవకాశం దక్కే అవకాశం ఉంది. తక్కువ మ్యాచ్‌ల్లోనే ఆకట్టుకునే ప్రదర్శన చేయగా, ఆరు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు సాధించడం అతడి సామర్థ్యాన్ని చాటుతోంది. అలాగే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా ఫిట్‌నెస్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. హార్దిక్ అందుబాటులో లేకపోతే ఆల్‌రౌండర్ స్థానాన్ని భర్తీ చేయడం సెలెక్టర్లకు పెద్ద పరీక్షగా మారనుంది. హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న నితీశ్ కుమార్ కూడా ప్రస్తుతం పూర్తి ఫిట్‌గా లేడు. అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌లో గాయపడిన అతడు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. మరోవైపు స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫిట్‌నెస్ పరీక్షలో సానుకూల ఫలితం సాధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పూర్తి ఫిట్‌గా ఉన్నందున అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు అతడిని ఎంపిక చేసే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నితీశ్ ఫిట్‌గా లేకపోతే సూర్యాంశ్ షెడ్గేకు అవకాశం దక్కే అవకాశముంది. అయితే బ్యాట్, బంతితో అతడి ప్రదర్శన ఇంకా ఆశించిన స్థాయిలో లేదు. అదే సమయంలో శివమ్ దూబే జట్టులో ఉండే అవకాశం ఉన్నందున.. షెడ్గేను అదనపు ఆల్‌రౌండర్‌గా బ్యాకప్ ఆప్షన్‌గా ఎంపిక చేసే అవకాశముంది. పేసర్ హర్షిత్ రాణా ఎంపిక కూడా అనుమానంగానే ఉంది. అతడు అందుబాటులో లేకపోతే వేగంతో ఆకట్టుకున్న మయాంక్ యాదవ్‌కు మరోసారి జాతీయ జట్టులో చోటు దక్కొచ్చు.

ఆట

ఆసియా కప్ క్వాలిఫైయర్స్‌లో భారత్ విజయం

1-0 తేడాతో సిరియా ఓటమి

తాష్కెంట్: ఎఎఫ్‌సి అండర్ 20, ఆసియా కప్ 2027 క్వాలిఫైయర్స్‌లో భారత్ సిరియాను ఓడించింది. సోమవారం తాష్కెంట్‌లోని దోస్లిక్ స్టేడియంలో సిరియాపై 1-0 తేడాతో స్వల్ప విజయంతో భారత్ తన ఏఎఫ్‌సి అండర్20 ఆసియా కప్ 2027 క్వాలిఫయర్స్ ప్రచారాన్ని ప్రారంభించింది. 86వ నిమిషంలో సింగమయుమ్ షమీ కట్ బ్యాక్ నుండి బంతిని నెట్‌లోకి పంపి చివరి నిమిషంలో గోల్ సాధించాడు. కొద్ది నిమిషాల తర్వాత ఒమాంగ్ దోడుమ్ ఇచ్చిన క్రాస్‌ను గున్లీబా వాంగ్‌ఖీరక్‌పామ్ గోల్‌గా మలచడంతో, బ్లూ కోల్ట్స్ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేశామని భావించారు. కానీ అది ఆఫ్ సైడ్ అని ప్రకటించబడింది. కాగా వచ్చే ఏడాది చైనాలో జరగనున్న ఖండాంతర టోర్నమెంట్‌లో స్థానం కోసం ఇరు జట్లు ఎదురుచూస్తున్నాయి. కేవలం ఎనిమిది గ్రూప్ టాపర్లు, ఏడు ఉత్తమ రన్నరప్‌లు మాత్రమే ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. భారత్, సిరియాలు గ్రూప్ బి లో ఉన్నాయి, ఇందులో బంగ్లాదేశ్, ఉజ్బెకిస్తాన్ కూడా ఉన్నాయి. భారత జట్టు తొలిసారిగా అండర్20 ఆసియా కప్‌లో అడుగుపెట్టే ప్రయత్నంలో భాగంగా, తదుపరి మ్యాచ్ ఆతిథ్య ఉజ్బెకిస్తాన్‌తో తలపడనుంది.

ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్:

భారత్ మహిళల జట్టు ఖరారు

న్యూఢిల్లీ: న్యూఢిల్లీలో ఎంపిక ట్రయల్స్ ముగిసిన అనంతరం, అమెరికాలో జరగనున్న అండర్23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ల కోసం భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మహిళల జట్టును సోమవారం ఖరారు చేసింది. రోజంతా జరిగిన ఈ ట్రయల్స్‌లో, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ప్రముఖ రెజ్లింగ్ రాష్ట్రాలకు చెందిన రెజ్లర్లు మొత్తం 10 వెయిట్ కేటగిరీలలో భారత బృందంలో స్థానాల కోసం పోటీపడ్డారు.

ఎంపిక ట్రయల్స్‌లో హర్యానా ఆధిపత్యం చెలాయించి, పలువురు రెజ్లర్లు అగ్రస్థానాలు సాధించగా, మహారాష్ట్ర కూడా పలు వెయిట్ కేటగిరీలలో బలమైన ప్రదర్శన కనబరిచింది. 50 కేజీల విభాగంలో పర్వీన్ అగ్రస్థానం సాధించగా, 53 కేజీల విభాగంలో స్వీటీ విజయం సాధించింది. 55 కేజీల విభాగంలో మహారాష్ట్రకు చెందిన అహల్యా షిండే అగ్రస్థానంలో నిలవగా, 57 కేజీల విభాగంలో నేహా శర్మ ప్రథమ స్థానంలో నిలిచింది. 59 కేజీల విభాగంలో కోమల్ అగ్రస్థానం సాధించగా, 62 కేజీల విభాగంలో నేహా విజయం సాధించింది.

65 కేజీల విభాగంలో వైష్ణవి పాటిల్ మొదటి స్థానం కైవసం చేసుకోగా, 68 కేజీల విభాగంలో మాన్సీ లాథర్ అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్రకు చెందిన అమృత పూజారి 72 కేజీల విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, దీక్షా మాలిక్ 76 కేజీల విభాగంలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు.

వాణిజ్యం

మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ఊపు

7.8 శాతం జిడిపి వృద్ధి

అసాధారణ ఘనత: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 31: చమురు ధరల హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో సమస్యలు, ప్రపంచవ్యాప్త అనిశ్చితి పరిస్థితులు ఉన్నప్పటికీ, 2026-27 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం జిడిపి వృద్ధిని సాధించడం ఒక "అసాధారణ ఘనత్ణ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. తాజా జిడిపి గణాంకాలపై స్పందిస్తూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య కూడా భారత్ బలమైన ఆర్థిక వృద్ధిని సాధించడంలో ప్రజల సమిష్టి శక్తి దోహదపడిందని ప్రధాని మోడీ అన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "ప్రపంచ అనిశ్చితి పరిస్థితుల నడుమ చమురు ధరల హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థ సమస్యలు ఉన్నప్పటికీ, మన ప్రజల సమిష్టి శక్తి భారత్ ఇటువంటి వృద్ధిని సాధించేలా చేసింద్ణి అని ప్రధాన మంత్రి అన్నారు.

సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌తో 50-60వేల ఉద్యోగాలు

- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, ఆగస్టు 31: 'సెమికాన్ 2.0 పథకణ్ములోని ఆరు ప్రధాన విభాగాలకు సంబంధించిన నోటిఫికేషన్లను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వేలు, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ, భారతదేశ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు. 'ఇది భారతదేశ సెమీకండక్టర్ డిజైన్, తయారీ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. మొదటి 'సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ణ ద్వారా వచ్చిన ఊపును కొనసాగిస్తూ, ఈ పథకం చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ప్యాకేజింగ్ నుండి పరికరాలు, మెటీరియల్స్, పరిశోధన మరియు అభివృద్ధి, ప్రతిభ అభివృద్ధి వరకు సెమీకండక్టర్ విలువ గొలుసు అంతటా ఆర్థిక, మౌలిక సదుపాయాల మద్దతును అందిస్తుంది. కీలక రంగాలలో సాంకేతిక నాయకత్వాన్ని స్థాపించడం ద్వారా భారతదేశ ఆర్థిక వృద్ధిని, జాతీయ భద్రతను బలోపేతం చేయడమే ఈ పథకం లక్ష్యం. " అని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధితో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. ఈ వృద్ధి రేటుతో పోలికలో ఉన్న మిగతా అన్ని పెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే ఇది ముందుంది. మలేషియా, సింగపూర్‌లు వరుసగా 6.0శాతం, 5.9శాతం వృద్ధిని సాధించగా, ఇండోనేషియా 5.29శాతం, చైనా 4.3శాతం వృద్ధిని నమోదు చేశాయి. అమెరికా 2.1శాతం వృద్ధిని సాధించింది. చాలా పెద్ద యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలలో వృద్ధి రేటు సుమారు 1శాతం లేదా అంతకంటే తక్కువగా ఉంది. అన్ని ఆదాయ వర్గాలలో డిమాండ్ పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతూనే ఉంది. జులై నెల వాహన విపణి ఈ మార్పును స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. అధికారిక గణాంకాల ప్రకారం, దేశీయ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 4.58 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఇది గత ఏడాదితో పోలిస్తే 34.3శాతం అధికం. ఇప్పటివరకు నమోదైన జులై నెలల్లో ఇదే అత్యంత బలమైన అమ్మకాలు. ఇది కేవలం ఆటోమొబైల్ షోరూమ్‌లకే పరిమితం కాదు. ఒక కారు కొనుగోలు ఉక్కు, టైర్లు, గాజు, ఎలక్ట్రానిక్స్, ఫైనాన్స్, బీమా, డీలర్‌షిప్‌లు, మరమ్మతులు, ఇంధన రిటైల్ రంగాలకు మద్దతు ఇస్తుంది. అమ్మకాలు ఈ వేగంతో పెరిగినప్పుడు, ఆ ప్రయోజనం సుదీర్ఘ దేశీయ సరఫరా గొలుసు ద్వారా ప్రయాణించి, పెద్ద కర్మాగారాలు, చిన్న వ్యాపారాలు రెండింటిలోనూ కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. రిటైల్ ట్రాక్టర్ అమ్మకాలు 28.1శాతం పెరిగి 1.17 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి, ఇది జులైలో అత్యుత్తమ రికార్డు. ట్రాక్టర్ ఒక ఉత్పాదక ఆస్తి. రైతులు సాధారణంగా మెరుగైన పంట అవకాశాలు, బలమైన నగదు ప్రవాహం, పెట్టుబడి పెట్టడానికి తగినంత విశ్వాసం ఉన్నప్పుడు దానిని కొనుగోలు చేస్తారని ఆ అధికారి పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాల రిటైల్ విభాగంలో అమ్మకాలు 28.3శాతం పెరిగి 18.18 లక్షల యూనిట్లకు చేరుకోగా, త్రిచక్ర వాహనాల అమ్మకాలు 16.2శాతం పెరిగి 1.34 లక్షలకు చేరుకున్నాయి. ఈ రికార్డులు ఆర్థిక వ్యవస్థలో బలమైన గ్రామీణ కొనుగోలు శక్తిని, సులభమైన రవాణాను, వ్యాపారులు, డెలివరీ కార్మికులు, చిన్న రవాణా నిర్వాహకులకు మరిన్ని ఆదాయ అవకాశాలను సూచిస్తున్నాయి. వాహనాల అమ్మకాల పెరుగుదల విస్తృతి ముఖ్యంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. మొత్తం రిటైల్ రిజిస్ట్రేషన్లు 25.9శాతం పెరిగి 25.91 లక్షలకు చేరాయి. ప్రతి ప్రధాన వాహన విభాగం ఈ ఏడాది జులైలో అత్యంత బలమైన పనితీరును నమోదు చేసింది. పన్ను, చెల్లింపు, పవర్, ఇంధన డేటా ఇది కేవలం డీలర్‌షిప్ కథ మాత్రమే కాదని నిర్ధారిస్తున్నాయి. జులైలో జిఎస్‌టి ఆదాయం 15.4 శాతం, డిజిటల్ చెల్లింపుల పరిమాణం 16.6శాతం, లావాదేవీల విలువ 18.2శాతం పెరిగాయి. విద్యుత్ డిమాండ్ 10.7శాతం పెరిగింది. పెట్రోల్ వినియోగం 9.2శాతం, డీజిల్ వినియోగం 10 శాతం పెరిగాయి. ఈ గణాంకాలు రోజువారీ ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించిన వివిధ అంశాలను సూచిస్తున్నప్పటికీ, అన్నీ ఒకే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రజలు, వ్యాపార సంస్థలు గత యేడాది కంటే ఎక్కువగా కొనుగోళ్లు, చెల్లింపులు, ప్రయాణాలు, ఉత్పత్తి, రవాణా కార్యకలాపాలు సాగిస్తున్నాయని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

బ్యాంకింగ్‌లోనూ పురోగతి:

వేగంగా సాగుతున్న బ్యాంకింగ్ రుణ కార్యకలాపాలు ఈ డిమాండ్‌కు అండగా నిలుస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం బ్యాంక్ రుణాల వృద్ధి గత దశాబ్ద కాలంలోనే అత్యధిక స్థాయిని నమోదు చేసింది. బ్యాంకింగ్ రంగంలో మరో కీలక మైలురాయి కూడా నమోదైంది. గత 14 ఏళ్లలో తొలిసారిగా రుణ వృద్ధిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ రంగ బ్యాంకులను అధిగమించాయి. ముఖ్యంగా, బ్యాంకుల ఆర్థిక స్థితి (బ్యాలెన్స్ షీట్లు) మెరుగుపడటం రుణాల పంపిణీకి దోహదపడుతోంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.98 లక్షల కోట్ల వార్షిక నికర లాభాన్ని నమోదు చేశాయి, అలాగే వాటి స్థూల మొండి బకాయిల నిష్పత్తి చారిత్రాత్మక కనిష్ట స్థాయి అయిన 1.9శాతానికి తగ్గింది.

పారిశ్రామిక ఉత్పత్తి 6.7శాతం పెరుగుదల:

ఆర్డర్ల పెరుగుదలకు అనుగుణంగా భారతీయ పరిశ్రమలు స్పందిస్తున్నాయి. జులైలో పారిశ్రామిక ఉత్పత్తి 6.7 శాతం, తయారీ రంగ ఉత్పత్తి 7.3 శాతం పెరిగాయి. మొత్తం 23 తయారీ విభాగాలలో 19 విభాగాలు వృద్ధిని నమోదు చేశాయి. పెరిగిన ఈ ఆర్థిక కార్యకలాపాలకు అనుగుణంగా ఇంధన, లాజిస్టిక్స్ రంగాలు కూడా పురోగమిస్తున్నాయి. జులైలో 'కోల్ ఇండియ్ణా బొగ్గు సరఫరా (ఆఫ్‌టేక్) 18.4 శాతం పెరిగి 64.19 మిలియన్ టన్నులకు చేరింది, ఇది ఆ నెలలో నమోదైన అత్యధిక స్థాయి. జులైలో రైల్వే సరుకు రవాణా 8.9 శాతం, ఓడరేవుల ద్వారా జరిగే సరుకు రవాణా 8.8 శాతం, విద్యుత్ ఉత్పత్తి 7.3 శాతం పెరిగాయి. ఎగుమతుల రంగం కూడా ఇదే సానుకూల ధోరణిని ధ్రువీకరిస్తోంది. జులైలో వస్తువుల ఎగుమతులు 19.6 శాతం పెరిగి 44.24 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది ఆ నెలలో నమోదైన అత్యధిక ఎగుమతి విలువ. ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు 17.7 శాతం, ఎలక్ట్రానిక్స్ 57.4 శాతం, రసాయనాల ఎగుమతులు 14.4 శాతం పెరిగాయి. దీని అర్థం, భారతీయ ఉత్పత్తిదారులు బలపడుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడమే కాకుండా, అధిక విలువ కలిగిన తయారీ ఉత్పత్తులతో సహా ప్రపంచ మార్కెట్లలో కూడా ఆర్డర్లను గెలుచుకుంటున్నారు. విదేశీ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక మూలధనానికి మరో వనరును జోడిస్తున్నారు. ఏప్రిల్-జూన్ 2026లో స్థూల అంతర్గత ఎఫ్‌డిఐ సుమారు 30.7 బిలియన్లకు చేరుకుంది, ఇది 14.8 శాతం పెరుగుదల. గత కనీసం 15 సంవత్సరాలలో అత్యంత బలమైన త్రైమాసిక పెట్టుబడుల ప్రవాహంగా నమోదైంది.

ఐటీ, మెటల్, రియల్టీ స్టాక్స్ మార్కెట్‌పై ఒత్తిడి

స్టాక్ మార్కెట్‌లో నష్టాలు

సెన్సెక్స్ 307 పాయింట్లు, నిఫ్టీ 95 పాయింట్లు నష్టం

ముంబై, ఆగస్టు 31: బలహీనమైన ప్రపంచ సంకేతాల మధ్య, ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా భారత బెంచ్‌మార్క్ సూచీలు సోమవారం నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 307.24 పాయింట్లు లేదా 0.40 శాతం క్షీ ణించి 76,957.27 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 95.25 పాయింట్లు లేదా 0.39 శాతం పడిపోయి 24,080.40 వద్ద ముగిసింది. నిఫ్టీ సాంకేతిక దృక్పథంపై వ్యాఖ్యానిస్తూ, సమీప భవిష్యత్తులో ఈ సూచీ 24,180-24,200 స్థాయిల వైపు స్వల్పంగా వెనక్కి తగ్గే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు. అయితే, 24,200 స్థాయికి పైన నిలకడగా కదలిక కొనసాగితే, అది సుమారు 100 పాయింట్ల అదనపు పెరుగుదలకు దారితీయవచ్చు. మరోవైపు, 23,990 వద్ద మద్దతు ఉంది. ఈ స్థాయి కంటే కిందకు నిలకడగా పడిపోతే, మార్కెట్‌లో దిద్దుబాటు మళ్లీ ప్రారంభం కావచ్చు అని మార్కెట్ విశ్లేషకుడు ఒకరు పేర్కొన్నారు. నిఫ్టీ సూచీలో ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్ అతిపెద్ద నష్టాలుగా నిలిచి, బెంచ్‌మార్క్‌ను కిందకు లాగాయి. విశాల మార్కెట్‌లో పనితీరు మిశ్రమంగా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.24 శాతం లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.74 శాతం క్షీ ణించింది. రంగాల వారీగా కూడా పనితీరు అస్థిరంగా ఉంది. నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్, నిఫ్టీ రియల్టీ, నిఫ్టీ ఐటీ సూచీలు విశాల మార్కెట్ కంటే వెనుకబడ్డాయి. దీనికి విరుద్ధంగా, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కీలకమైన అత్యుత్తమ ప్రదర్శనకారులుగా నిలిచి, మార్కెట్‌కు కొంత మద్దతును అందించాయి. బలహీనమైన ప్రపంచ సంకేతాలు, రంగాల వారీగా అమ్మకాల ఒత్తిడిని పెట్టుబడిదారులు గమనిస్తున్నందున, మొత్తం మార్కెట్ సెంటిమెంట్ అప్రమత్తంగా ఉందని మార్కెట్ నిపుణులు తెలిపారు. "అమెరికా, ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు పెట్టుబడిదారులను ఆందోళనలో ఉంచాయి. దౌత్యపరమైన పురోగతి అవకాశాలు సన్నగిల్లడంతో ముడి చమురు ధరలు, ప్రపంచ బాండ్ల రాబడులు పెరిగాయ్ణి అని ఒక మార్కెట్ నిపుణుడు పేర్కొ న్నారు. "పెరుగుతున్న ముడి చమురు ధరలు, బాండ్ల రాబడులు ఇంధన ఆధా రిత ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్ల వాతావరణంపై ఆందోళనలు మొదల య్యాయి. ఇది ఆదాయాల చక్రంపై భారం మోపవచ్ణు అని పేర్కొన్నారు. జాక్సన్ హోల్ సదస్సులో ఫెడ్ చైర్ వార్ష్ చేసిన కఠిన వైఖరితో కూడిన వ్యాఖ్యల కారణంగా శుక్రవారం డాలర్‌ఇండెక్స్ పెరిగి రూపాయి విలువ ప్రారం భంలో తగ్గినప్పటికీ, ఆ తర్వాత భారత రూపాయి అద్భుతంగా పుంజుకుని ఆగస్టు 5 నాటి అత్యంత బలమైన స్థాయి వద్ద ముగిసింది. "సాంకేతిక కోణంలో చూస్తే, (డాలర్‌రూపాయి మారకం రేటు) ఒక నిర్దిష్ట పరిధిలోనే కదులుతూ, 95.50 వద్ద తక్షణ ప్రతిఘటనను, 94.90 వద్ద బలమైన మద్దతును ఎదుర్కొంటోంద్ణి అని ఒక మార్కెట్ నిపుణుడు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.